THE ANDHRA PATRIKA MADRAS.



ఆరవ ముద్రణము
వెల రు 4 0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1

# ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO

Regd. No M, 1118

సంపుటం 38 సంచిక నెం 1 వికృతి సం॥ ఫాల్గున బ॥ దశమి ఆదివారం 1-4-1951

విడిపత్రిక వెల అణాలు.

40 క్షేత్రములు కాశీయాత్ర 60 రోజులు
19-4-51 తేదీన విజయవాడనుండి
బయలుదేరును
3 వ క్లాసు రైలుఛార్జి, రెండుపూటలు భోజనముతో
టిక్కెట్టు 1 కి రు 310/-
10-4-51 తారీఖు వరకే టిక్కెట్లు అమ్మబడును.
గనుక అడ్వాన్సు సీటు 1-కి రు 25/-లు తోడ మనుప
అడ్రస్సు పంపి తమ సీట్లు రిజర్వు చేసికొనగలరు
అర్జనైజరు బి. శాస్త్రి పంజీవయ్య,
కంభం (కర్నూలు జిల్లా)

# దేశం అన్నివిధాల అసాధారణస్థితిలో వున్నదని నెహ్రూహెచ్చరిక

## కాశ్మీర్ పరిష్కర్తనియామకం ఖాయమే

### ఆంగ్లో అమెరికన్ తీర్మానానికి భద్రతామండలి ఆమోదం

లేక్‌సక్సెస్ మార్చి 30 కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి ఒక తీర్పరిని నియమించాలని బ్రిటన్ అమెరికాలు చేసిన ప్రతిపాదనను భద్రతామండలి ఈ వేళ ఆమోదించింది పశ్చిమరాజ్యాలు కొమింటాంగ్ చైనా, తదితరసభ్యులు మొత్తం 8 మంది తీర్మానాన్ని బలపరచారు, సోవియట్ యూనియన్, యుగోస్లావియాలు తటస్థంగా ఉన్నవి

కాశ్మీర్ పరిష్కర్తనియామకానికి సంబంధించిన షరతులు చేయకూడదు కనుక ఇండియా పాకిస్తాన్‌లు పాల్గొనవలెను

తీర్మానం ఈకింది విధంగా నిర్దేశిస్తున్నది

జమ్మూకాశ్మీర్ సమస్యా పరిష్కారం కోసం అక్కడికి వెళ్ళటానికి సమితి ప్రతినిధి కొత్తవి కొత్తగా నియమించాలి ఆ ప్రతినిధి ఇండియా పాకిస్తానులతో సంప్రదించినమీదట, 1948 1949 ల తీర్మానాల అనుసరించి కాశ్మీరును సైన్యరహితంగా చేయాలి వివాదాంశాలమీద ఈ పరిష్కర్త ఇచ్చే తీర్పును ఉభయ పక్షాలూ ఆమోదించాలి

తీర్మానానికి తానుఅంగీకరించేది లేదని ఇండియా స్పష్టపరిచింది చర్చలో సోవియట్ యూనియన్ మినహా అన్నిదేశాలూ పాల్గొన్నవి భద్రతామండలి మళ్లీ సోమవారంనాడు సమావేశమైనప్పుడు పాక్ ప్రతినిధి జఫ్రుల్లా ఒక ప్రకటన చేస్తారు

తూర్పుదేశం ప్రారంభంకాగానే ఈవెల భద్రతామండలి అధ్యక్షతవహిస్తున్న హాలెండ్ ప్రతినిధి వాన్‌బ్లుకెక్ మాట్లాడుతూ నేడే తీర్మానం మీద వోటింగు జరుపబోతున్నట్లు వెల్లడించారు

తుర్కీడార్ ప్రతినిధి కెపిడో చర్చను ప్రారంభిస్తూ, తాను ఆంగ్లో అమెరికన్ తీర్మానాన్ని సమర్థిస్తున్నానని, ప్రస్తుతం కాశ్మీర్‌లో రాజ్యాంగపరిషత్తును నెలకొల్పితే, అది ప్రజల యథార్థాభిప్రాయాన్ని వెల్లడించదనీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించదనీ అన్నారు పరిష్కర్తృత్వం హానికరంగా ఎందుకు ఉంటుందో అర్థంకావటం లేదన్నారు ఫ్రెంచి ప్రతినిధి లాకోస్ కూడా ఇట్లాగే మాట్లాడుతూ సమితిసభ్యులంతా తమ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు

కొమింటాంగ్ ప్రతినిధి డా॥ షియా మాట్లాడుతూ ఆంగ్లో-అమెరికన్ తీర్మానం భద్రతామండలి ఆశయాలకూ ఆలోచనలకూ అన్నివిధాలా అనుగుణంగా ఉన్నదనీ కాశ్మీర్‌లో రాజ్యాంగపరిషత్తును నెలకొల్పటం భద్రతామండలి కాశ్మీరుకమిషనల తీర్మానాలకు విరుద్ధమనీ అన్నారు

యుగోస్లావియా ప్రతినిధి డా॥ కెబర్ మాట్లాడుతూ, "ఉభయపక్షాలూ కొద్దిపాటి సర్దుబాటుకోయంతో, కాశ్మీరులో యుద్ధవిరమణంటి ప్రధానాంశాలమీద, తమంతట కల్పించుకోగల అంగీకారం తమరుల్పుకోగలిగిన పన్నుల్లుంకం గమనించతగినది కొబట్టి ఇప్పటికు పనిచేయవలసిందల్లా ఉభయపక్షాలనూ మరింత సన్నిహితంగా చేయటమేనని స్పష్టపడుతున్నది పరి ఓయిన్‌డిక్సన్ దానినే ప్రతిపాదించారు అట్లాకాకుండా సమితి తానేఒక నిర్ణయంచేసి, దానిని ఉభయపక్షాలమీదనూ తుద్రవయత్నిస్తే, అది నిరుపయోగంఅవటమే గాక, పరిష్కారానికి ఇప్పటున్న కొద్దిపాటి అవకాశంకూడా జారిపోగలదు" అని హెచ్చరించారు

ఆంగ్లో- అమెరికన్ తీర్మానం రెండవపాదాన్ని అనుసరిస్తున్నందువల్ల దానినితాను సమర్థించేది లేదని ఆయన స్పష్టపరిచారు

అమెరికన్ ప్రతినిధి ఎర్నెస్టుగ్రాస్ తమ తీర్మానాన్ని నిరాకరించడానికి ఇండియా కల్పించిన కారణాలను గురించి ప్రస్తావిస్తూ ఈ విధంగా వాదించారు

"సమితి తీర్మానాలకు అనుగుణంగా నడవటానికి ఉభయ పక్షాలకూ అభిప్రాయ భేదాలు వస్తున్నవంటే దానికి కారణం తీర్మానపు అన్వయంలో ఏకాభిప్రాయం కుదరక పోవటమే అర్థ సమన్వయాన్ని నిర్ణయించటానికి పరిష్కర్తృత్వాన్ని మేము ప్రతిపాదించాము"

(సైన్యోప సంహరణకు సంబంధించిన యావద్విషయాలూ ఇండియాకీ కాశ్మీర్ కమిషన్‌కు మాత్రమే సంబంధించినవనీ కమిషన్ అధ్యక్షుడు ఆ విషయమై ఇండియాతో కొన్ని హామీలు ఇచ్చిఉన్నాడనీ, వాటికి భంగం రాకుండా మధ్యవర్తితో సంప్రతిం

(4 వ పేజి చూడుడు)

## వాణిజ్యమండలుల ఫెడరేషన్ వార్షికసభలో ప్రసంగం

### పాతవిధానాలు కాలానుగుణంగా మార్పు చెందాలని ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 31 భారత ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ఈవేళ ప్రొద్దున యిక్కడ భారతీయ వాణిజ్య పారిశ్రామిక సంస్థల ఫెడరేషన్ తాలూకు ఇరవైనాల్గవ వార్షికసమావేశంలో ప్రసంగిస్తూ భారతదేశం ఒక అసాధారణమైన విషమస్థితిలో వుందనీ ప్రజలంతా ఈ విషయాన్ని మనస్సుకు పట్టించుకొని ఆ గ్రహింపుతో ప్రభుత్వానికి యథాశక్తిగా చేయూత ఇవ్వాలనీ విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వం ఏదైనా తప్పులుచేస్తే, అందుకు ప్రభుత్వాన్ని విమర్శించకూడదని నేను అనటంలేదు నేను కోరుకున్నదల్లా ఏమంటే, ఈనాడు మనం ఎలాంటి క్లిష్టస్థితిలో వున్నామో, రోజులు ఎలా ఉన్నాయో ప్రపంచంలో ఎంతెంత విపర్యాసాలు సంభవిస్తున్నాయో కొత్త గమనించుకోండి అని మాత్రమే

కర్మంబాలక్ లేపు హఠాత్తుగా ఇండియా మీద దండయాత్ర జరిగి దనుకోండి అప్పుడు మన సంగతి ఏంకావాలి? జాతియొక్క నావో బ్రతుకో తేలిపోయే ఒక మహాసంగ్రామంలోకి మనం ఉన్న పళంగా దూకవలసి వుంటుంది ఇలాంటి స్థితిలో మనం ఆప్రధానమైన యితర సమస్య లేవో చర్చించుకుంటూ కాలం పుచ్చుదమా? లేక యీ పెద్ద విపత్తులన్నీ కట్టిపెట్టి మన ప్రధాన సమస్యలు మీదనే దృష్టి కేంద్రీకరించడమా? ఏదీ చెయ్యవలసింది? భారతదేశం ఈ పాడు ఒక విషమపరిస్థితిలో వున్నదనే గ్రహింపుతో ప్రభుత్వానికి ప్రజల తా చేయూత ఇవ్వాలని నేను ఇంత పదేపదిగా విజ్ఞప్తి చెయ్యడం యిందుకే? ఒక్క భారతదేశం అన్నమాటే మిటి? ప్రపంచం అ తా కూడా ఈవాడు రాజకీయంగానూ ఆర్థికంగానూ ఒక మహా అఖాతం అంచునలేదా ఒక అగ్ని పర్వతం

(4వ పేజి చూడుడు)

### అమెరికన్ టాంకుల అక్షాంశాధిగమనం

#### హాన్‌నదీతీరంలో పురోగమనం

కొరియా యుద్ధరంగం మార్చి 31 నేటి ఉదయం కొన్ని అమెరికను టాంకులు 88 వ అక్షాంశరేఖను దాటినవి సేవూల్‌కి ఉత్తరాన ఉన్న రహదారిమీద ఇది జరిగింది

అగ్రశ్రేణులనుంచి వస్తున్న వార్తలనుబట్టి ఈటాంకులు హాన్‌నది వెంట అదిపైనదితో కలిసే ప్రాంతంవరకూ వెళ్ళినట్లు తెలుస్తున్నది

## 'భద్రతామండలి చర్య చాల తీవ్రవిషయం'

### కాశ్మీర్ సమస్యపై అవసరమైతే పార్లమెంటుతోసంప్రతిస్తానని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31 "ఆంగ్లో-అమెరికన్ కాశ్మీరు తీర్మానాన్ని భద్రతామండలి ఆమోదించడంతో చాల తీవ్రమైన పరిస్థితి నెలకొన్నది ఈ విషయంలో భారతప్రభుత్వానికి సందేహమేమీ లేదు దీనిని ప్రభుత్వం పరిశీలించవలసి ఉన్నది అవసరమైతే ఈ పరిస్థితిపై పార్లమెంటుతో సంప్రతించడం కూడా జరుగుతుంది" అని ప్రధానమంత్రి పండితనెహ్రూ నేడు పార్లమెంటులో ప్రకటించారు

ఆంగ్లో అమెరికన్ తీర్మానాన్ని మండలి ఆమోదించడంవల్ల నిర్వచిత పరిస్థితిపై చర్చించాలని కోరుతూ నాలుగు కాంగ్రెసు తీర్మానాలు ప్రతిపాదించడమైనది నాలుగు తీర్మానాలు ప్రతిపాదించినవారు ప్రొఫెసర్ కె. టి షా, డాక్టరు పంజాబ్‌రావు దేశ్‌ముఖ్, శ్రీ ఎమ్ ఎల్ గుప్తా శ్రీవాస్తవ్, పండిత ముకుట్ బిహారీలాల్ భార్గవా పండిత నెహ్రూ చెప్పిన సమాధానం తృప్తికరమైనదనీ పార్లమెంటు అధ్యక్షుడు వాటిని నిరాకరించారు

ప్రధానమంత్రి ఇలా చెప్పారు "ఈవిషయం పై పార్లమెంటు సభ్యులకు ఉన్న అభిప్రాయాలు నాకు తెలుసు రెండురోజుల క్రితం అతీర్మానంగురించి నేను పార్లమెంటులో ప్రసంగించాను అతీర్మానంపట్ల నేను అవలంబించిన వైఖరిని పార్లమెంటు సభ్యులందరూ ఆమోదిస్తున్నారని నిస్సంశయంగా చెప్పగలను అందువల్ల సభ్యులకు నా తా ప్రస్తుతం ఎలా ఉంటాయో నేను తెలియజేయగలను ప్రస్తుత పరిస్థితిలో అవిషయం పై చర్చించడంవల్ల ప్రయోజన మేమీ లేదని నాఅభిప్రాయం"

### కొరియా సమస్యపై ట్రూమన్ ప్రకటన

#### వచ్చే వారంవరకూ వెలువడదట

వాషింగ్టన్, మార్చి 31 కొరియాలో తాము అనుసరించే విధానపు ముఖ్య సూత్రాలను వివరిస్తూ చేయదలచిన ప్రకటనను ప్రెసిడెంట్ ట్రూమన్ వచ్చే వారంవరకూ నిలిపి ఉంచవచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది కొరియా విషయమై బ్రిటన్ అమెరికాలకు x ల భిన్నాభిప్రాయాలను సమన్వయించటానికి ఇప్పుడు జరుగుతున్న సంప్రదింపులకు మరికొంత వ్యవధి ఇచ్చే నిమిత్తం ఆయన ఈవిధంగా చేస్తారని తెలుస్తున్నది

ప్రెసిడెంట్ ట్రూమన్ ఈకింది పనులు చేస్తే బాగుంటుందని లండన్ వర్గాలు అభిప్రాయపడుతున్నట్లు ఇక్కడ భావించబడుతున్నది

(1) కొరియాలో యుద్ధ విరమణకు ప్రతిపాదించటం (2) ఆ తరువాత దూరప్రాచ్య సమస్యలన్నిటినీ ఒక్కటిగా చర్చించటానికి ఒక సమావేశాన్ని ఆహ్వానించటం (3) కొరియా, ఫార్మోజా జపాన్ శాంతి ఒప్పందం, సమితిలో చైనా సభ్యత్వం మొదలైన అంశాలన్నిటినీ ఆ సమావేశంలో చర్చించటం

ప్రెసిడెంట్ ట్రూమన్ యుద్ధ విరమణకు అంగీకరించ వచ్చునని, అయితే ఫార్మోజా, జపాన్ శాంతి ఒప్పందాలను గురించి కమ్యూనిస్టు చైనాతో చర్చించటానికి అమెరికన్ రాజకీయ వర్గాలు అంగీకరించక పోవచ్చునని ఇక్కడి అభిజ్ఞ వర్గాలు విశ్వసిస్తున్నారు

(యు పి బి)

## లక్షలఖరీదుచేసే నిజాంనవాబునగకట్టు

—(o)—

### బొంబైకి తర్లింపు

బొంబాయి మార్చి 30 కల లక్షల రూపాయల విలువచేసే నిజాం నవాబు నగకట్టు ఇవాళ ఉదయం ప్రత్యేక విమానంలో బొంబాయికి తర్లి వచ్చింది

ఈ నగకట్టును విమానాశ్రయంనుంచి నగరానికి సురక్షితంగా చేర్చుచేవిమిత్తమై విమానాశ్రయానికి బొంబాయి పోలీసుదళ రప్పించవలసివచ్చింది

నిజాంనవాబు ఆర్థికసలహాదారైన కాజా బహదూర్ కాలా పోర్వాలా యున్ను, నిజాం నవాబు నిబ్బందిలోని ఇంకొక ఉద్యోగినీ ఆనగకట్టు పెట్టిన విమానంలోనే తోడుపెళ్లారు

ఈ నగకట్టు పరామరిక బాధ్యతవహించడానికి ఒక దర్శక కృత్యసంఘం నియమించబడబోతున్నదనీ ఆ నియామకమయ్యేంతవరకున్ను ఈ నగకట్టు ఇండియా రిజర్వుబ్యాంకువారి అధీనంలో ఉంటుందనీ అనుకొంటున్నారు

## 'వెనుకపడిన దేశాల అభివృద్ధే ప్రపంచశాంతిభద్రతలకు మార్గం'

### ప్రత్యేక రేడియో ప్రచారంలో బి ఎన్ రావుగారిఉద్బోధ

లేక్‌సక్సెస్, మార్చి 30 "సుస్థిరమైన శాంతిభద్రతలు నెలకొల్పి, ప్రపంచానికి సౌభాగ్యం చేకూర్చేనిమిత్తం ఆకలి, దారిద్ర్యము, వ్యాధి, అజ్ఞానము నిర్మూలించాలి ఇందుకై ప్రపంచదేశాలు ఆర్థికరంగంలో సమష్టి పోరాటం సాగించవలసి ఉన్నది" అని ఐక్యరాజ్యసమితిలోని శాశ్వత భారతప్రతినిధి శ్రీ బి ఎన్ రావు యీ రోజున ఉద్బోధించారు

"శాంతిమూల్యం" అనే శీర్షికక్రింద 14 వారాలపాటు సాగే రేడియోకార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ బి ఎన్ రావు ఇంకా ఇలా చెప్పారు "క్రిందటి సమరంతరువాత అంతర్జాతీయ అభివృద్ధి పథకాలతో సంఘం తన నివేదికను ఇప్పుడే సమర్పించింది ప్రపంచంలోని వెనుకపడిన దేశాలలో 100 కోట్లమంది ప్రజలకు పైగా నివసిస్తున్నారు ఆరోగ్యంగా జీవించడానికి అవసరమైన ఆహారంలో నూటికి 20 వంతులు తక్కువ దానిపై వారు జీవిస్తున్నారు ప్రపంచ శాంతికి ఈ రకమైన పరిస్థితులే అపాయకరంగా ఉన్నవి

"కొరియాలో కాని, చైనాలో కాని మరే ఇతర ప్రాంతంలో కాని నిజరమైన ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి అంకితమైనదనీ దానికి ప్రతికూలంగా ఉన్న వారందరు కమ్యూనిస్టులనీ భ్రమించడం తప్పు

"ఆసియాలోని పరిస్థితులను నిపాక్షికంగా పరిశీలించి అక్కడి వాస్తవ విషయాలను ప్రపంచానికి తెలియపరచడానికి కొంతమంది సమర్థులైన ఆసియావాసులను ఒక సంఘంగా నియమించడం మంచిది"

## మనకు రష్యన్ గోధుమలు లభించవు

—(o)—

### ఇండియా జనవనరు సప్లయి చేయలేదట

[ఆంధ్రపత్రిక విలేఖరి]

ఢిల్లీ మార్చి 30: భారతదేశంనుంచి జనవనరును సప్లయిచేస్తే రష్యా తన గోధుమలను భారతదేశానికి సప్లయి చేస్తానని వాగ్దానము చేసింది కాని మనము జనవనరును సప్లయిచేయలేము గనుక, రష్యా చేసిన వాగ్దానము నెరవేరజాలదు

## ఖాన్ సోదరుల విడుదలకు సరిహద్దు రాష్ట్రగవర్నరు షరతులు

### పాకిస్తాన్‌పట్ల భక్తిప్రపత్తులకు హామీ అవసరమట

లాహోరు మార్చి 30 పాకిస్తాన్‌పట్ల తమపార్టీ వైఖరి ఏమిటో స్పష్టపరుస్తూ దాని యెడ భక్తి విశ్వాసాలు కలిగి యుంటామని గవర్నరు వారు వెల్లడిస్తే ఖాన్ అబుల్ గఫార్ ఖాన్ డాక్టరు ఖాన్‌సాహెబ్ మరి తదితర ఎఱ్ఱచొక్కా జాయకుల విడుదల విషయము తప్పక ఆలోచిస్తామని సరిహద్దు గవర్నరు చుండ్రిగర్ గారు ఈ మధ్యనే రద్దుగావింపబడిన వాయవ్య సరిహద్దురాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన సయ్యద్ కాయింసాకు తెలిపినట్లు తెలుస్తున్నది

ఎఱ్ఱచొక్కాలవారి పార్టీపై నిషేధాజ్ఞలు తొలగింపకలిందనీ, ఎఱ్ఱచొక్కాలవారికీ, వారి నాయకులకూ విడుదలచేసి లేదు రాజీనామా చేసిన ఎన్నికల్లో పాలుపడానికి వారి కవకాశం కల్పింపవలసిందనీ సయ్యద్ కాయింసాగారు గవర్నరుగారిని కోరినట్లు తెలిసి ది

ప్రభుత్వానికివిధాన రేమిటో నిశ్చితరిస్తూ, గవర్నరుగారు ఎఱ్ఱచొక్కాజాయకులైన పరే వారి ప్రతినిధులైనా పరే కేంద్ర ప్రభుత్వాధికారులతో గాని, రాష్ట్రప్రభుత్వాధికారులతో గాని ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి తమపార్టీవారియొక్క గత నిజాయితీని గురించిన అపోహలను తొలగించుకోవడం ఇక వారి పంతేమి స్పష్టపరిచారు.

## హైద్రాబాదుకొత్తబడ్జెట్‌లో దదాపు 18 లక్షల లోటు

### కొత్తపన్నులను వేటినీ విధించలేదు

సికిందరాబాదు, మార్చి 31 1951 52 ఆర్థికసంవత్సరానికి ఇవాళే హిందీకాలో ప్రవేశపెడిన హైదరాబాదు ప్రభుత్వపు బడ్జెటు అంచనాలు రూ 18,24,000 ల లోటు చూపుతున్నవి ఖర్చుఅంచనా రూ 32 35 82 000, ఆదాయం అ దనా రూ 32 17,58 000 కొత్తపన్నులేవీ విధింపబడలేదు కొత్తపన్నుల ప్రమేయానికి పోకుండానే కేవలంపాదుపు మార్గాలతోనే యీ లోటు సరిపెట్టడానికి నిశ్చయింపబడింది

గోర్వాలాకమిటీవారి సిఫార్సుల మేరకు పరిపాలనఖర్చులు జానాపు 60 లక్షలుతగింపబడినవి జాతిసర్వాణ కార్యక్రమాలపాల అభివృద్ధికయి కేటుకొన్న పంచవర్ష ప్రణాళికలో ఒకవంతు నిర్వహించడానికి గాను మీదుకట్టిన 75 లక్షలు గూడా ఈ హెచ్చిపోయిన ఖర్చుపద్దులో చేరియున్నవి పౌర సేవకులపంపిణీ మనిషి 1 కి అత్యేకఖర్చు యీ బడెటుప్రకారం, బహుశా కొంతయికితరు వాటిదిగా ఉండవచ్చు

ఈ బడ్జెటులోని మరొకవిశేషం ఈ ప్రభుత్వం వారు తలపెట్టిన పంచవర్ష ప్రణాళికదానికి చివరకు 51 కోట్ల ఖర్చుపడుతుందని అంచనా వేయబడింది పదిరుగ్రణాళికను ఇండియాప్రభుత్వపు ప్లానింగుకమిషనువారికి పంపించడంకూడా అయింది

ఈ బడెటులోని ఇతరఖర్చుల పదులివి — ఆహార ఉత్పత్తి పంపకానికిన్ని వ్యవసాయాభివృద్ధికిన్ని రూ 268 లక్షలు నిర్మాణకార్యక్రమ క్రింద నీటిపారుదల అభివృద్ధికిన్ని, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకున్ను రూ 9 కోట్లు, భూముల చక్కబాటుకున్ను, కోయిలూ వెనుకబడిన జాతులవారిని బాగుచేయడానికిన్ని రూ 12 లక్షలు, హరిజనుల యోగక్షేమాలకై రూ 17 లక్షలు

గ్రామాల్లో స్థానిక స్వపరిపాలనకు మొదటి మెట్టుగా పన్నుల వసూలాయితీల పాపనకుగాను రూ 5 లక్షలూ, ఒకభూమి తనఖా బ్యాంకుకున్ను పారిశ్రామిక గృహనిర్మాణపు పెడరేషనుకున్ను రూ 15 లక్షలూ కేటాయించడం ఈ బడ్జెట్టులోని మరికొన్ని విశేషాలు రాబోయే ఎన్నికలకై 12 లక్షలూ, శాసన సభకై 3 లక్షలూకూడా ఈబడ్జెటులో కేటాయింపబడినవి

ఇండియా కరెన్సీ, హైదరాబాదుకరెన్సీ రెండూకూడా సంస్థానము తా యథాప్రకారం చెల్లుతూనే వుంటాయి ప్రస్తుతం చలామణిలోఉన్న హైదరాబాదు కరెన్సీ మొత్తం రూ 89 30 కోట్లు

### నెహ్రూ శ్రీనగర్ ప్రయాణం

శ్రీనగర్ మార్చి 31 భారత ప్రధాని పండిత నెహ్రూ రేపు అవరాహ్నం శ్రీనగర్ చేరుకుంటారు విమాన శ్రేయం వద్ద నుండి బాక్సాఫీ భవనంవరకు ఉన్న 12 మైళ్ళ రహదారి పొడవునా నిలబడి ప్రజలుఆయనకు బహిర్గుండమైన స్వాగతం ఇస్తారని తెలుస్తున్నది

## గుడ్డధరల హెచ్చింపు

### ప్రభుత్వపునర్నిర్ణయసంకల్పం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ మార్చి 30: బట్టల నేత పరిశ్రమ అభివృద్ధికమిటీ ఏప్రిలు 8 తేదీయందును కంట్రోలు కమిటీ ఏప్రిలు 5 తేదీయందును సమావేశమగును

బట్టలమిల్లులకు కావలసిన నుడిపరకుల సప్లయి విషయమున్నూ, లాభకరముగా పనిచేయనటువంటి చిన్నమిల్లుల విషయమున్నూ తీయరుచేయబడు బట్టల స్థిర ప్రమాణముల విషయమున్నూ అభివృద్ధికమిటీ చర్చించును బట్టల పరిశ్రమ కంట్రోలు కమిటీ మార్గము ముఖ్యంగా వస్త్రముల పరిశ్రమలు గూర్చి తదితర విషయములుగూర్చియు చర్చించును

ఈలోపుగా ఇండియా గవర్నమెంటు వారు బట్టలధరలను పునర్నిర్ణయముచేయుటకు పూనుకొనెదరు ఈ కొత్తధరలు ఏప్రిలు 1 తేదీతో ప్రారంభమయ్యేటి మొదటిమాడు మాసాలకు యివి వర్తించును

ప్రతి గరిష్ఠధరలు ఏవిధంగా నిర్ణయింపబడినవో అదేవిధంగా వస్త్రములయొక్క గరిష్ఠధరలుకూడా నిర్ణయింపబడవలెనని టారిఫ్ బోర్డువారు సూచించిరి వారి సూచనలను అనుసరించి కంట్రోలు కమిటీ బట్టల ధరలను నిర్ణయించగలదు ఇతర దేశాలనుండి మనకు దిగుమతియగుచున్న ప్రతియొక్క ధరలను మార్చి 1 తేదీని పరిశీలించిచూడగా తత్పూర్వపాద ఎగుమతి హెచ్చిపట్లుగా తెక్కలేనిది కనుక పన్నులు, అతి సన్నని నూలు వస్త్రములధరలు ప్రస్తుతపుకేటగిరీ నూటికి 5 వంతుల మొదలుకొని, నూటికి 87 వంతులవరకు హెచ్చుగలవు పన్నులూ వస్త్రములకూ, యితరరకముల వస్త్రములకు గూడ ధరలు హెచ్చుగలవు ధరలను తగ్గించే నిమిత్తమై గత పత్రికలు గవర్నమెంటు వారు నూటికి 4 వ తు తగ్గింపు చేసియుండిరి ఈ తగ్గింపు తిరిగి రద్దుచేయబడును బట్టలకు నిర్ణయింపబడే కొత్తధరలు ఏప్రిలు 1 తేదీ నుండి అమలులోనికి వస్తును

## కోమిన్‌ఫారమ్‌ను వదలిన కమ్యూనిస్టులు

రోమ్, మార్చి 30: కోమిన్‌ఫారం నుంచి విడిపోయిన ఇటాలియన్ కమ్యూనిస్టులు నేడు తమ న్యూనిఫెస్టోను ప్రకటించారు

ఇటలీని ఎట్టి దురాక్రమణ నుంచైనా రక్షించడానికి కార్మికులు సిద్ధంగా వుండాలని ఇటలీ కార్మికులే విదేశీ రాజ్యాల సంబంధం లేకుండా సమాజ విప్లవాన్ని సాధించాలని ఈ మ్యూనిఫెస్టోలో ఉద్ఘాటించబడింది

## సరోవర గర్భంలో తుపాకులూ, పిస్తోళ్లూ

### ఏదో పెకలబోతే ఏవో బయట పడిన విచిత్ర సంఘటన

కిల్లాంగ్ మార్చి 30 ఇక్కడి ఒకానొక సరస్సులోనుండి ఇవాళ అతి విచిత్రంగా ఒక తుపాకీ, ఒక పిస్తోలూ, ఒక రైఫిలూ, కలు తడవలకు వనికికర్చే సుందు సామగ్రి బయటపడ్డాయి అక్కడ సరస్సు ఈ తుపాకు పోగొట్టుకొన్న ఒక జ్ఞాపకం ఉంగరం కోసమై ఆ సరస్సులోని నీళ్ళన్నీ తోడి వేస్తూవుండగా ఇవి బయటపడినట్లు తెలుస్తున్నది

## కలకత్తావద్దఇంజనీరింగ్ ఫ్యాక్టరీపై దొమ్మీకేసులో యావజ్జీవ శిక్షలు

### అలీపూర్ ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు

కలకత్తా, మార్చి 31: 1949 డిసెంబరు 26 వ తేదీన డుండంగర్ ఉన్న కెన్సర్స్ ఇంజనీరింగు ఫాక్టరీదగ్గర జరిగిన దొమ్మీసందర్భంలో అలీపూర్ ప్రత్యేక న్యాయాధిపతి ఎన్ ఎన్ సన్యాల్‌గారు నేడు 8 మంది కార్మికులకు యావజ్జీవ కారాగారశిక్ష విధించారు

"ఫాక్టరీ కార్మికులకు, యూనియన్ యజమానులకూ జోకసు సందర్భంలో తగాదాయేర్పడి కార్మికుల్లో క్రమశిక్షణ లోపించినది అందువల్ల 1949 డిసెంబరు 26 వ తేదీన 187 మంది కాంట్రాక్టు కార్మికులు పనిలో నుంచి తొలగించబడ్డారు అది కార్మికులను ప్రేరేపించింది అందువల్ల కలిగిన ఒక పక్షకము ప్రకారం, డిసెంబరు 26 వ తేదీ ఉదయం ఫాక్టరీలో యూనియన్ అధ్యక్షుడు మూర్ఛిల్లిన గదిలోకి రెండు కాంబులు విసరబడినవి అధికారులు బయటికి పరుగెత్తుకొనిరాగా కార్మికులు వారిమీదపడ్డారు మగ్గురు పనిపోగా వారి శరీరాలను ఫాక్టరీ కొలిమిలో పడేసి కాల్చివేశారు

మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు అందులో ఒకరు ఆస్పత్రిలో మరణించారు

కొడొమ్మీ జరిగిన సమయంలోనే డండంగ్ బజేర్ హోటల్ దాడికూడా జరిగింది ఈరెండింటినీ రిజర్వుపోలీసు కమ్యూనిస్టు పార్టీ పనిచేసింది" అని ప్రాసిక్యూషన్ కాంక్ష

# రాష్ట్రవార్తలు

### గుంటూరు

బాపట్లపురం గ్రంథాలయములో ఇటీవల కృంగారత్న రామయ్యశాయుడుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. లాంతోనున్న వక్తను అభివృద్ధి కేంద్రమునకు పర్యవేక్షకుడుగా నున్న టి. శేషలంగారి సేవను కొనియాడిరి. పట్టణ ప్రజలు వారు 2 నెలలలో ఉద్యోగమునుండి తీసివేయబడినప్పుడు వారి పదోయవ మరికొంత కాలము లభ్యపడగలందు అటుగాను వారిని ఉద్యోగమునందుంచమని ప్రభుత్వమును వేడుకుంటూ తీర్మానము చేసిరి

### అమలాపురం

జిల్లా జాతీయ చేనేత కాంగ్రెసు ఇచ్చట 28 న ఏర్పాటు చేసిన సభకు గుడిపెట్ల గంగరాజుగారు అధ్యక్షులు వహించిరి. సజ్జా పిచ్చయ్య పుత్సల చిన్నయ్యగార్లు ప్రసంగించిరి. కాకినాడ / జాతీయ చేనేత కాంగ్రెసు సంఘమును స్థాపించి, అధ్యక్షుడుగా మూరూరి 'అబ్బాజీ, ఉపాధ్యక్షుడుగా మూర్తి వెంకటరావయ్య, కార్యదర్శిగా జాట్టే వీరరాజు సహాయ కార్యదర్శిగా అందె వెంకన్నగార్లను యెన్నుకొనిరి

### బందరు

కాస్కరపురములోని రాయల్ హైస్కూల్ వార్షికోత్సవము ఈ 28 న జరిగినది. కార్యదర్శి వెనిగళ్ల గంగాధరరావు చౌదరిగారి యాజమాన్యమున విందు జరిగినది. కరీంనగర్ జిల్లా కలెక్టరు అల్లాడి సత్యనారాయణమూర్తి మండల సత్యనారాయణ, కాపు చిలింపర్తి సుబ్బారావు డి కృష్ణమూర్తి, ఎ గళి పరుశురామయ్య, కొల్లి కోటేశ్వరరావు యలమంచిలి వెంకటేశ్వరరావు ప్రభృతులు ఇందు పాల్గొనిరి

### రాజోలు

శ్రీ పద్మరుసు మూర్తి మలయాళస్వాముల వారి సజీవ వేదాన్త జ్ఞాన సభియొక్క ఇరువదవ వార్షికోత్సవము యీచ్చట యీ నెల 29 నుండి 25 వరకు జయప్రదముగా జరిగినది. సభకు శ్రీ కొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు అధ్యక్షత వహించిరి. శ్రీకంఠం గారు, పెనుమూరు సత్యనారాయణ, కె దక్షిణామూర్తి, సాధు కోగమాంజగారలు ప్రసంగించిరి. ధార్మిక సభికులందరకు మూడురోజులు శ్రీ కర్నూరి సత్యదేవమ్మగారు అన్నదానం గావించిరి.

### రాజమండ్రి

ఈ నెల 25 వ తేదీ సాయంకాలం శ్రీధర పతిరాయ కాంగ్రెసు భవనంలో శ్రీ శ్రీ సైదిస్వామిగారి ప్రథమవర్ధంతివారి శిష్యుల చేతనూ పౌరులచేతనూ జరపబడింది. జాతి సభకు జాపెర్ల వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు. భీమిడిపాటి కామేశ్వరరావుగారు శ్రీ సైదిస్వామిగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఆయన గుణగణాలను సముచితంగా ప్రస్తుతించిరి. పొన్నాడ వెంకట్రాగారి తండ్రిసమర్పణతో సభముగిసినది. తర్వాత సైదిస్వామిగారి శిష్యులు శ్రీ కాలసుబ్రహ్మణ్యంగారి పాటకచ్చేరి జరిగినది.

ఈ పట్టణ యువజన కాంగ్రెస్ కేంద్రకమిటీ శ్రీ కొరుమూరి మార్కండేయులుగారి అధ్యక్షతను ఈ 24-వ సమావేశమైనది.

రాజమండ్రి ఎలక్ట్రిక్ కార్పొరేషన్ ప్రభుత్వం ఏమాత్రంకూడా ఆలస్యం చేయకుండా స్వాధీనపర్చుకొనవలెనని చేనేత కార్మికులకు కావలసిన నూలు సప్లయి కాని తరహా ప్రతి చేనేతకార్మికుని కుటుంబానికి కనుత్పత్తిత్యం ఉచితంగా యివ్వవలెనని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది

### విజయనగరం

స్థానిక కో ఆపరేటివు బాంకు డైరెక్టర్ల జోర్లులో ఖాళీఅయిన 4 స్థానములకు ఈ 26న ఎన్నికలు జరిగినవి. జాతీ బి బి వ జీవరావు ఎస్ ఎస్ కోగిరాజు పట్నాల లి గమార్తి డి అప్పలస్వామిగార్లు తిరిగి ఎన్నికై రి పోలింగు కావలసిన సుమారు 8000 వోట్లలో 1008 మంది మాత్రం వోటు చేసిరి

కుర్తాళం పీఠేశ్వర పీఠాధిపతి శ్రీ శ్రీ విశ్వ మరామావం భారతీస్వాములవారు తమ ఆంధ్ర దేశ పర్యటన సందర్భములో ఇచ్చటికి 28న విచ్చేసిరి. స్వామిజీ అనేక పౌనిక సంస్థల ఆహ్వానములపై పలుస్థలిలో పుపన్యసించిరి. స్థానిక న్యాయవాదుల సంఘం, వాణిజ్య మండలి విజయనగరం దేవస్థానం వేద విజ్ఞాన వర్ధనీ పరిషత్తు మొదలగు అనేక సంస్థలవారు శ్రీ స్వామిజీగారికి సభాస్వాగతములు విరాళములు సమర్పించిరి. వనూలయిన విరాళములను స్వామిజీ స్థానిక సంస్కృతి కళాశాల మహారాజా కళాశాల మొదలగు విద్యాసంస్థల విద్యార్థులకు బహుమానములు నిమిత్తం ఇచ్చివేసిరి

### నిడదవోలు

స్థానిక సినిమా ప్రేక్షక సంఘం వారు శ్రీ పడమల్లి అంజనేయులు గారధ్యక్షతను యీ 27 న సమావేశమై నిడదవోలు సంఘం మరామ్ కేంద్ర సంఘంలో కలుపుటకు తీర్మానించిరి

కొవ్వూరు పోలీసు పర్కిలు ఇన్స్పెక్టరుగారు ఈ 24 వ రాత్రి ఒక పోలీసు కానిస్టేబులున్నూ మరొక 10 మంది సిన్నీ తప్పకుండా తాగి పడియుండగా నిర్బంధించిరి

కోడేరు స్పెషల్ డిప్యూటీ తహశీల్దారు శ్రీ సత్యనారాయణరావుగారు, వేలి వెన్నపద్ద 20 బస్తాలు దమ్మెన్నపద్ద 10 బస్తాలు, పోతాడపద్ద 80 బస్తాలు తీపర్రుపద 6 బస్తాల ధాన్యం అక్రమరవాణా జరుగుచుండగా స్వాధీనపరచుకొని అయా గ్రామాధికార్లకు పట్టివప్పగించిరి.

### పీలేరు

కాయల్పాడు తాలూకా కసాపా కాంగ్రెస్ సంఘమువారు యిటీవల యిచ్చట సమావేశమై తాలూకా ఆహారధాన్యాలకు పేర గ్రామములకు, కనీసం నీటికికూడ కొరవుగా ఉన్నదని ప్రభుత్వమువారు వెంటనే తగు సౌకర్యములు కల్పించుచూ, అటవీ ప్రాంతమునుండి పశువులకు మేత తెచ్చుకొనుటకు అనుమతించవలెనని కోరుచూ తీర్మానించిరి

### ఆత్మకూరు

ఈ పట్టణ తాలూకా ప్రజలతరఫున శిష్టాచార్యంగారు, యిచ్చట మరొకాంలో ఉన్న కర్నూలు జిల్లా కలెక్టర్ వద్దకు రాయలసీమ రైతులు వ్యవసాయ మనిషుట్లు, బండి పట్టాలు వగైరా, పరవనపైన ధరలకు సప్లయి చేయవలెనని, యిందునిమిత్తం ప్రతి గ్రామంలోనూ, మునగరు వ్యక్తులతో ఒకకమిటీని యేర్పాటు చేయవలెనని కోరిరి. బండిపట్టాలు సక్రమమైన ధరలకు రైతులకు సప్లయి చేయవలసినదిగా జిల్లా హోల్ సేల్ స్టోర్సు అధ్యక్షులకి శిష్టాన్ని చేయుదుమని కలెక్టర్ గారు తెల్పిరి

ఆత్మకూరు ప్రాంత హైపేస్ గ్యాంగు కూలీలు ఈ 21వ తేదీన ఆత్మకూరులో సమాశమై పెరి గ్యాంగు కూలీల కిచ్చుతున్న జీతం 30 రూ చాలదని కనీసం తమ భార్యాపిల్లలను పోషించుటకై రూ 40 జీతం ఏర్పరచాలని, పౌర ధరలకు ధాన్యాలు ఎక్కువ చేయాలని ప్రభుత్వానికి, పైఉద్యోగులకు అరీలు పంపారు తమ కనీస కోర్కెలు ఎఖలీకృతం కాని పక్షంలో సమ్మె చేయుటకు కూడా తీర్మానించారు

### ప్రొద్దుటూరు

ఈ నెల 25 సాయంకాలం సైనిక హైస్కూలులో హిందీ ప్రేమీ మండలి కార్యవర్గ సభ శ్రీ గడియార శేషశాస్త్రి అధ్యక్షతను జరిగినది. హిందీ నేర్చుటనే కుతూహలం గల విద్యార్థులు యీ ప్రాంతంలో హిందీ కాలేజీ లేకపోవడం మూలంగా పదేయిబ్బందులు సైనిక హైస్కూలు హిందీ పండితుడు శ్రీ ఎం రాఘవయ్యగారు కార్యవర సభ్యులకు విశదపరిచిరి. హిందీ చదువుకోవలసిన విద్యార్థులు బళ్ళారికిగాని చిత్తూరుగాని పోవలెను, లేదా హిందీ చదువుకోవాలన్న ఉద్దేశం మానుకోవలెను యీ వూరిలో హిందీ కాలేజీని స్థాపించి కడప కర్నూలు జిల్లాలలో హిందీ విద్యార్థులకు సౌకర్యము కలుగజేయ వలయునని హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు పాడమీదిపల్లె, బొల్లవరం, బుడ్డాయపల్లె, కోటలోను హిందీ విద్యాలయాలు స్థాపించవలయునని ఆంధ్ర హిందీ ప్రచార సభవారిని కోరుచూ తీర్మానించిరి. శ్రీ యుతులు జి క్రిష్ణమూర్తి, రంగారెడ్డి, వెంకటరెడ్డి కుమారి రాజలక్ష్మి ప్రభృతులు సభలో పాలొనిరి

### హిందూపురం

ఈ పట్టణ రైల్వే ప్రయాణీకుల సంఘ కార్యవర సమావేశం 25 న సంఘాధ్యక్షులు తాతా వీ కటరత్నంగారి అధ్యక్షతనజరిగినది. రైల్వేస్టేషను గూడ్సుషెడ్డులో ఒక నీటి కొళాయి వేయాలనీ స్టేషనులోని మొదటి రెండవ తరగతి ప్రయాణీకుల విశ్రాంతి గదిలో విద్యుత్ దీపాలు వేయాలనీ రైల్వే అధికారులను కోరుచూ తీర్మానించిరి

పేషను అవరణలో మహాత్మాజీ విగ్రహం పైన ఒక విద్యుద్దీపము వెంటనే వేయనిగూడా అధికారులను కోరిరి

### మార్కాపురం

సానిక మోటారు కార్మికుల సంఘ సమావేశము యీ 28 సాయంకాలము పదరు సంఘాధ్యక్షులు జనాబు వి సుభాష్ ఖాన్ సాహెబుగారధ్యక్షతను జరిగినది

యూనియన్ శ్యులు 25 మంది కాయకష్ట చేసేవారు గనుక వారందరకు సక్రమముగ రేషను యిప్పించవలసినదనీ, యూనిఫారములు లేవని కేసులు పెట్టుచున్నారు కావ ప్రభుత్వమువారిని మద్రాసు బిన్నీ కంపెనీవారిని పదరు యూనియన్ సభ్యులకు వలసిన తక్కకొనుడ్డ సప్లయి చేయవలసినదిగ కోరుచు తీర్మానములు చేసిరి

### కొత్త

ఈ గ్రామం (కర్నూలుజిల్లా) బోర్డు హైస్కూలు వార్షికోత్సవము మార్చి 24 న వైభవముగ జరుపబడెను. ఉదయ పతాక ప్రతిష్ఠగా ధ్వజ సాయంత్రము రీ గంలకు పబు రిజిస్ట్రారు పి వీరరాఘవయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను. ప్రధానోపాధ్యాయులు యం రామప్పగారు పాఠశాల నివేదికను చదివిరి. అధ్యక్షులు విద్యార్థుల కర్తవ్యములను గూర్చి ముచ్చటించి పోటీలందెములలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టిరి. విద్యార్థుల చిత్రవేషధారణ ప్రదర్శన జరిగెను. కిశ్యాపల్కి మూలిని కొన్ని దృశ్యములు శ్రీ మల్లాది అవధానిగారు వ్రాసిన 'అర్జున్ రామాయణము ప్రదర్శించిరి. శ్రీ కె నరసింహశాస్త్రిగారి పదవ సమర్పణము తోను జాతీయ గీతముతో సభ ముగింపబడెను

### కంభం

కర్నూలు యస్ జి పి శాట్యమండలి వారు శాట్య కళాపరిషత్తు వారిచే ప్రథమ బహుమానమివ్వబడిన "ఈనాడు" నాటకమును యిచ్చట యీ 24న ప్రదర్శించిరి. రూ 116/- వసూలు అయినవి. ఈ ధనము కర్నూలులో యస్ జి పి క్లబ్బు నిర్మాణమునకే వినియోగించెదరట

### గద్వాల

ఈ 23 24 తేదీలలో యిచ్చట పండుగ యేయేడూ లేనంత స్నేహపూర్వకతలతో జరిగినది. అధికార, అనధికార హిందూ ముస్లిం స్త్రీ పురుష, బాలవృద్ధ తారతమ్యాలు లేకుండా యిందులో పాల్గొన్నారు

ఈ 24 వ తేది సాయంత్రము స్థానిక ఉన్నత పాఠశాలలో సకారాజిల్లానుండి వచ్చిన పనిమీన్నుల బలప్రదర్శన గద్వాల డిప్యూటీ కలెక్టరుగారి అధ్యక్షతను జయప్రద గా జరిగినది. స్థానిక తహశీల్దారుగారు యీ ప్రదర్శనం ఏర్పాటు చేయించిరి

ఈ ప్రదర్శనములలోకల్లా "జాడియ వంతుగలి బొటబలేం లాపు ఇనుపకడ్డీని నుండెతో బంతుట మూడుపాదుకు పెట్టెదులూపుగల బండెను చేతితో పగలగొట్టుట ఒక మనిషి యెత్తలేని రాతిని ఒకపిల్ల తోడుపై పెట్టి మత్తితో పగలగొట్టుట, ఒక్కచుమ్మకు ఒక పెద్ద మొద్దునుకట్టి పదుసైన ఆరె వ కొనను గుండెపై నిలపెట్టుట పేర్కొనదగినవి

డిప్యూటీ కలెక్టరుగారు ప్రేక్షకులనుండి తృప్తికరమైన విరాళములను సేకరించి ఇచ్చిరి.

# 'కమ్యూనిస్టులను ప్రజలే ప్రతిఘటించాలి'

## ఎన్ జి రంగాగారి ప్రకటన

ఏలూరు, మార్చి 30 కమ్యూనిస్టుల చర్యలను నిరసించుచూ ఎన్ జి రంగాగారు దిగువ ప్రకటన చేసిరి

"కమ్యూనిస్టులు అలవికాని దుండగములకు దిగి ప్రజాజీవితమును చికాకు పరచుచున్నారని ఇటీవల హైదరాబాదులో అధికారులు బహిరంగ ప్రకటనచేసిన అభిప్రాయమును దాదాపు 12 18 నెలలకు పూర్వమే ఢిల్లీ, మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వములు గుర్తించి యుండెనని పేరిది కమ్యూనిస్టు సిద్ధాంతములనుచూచి ప్రజలు మోసపోని విధమున వారి జీవిత సమస్యలను తొలగి చమని మనలో కొంతమంది ఏడాదో పాచ్చరిక చేసివున్నారు ప్రతిమాసములోనూ ఏదో ఒక జిల్లాలో కమ్యూనిస్టుల హింసాకాండ జరుగుచునే యున్నది ఈ వారంలోనే కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాలలో దుర్ఘటనలు జరిగినవికూడా రేపిండ్లు క్రితమే బాధ్యతగల వ్యక్తులు ప్రభుత్వమును హెచ్చరించి ప్రజారక్షణ దళములను ఏర్పాటు చేయమనియు, వారికి ఆయుధముల నియ్యమనియు సలహాలు నిచ్చియున్నారు గూఢచారుల సిబ్బందిని, రక్షణ సామగ్రిని పెంచవలసి మనియు నీతి కట్టుతప్పి నడుచుకొనే ఉద్యోగులనే కీలక సానములలో నియమించియు, తిడి గింజలను చాలినంతగా సరఫరా చేయించమనియు చెప్పయుండిరి

సంస్థాన ప్రభుత్వమును ప్రజా ప్రాతినిధ్య సంస్థగా చేయమని నేను పలుమారులు భారత ప్రధానికి, స్వరీయ సరాన్ పటేల్ గారికి విప్పియుంటిని సంస్థానములోని ప్రస్తుత మంత్రివర్గము కమ్యూనిస్టు పీనతొలగించనేక పోయినది ప్రజలే సమధిక పీరాచిత్యములను ప్రదర్శించి కమ్యూనిసుగుండాలను రూపుమాపవలెను కమ్యూనిస్టుల విధ్వంసక కార్యములలో అసువులు బాసిన పోలీసులకు తెదిర వీరులకు జోహారు లర్పించుచున్నాను

# సభలు-సమావేశాలు

సంగీత జగద్గురువులు త్యాగరాజ నారాయణతీర్థులు, పురందర విఠల్ దాసు జయదేవుడు రామదాసు, ముత్తుస్వామిదీక్షితులు శ్యామశాస్త్రిగార్ల జయంతి ఉత్సవములు విజయవాడ రామమోహన లైబ్రరీ హాలులో ఏప్రిల్ 7 నుండి 11 వరకు జరుగనున్నవి సబ్ జడ్జి బి సి హెచ్ నారాయణమూర్తి మునిసిపల్ కమిషనర్ ఎం ఎ రహీమాన్ గార్లు అధ్యక్షత వహించెదరు

### సికింద్రాబాదు

అఖిల హైద్రాబాదు గుమాస్తా ఫెడరేషన్ సభ్యుల సమావేశము ఈ 18 న కార్మికమంత్రి వల్లూరి బసవరాజుగారి అధ్యక్షతనుజరిగినది. 17 వ తేదీ సమావేశములో ఎత్తివ్యతయారు చేసిన చిత్తునిబంధన జాబితనుఎరింపి ఎన్నికలు జరిగినవి. ఫెడరేషన్ అధ్యక్షుడుగా డాక్టర్ మేల్కోటి కోటేశ్వరరావుగారుఎన్నికై రి కార్యకర్తలసంఘ అధ్యక్షుడుగా చేటూరి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా అడివల పత్తిశాస్త్రి నారాయణ ప్రధాన కార్యదర్శిగా జి సీతారాం సహాయకార్యదర్శిగా గుండా రామన్న, కోశాధిపతిగా ఆకతి మల్లయ్య సభ్యులుగా, రంగా లక్ష్మీనారాయణ, హరిశారాయణసింగు మణిగొండ నారాయణ, రోమాజీ మహేంద్రకర్ బి రాజమల్లయ్య ఎల్ ఎస్ గుప్త ఎలిగల భద్రయ్యగార్లు ఎన్నికై రి

### జగ్గన్నపేట

రాజోలుతాలూకా జాతీయ చేనేతకార్మిక సభ్యులు ఇచ్చట ఈ 22 న సమావేశమై గుడిమెట్ల గంగరాజు, నజ్జా బచ్చయ్య పుత్సల చిన్నయ్యగార్లు ఉపన్యసించిరి. చేనేతవృత్తిగానలవారి సమస్యలను పరిష్కరించుటే జాతీయచేనేతకాంగ్రెసు ఆశయమని ప్రకటించిరి

### కొవ్వూరు

శ్రీ నిత్యానందేశ్వర సరస్వతీ పద్మరుస్వాములవారు ఇచ్చట శ్రీ నండూరి రాఘవరాజుగారి రఘువిలాస భవనమున శ్రీబ్రహ్మ మొదలు యీనెల 25 వరకు నిత్యమూ సాయంకాలము ఉపనిషత్తులను గీతలను గురించి సప్రమాణముగ సుపన్యసించిరి

కడపటిరోజున సమాజసభ జరిగెను శ్రీ అనిపెది జగన్నాథశాస్త్రిగారు శ్రీ స్వాముల వారి ప్రజ్ఞావిశేషములను గురించి ప్రశంసించు తూ ప్రసిద్ధ శాస్త్రోపన్యాసములను పద్యములను చదివి స్వాములవారికి సమర్పించిరి. పిమ్మట వీరఘంట సత్యనారాయణ శాస్త్రి ఆంధ్రగీర్వాణవిద్యాకళాశాల ప్రిన్సిపాల్ కేశరాజు వెంకటస్వామి హనుమప్పారావు శ్రీ కందుకూరి బసవరాజు శ్రీ పోడూరి రామచంద్రరావు, పుచ్చా సుబ్రహ్మణ్యశాస్త్రి పేరకొండ సూర్యనారాయణమూర్తి శ్రీమతి నిండమూరి పార్వతీపారతీ అయ్యంగారలు పద్యములను చదివి శ్రీ స్వాముల వారిని ప్రశంసించిరి

### పుయ్యూరు

ఇచ్చటి పంచదార ఫ్యాక్టరీ కార్మికులు యూనియన్ కాక చేనేత కార్మికులు ఈ 25 వ పుయ్యూరు రమామహలులో ఆంధ్ర రాష్ట్ర పోలిటికల్ పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ గరికపాటి అప్పయ్యశాస్త్రి బి ఏ గారి అధ్యక్షతను సమావేశమైరి శ్రీ కె సత్యనారాయణమూర్తిగారు ప్రస్తుత పరిస్థితులను గూర్చి సమావేశంలో ఉపన్యసించిరి రాష్ట్ర పార్టీ కార్యాలయ కార్యదర్శి శ్రీ జి పాపారావు గన్నవరం కాలూకా పోలిటికల్ పార్టీ కార్యదర్శి శ్రీ మున్నేశ్వరరావుగార్లు సమావేశంలో పాల్గొనిరి

### నరసారావుపేట

ఈపట్టణ వెనుకబడిన జాతుల సంఘకార్యనిర్వాహక వర్గ సభ్యులు ఈ 25 వ గుంటూరు టేశ్వరరావుగారి అగ్రాక్షతను సమావేశమైరి వెనుకబడిన జాతుల బాల జాలికలకు పుచితనిర్బంధవిద్య బోధించవలెనని ప్రభుత్వమును కోరిరి.

# పశ్చిమ గోదావరి కాంగ్రెస్ వాదులపై క్రమశిక్షణ చర్య

## కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి వివరణ

ఏలూరు, మార్చి 30 తమపైనా, తమ మిత్రులపైనా పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యవరంవారు క్రమశిక్షణచర్య గైకొనినట్లు యీ వేళ పత్రికలలో ప్రచురింపబడిన సమాచారమును పురస్కరించుకొని కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు సదరు కార్యవరచర్యను తీవ్రంగా విమర్శించుచూ ఒక ప్రకటనచేసిరి

"నాపైగాని నా మిత్రులపైగాని క్రమశిక్షణచర్య తీసుకోగల అధికారం లేకపోయినప్పటికీగూడా, ప గో జిల్లా కాంగ్రెస్ కార్యవరం యీలాంటి తీర్మానం చేయుట చూచి ఆశ్చర్యపడితిని. హోమ్ రూల్ గొతిమ్ లేఖను ఆధారంగాగైకొని, యీ చర్య గైకొనినట్లు తెలియుచున్నది. కాని గొతిమ్ తిమ లేఖలో పేర్కొనబడిన విషయాలను జిల్లా కాంగ్రెస్ విచారించి తిమకు తెలపవలెనేగాని మాత్రమే కోరిరి అయినా, జిల్లాకాంగ్రెస్ తిమకు లేని అధికారాలను స్వీకరించి, యీచర్యకు పడిగినది. రాష్ట్రకాంగ్రెస్ ప్రస్తుతం లేదు కాబట్టి, జిల్లాకాంగ్రెస్ సంఘాలపై అజ్ఞాయిషీ చేయగలవారు రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ఎన్నికలైన, ఐదుగురు శ్యుల సంఘము గాని పి సి సి ప్రత్యేకోద్యోగి పాటిల్ గాని, ఏ ఐ సి సి గాని, వా కెర్పాటు చేసిన ప్రత్యేకసంస్థగాని యింతవరకూ యీ విషయంలో ఎట్టిదర్యాప్తుచేయలేదు. కాబట్టి యీ పరిస్థితులలో, నాపైగాని, నా మిత్రులపైగాని క్రమశిక్షణచర్య తీసుకొనుటకున్న రెండు కాంగ్రెస్ సంఘాలను రద్దుచేయుటకు గాని ఆస్కారంలేదు

జిల్లాకాంగ్రెస్ సంఘం, తొండరపడి యీ అక్రమచర్యకు పడినుటలో ఉద్దేశం ఏప్రిల్ 11 న రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షు ఎన్నికలో మమ్మల్ని పాల్గొనకుండా చేయగలిగారనే అపోహ రాష్ట్రకాంగ్రెస్ ప్రతినిధులలో కల్పించాలనే కాని ఎన్నికకు పూర్వం ఒక నెల రోజులలోపల తీసుకొనే క్రమశిక్షణచర్యవల్ల, ఎన్నికలలో పాల్గొనే హక్కుకు భంగం వాటిల్ల పేరదని నిబంధనలలో స్పష్టంగాఉన్నది

పైగా మార్చి 18 న చేయబడిన తీర్మానం ప్రతి యింతవరకు శాఖ అందలేదు. జిల్లా కాంగ్రెస్ సంఘంపై సివిల్ క్రిమినల్ చర్యగైకొనుటకు అనుమతించవలసిందని నేనుటాండన్ గారికి వ్రాయుచున్నాను అని సూర్యనారాయణగారు తిమ ప్రకటనలో తెలిపిరి

మార్చి 18 వ తేదీన చేసిన తీర్మానమును 25వ తేదీన పత్రికలో జారీచేయుట వింతగా ఉన్నదని 28 వ కాకా ఎన్నికల వ్యవహారం సరించి తిమకు కళావెంకట్రావుగారికి వ ప్రతింపులు జరుగుచున్నవని ఆ సంప్రదింపులు భిన్నతికు దీనికి ఏవైన సంబంధమున్నదేమో అని సూర్యనారాయణగారనిరి

# 'సంప్రదింపులకు సర్వదా సన్నద్ధులమే'

## చేనేత వారిశ్రామిక నాయకుడు కాళిన బసవరాజుగారి ప్రకటన

పరవన్నపేట, మార్చి 27 నెల్లూరు రాష్ట్ర చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు కాళిన బసవరాజుగారు దిగువ ప్రకటన చేసిరి

ప్రభుత్వమువారి నూలుపంపకవిధానములోని లోటుపాట్లవల్ల నిరుద్యోగులై ఆకలి మరణములకు గురియైన చేనేత కార్మికులు తిమ దుస్థితిని తొలగించమని ప్రభుత్వమును వేడుకొన్నను, ప్రయోజనము లేకపోగా నాటికి నూలుధరలు పెరుగుటకూడా సంభవించుచున్నది. రాష్ట్ర చేనేత కాంగ్రెసు సభ్యులు మద్రాసులో ఈ 19 20 లలో సమావేశమై భావి కార్యక్రమమును గూర్చి సాకల్యముగా ఆలోచనలు జరిపి ఏప్రిల్ 16 న డి మద్రాసు సెక్రటేరియట్ వద్ద సత్యాగ్రహము జరుప నిశ్చయించినారు. ఈ 22న మద్రాసు ముఖ్యమంత్రిని కలసుకొని వారిద్వారా భారత ప్రధానికి ఒక విజ్ఞప్తిని పంపి యున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు ఏప్రిల్ 16 లోగా చేనేత కార్మికుల దుస్థితిని తొలగించు చర్యలు అనులు జరుపగలవని ఆశించుచూ, ఈ ఆశయముతో ప్రభుత్వము ఏవైనా సహేతుకమైన సూచనలు చేయు పక్షమున వారితో అందుపై చర్చలు జరిపి ఒప్పందమును ఏర్పాటు చేసుకొనుటకు చేనేతకార్మికులు సర్వదా సిద్ధముగా నున్నారని తెలియ చేసిరి

# విజయవాడకు బ్రాందీ సీసాల దొంగరవాణా

## ముగ్గురికి నాల్గునెలలు కఠినశిక్ష కారుస్వాధీనం

విజయవాడ, మార్చి 28 ఇటీవల హైదరాబాదు నుండి కారులో బ్రాందీసీసాలు ఇక్కడకు వచ్చుచున్నవని తెలిసి పోలీసుఅధికారులు కాపలాయుండి ఎం డి కె 1888 కారును పట్టుకొనిరి. పూర్తి దొంగతనముగా రవాణా చేసినందుకు స్థానిక పబ్లిక్ మేజస్ట్రీటు ఎస్ జగన్నాథస్వామిగారు డ్రైవరు పి జీవరత్నం కంచర్ల శాస్త్రరావు తిరుమల కెట్టి శ్రీరామమూర్తి అనుమానుకొడ వారులకు తలా 6 నెలల కఠినశిక్షవిధించిరి. కారును కోర్టుస్వాధీనము చేసుకొనివట్లు ప్రకటించిరి

## ఎక్స్ప్రెస్‌లోనుండి పడిన బిచ్చగాని దుర్మరణం

మార్చి మార్చి 30 చేటిఉదయం బొంబాయి ఎక్స్ప్రెస్ ఈ స్టేషన్ దాటిపోవుచుండగా ఒక రైలుపెట్టెలోనుండి మరొకరైలు పెట్టెలోనికి మారబోయిన బిచ్చగాడొకడు పట్టుతప్పి పడిపోయినాడు, తక్షణమేమరణించినాడు.

# ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షత

## సంజీవరెడ్డిగారిని బలపరుస్తూ జిల్లాబోర్డు అధ్యక్షుల విజ్ఞప్తి

నెల్లూరు, మార్చి 30 ఆంధ్రదేశంలోని పది జిల్లాబోర్డులలో 8 గురు జిల్లాబోర్డు అధ్యక్షులు, రొక్కం లక్ష్మీనరసింహం (శ్రీకాకుళం) గొర్రెపాటిబుచ్చి అప్పారావు (విశాఖ) మారిన పర్వన్న (తూ॥ గోదావరి) మాగంటి సీతారామదాసు (ప॥ గోదావరి) చెంచురామాచార్యులు (నెల్లూరు) బలగాని పల్లె వెంగల్వరామాచార్యులు (చిత్తూరు) తాతిరెడ్డి పుల్లారెడి (కడప) వి వి సుబ్బారెడి (కర్నూలు) గారలు నీల సంజీవరెడ్డిగారికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోవలెనని కోరుచున్నారు.

వారి విజ్ఞప్తిలో ఇలా ఉన్నది "స్వతంత్ర సమర లో ప్రధాన పాత్ర వహించిన శ్రీ నీల సంజీవరెడ్డిగారు ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడవటికి పోటీచేయుట ఎంతో మకరము. ఆంధ్ర అసెంబ్లీ కార్యదర్శిగా ప్రశంసనీయముగా సేవచేసిరి. మంత్రిగా ప్రశంసనీయమైన సేవ యొనర్చి, సమయము వచ్చినప్పుడు ఆ పదవికి రాజీనామా ఇచ్చుటకు ఎదరుచూచి త్యాగము పశ్చనీయము. వారిని ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకొన్నచో మనమంతగా కోరిన విశ్వసత్యాను లభ పగలదు. రాష్ట్రకాంగ్రెసు శ్యుల దరూ నీలం సంజీవరెడ్డిగారినే బలపరచవలెనని కోరుచున్నాము

### సంజీవరెడ్డిగారిని ఎన్నుకొనుటపబంధ

అనంతపురం జిల్లా కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ పందా నారాయణప్పగారు యీ విజ్ఞప్తి చేయుచున్నారు

"కాంగ్రెసు పుట్టినప్పటినుంచి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్ష పదవి రాయలసీమ వాసులకు లభించుటకు ఎన్నియో సార్లు ప్రయత్నములు జరిగెను కాని పోటీలవల్ల పార్టీ విభేదముల వల్ల ఆ ప్రయత్నములు ఫలించ పోయెను. ఉత్తరాంధ్రులు రాయలసీమ వాసుల చిరవాంఛత మీ దేశ్పు నిమిత్తము తమ యుదార స్వభావమును ప్రకటించుచూ శ్రీ నీలం సంజీవరెడ్డి గారిని రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షస్థానానికి అభ్యర్థిగా నిరయించినారు. ఇది ఏ తియు సమంజసమే. రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధులంతా తమ ఓట్లను శ్రీ నీల సంజీవరెడ్డి గారికి యిచ్చి రాబోవు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి విశాలాంధ్రావతరణకు తోడ్పడుదురని విశ్వసించుచున్నాను. రంగాగారు రెండు పర్యాయములు అధ్యక్ష స్థానాన్ని అలంకరించి తిమ కోర్కెను నెరవేర్చుకొన్నారు. మూడవసారి కూడా తాను అధ్యక్షస్థానానికి పోటీచేయు ప్రయత్నము మానుకొని ఆహమ్మదాబాదులో అఖిల భారత కాంగ్రెస్ కార్యకర్తలకు గారు సూచించిన ప్రజా స్వామిక పదతి పనుసరించి, అధ్యక్షస్థానానికి ఏకగ్రీవముగా ఎన్నిక జరిపించి వికమత్యమును సమకూర్చి ఆంధ్రదేశ గౌరవము నిలపెట్టుటకు ప్రయత్నించుట రంగాగారి కె తియు సమంజసము

### విశాఖజిల్లా రాష్ట్రకాంగ్రెసు సభ్యుల విజ్ఞప్తి

నెల్లపట్నం మార్చి 30 విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షులైన పసుమర్తి వీరభద్రస్వామి, విశాఖజిల్లాబోర్డు అధ్యక్షులైన గొర్రెపాటి బుచ్చిఅప్పారావు ప్రభృతులు విశాఖజిల్లాలోని 18 మంది రాష్ట్రకాంగ్రెసుసభ్యులలోను 14 మంది రాష్ట్రకాంగ్రెసు సభ్యులు పక్షమున నీల సంజీవరెడ్డిగారిని రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవలెనని కోరుచున్నారు

"శ్రీ ప్రకాశంపంతులుగారు శ్రీ రంగాగారు పెదనాయకులే కాని ఆంధ్రులలో వికమత్వం కలుగజేయలేక పోయిరి. కర్నూలు ఆంధ్రులను, రాయలసీమ ఆంధ్రులను కలిపి రాష్ట్రస పాదన సాధింపలేకపోయిరి. ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులుగా ప్రకాశంగారు, రంగాగారు పనిచేసినవారే. ఇంతవరకు రాయలసీమవారెవ్వరూ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడి ఉండలేదు. ప్రస్తుతపరిస్థితులలో రాయలసీమ జాయకులలో యువకులూ ఉత్సాహవంతులూ అయిన శ్రీ సంజీవరెడ్డిగారిని ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకొనవలెనని కోరుచున్నాము. అట్లుచేసిన ఆంధ్రులవిశ్వాసము, రాయలసీమ కోస్తాజిల్లాల ఆంధ్ర

# ఆంధ్ర దేశంలో ఖర్చు హెచ్చయినదని ఆరోపణ!

## కౌన్సిలులో ద్రవ్య వినియోగబిల్లును గూర్చి చర్చ

### అబిళసభ్యులధోరణి అధ్యక్షుని మందలింపు

చెన్నపట్నం మార్చి 30 ప్రశ్నలకాలా పనతరం ద్రవ్యవినియోగ బిల్లును సభవారు ఆమోదించవలెనని బెజవాడ గోపాల రెడ్డిగారు ప్రతిపాదించిరి ముఖ్యమంత్రి శ్రీ కే. కామరాజ్ గారు మాట్లాడుతూ 1950 51 లో 50% గ్రాంటులు క్రింద 14½/ ఋణాలక్రిందనూ ఇతరరాష్ట్రాలకు ఇచ్చినారు మనకొక చిల్లిగవ్వ ఇవ్వలేదు మనకేమీ ప్రణాళికలు లేవా?

ఆర్థికమంత్రి: మేము ఏ మీ ఋణాలు అడుగలేదు

సూర్యనారాయణరావుగారు మద్రాసు ప్రభుత్వమన్న కేంద్రప్రభుత్వము గుడ్డి గవ్వ విలువగూడా చేయుటలేదనుటకు ఆహార సమస్య తార్కాణమనిరి ఆరుకోట్లుగ్రాంటులను మురుగబెట్టు అనిచేసి లెవ్వలేవా ఉందురాళి 47 48 లో లయోలా కాలేజికి 50/ యుదాన తరకార్యక్రమంక్రింద ఏలిగ్రాంటు నిచ్చినారు 75 వేలకుమించి ఎవ్వరికీ ఇచ్చుటలేదు అనంతపురం ఆయిల్ టెక్నాలజీని లయోలా కాలేజీ పద్ధతిని ఏల సరకు గొనలేదు? ఇతర కళాశాలలకు అటుల ఎందుకు గ్రాంటుల రప్పించలేదని సూర్యనారాయణ రావుగారు అడిగిరి

శ్రీ సూర్యనారాయ రావుగారు ప్రసంగిస్తూ బస్సు యజమానికి కనీసం యెన్ని బస్సులున్నట్టయితే అతని వ్యాపారం లాభకరముగా నుండునో తెలుసుకొని అన్ని బస్సులకు లైసెన్సు లివ్వడం న్యాయమను వినియోగ ఒక్క యజమానికి అన్ని బస్సులు నడిపే అధికారమును డరాదనియు పలికిరి ప్రతి పక్షమువారు ప్రభుత్వ కార్యములు నెప్పుడు విమర్శించినను ఖదుద్దేశ్యముతోనే చేసినారనియు ప్రభుత్వము చేసిన ప్రజాహిత కార్యము లన్నిటిలోను వారు సర్వదా సహకరించియే యున్నారనియు నుడివిరి ప్రభుత్వముపట్ల ప్రజలలో కలిగిన అంతృప్తికి కారణము ప్రతి పక్షమువారల విమర్శలుగాక స్వపక్షంవారి విమర్శలే కారణమైనవనిరి

మహమ్మద్ ఇబ్రహీముగారు రాబోవు ఎన్నికలు వయోజన ఓటింగ్ పద్ధతిని జరుగవలయు నే జనసామాన్యము అతురాస్యులై పక్షపాతపరులు కావడం అవ రమనియు అందుకు ప్రాథమికవిద్య వ్యాప్తి గా చియు దవలసినదనియు పలికిరి ఎన్నికలలో బాలెట్ పెట్టెలు నెక్కువ అయితే అట్టి పెట్టెల దిగువ పలకనుతీసి ఓటింగ్ పత్రాలను మార్చుటకు అవకాశ ముండునని యు అందువల్ల ఇండియాప్రభుత్వము తెలిపిన ఉక్కు బాలెట్ పెట్టెలను ఒప్పుకొనుటయే మంచిదనియు సూచించిరి

డా॥ తాజుద్దీన్‌గారు రాబోవు ఎన్నికలలో ఘోషాస్త్రీలు వేరుగా ఓటు చేయుటకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండి తీరవలెనని సూచించిరి "సోయాబీన్స్" అత్యంత పుష్టికరమైన ఆహారధ్యాయై యున్నదనియు అందులో అన్ని విధముల గుణములు గల దనియు ఆహారకొరతయుండే యీ సమయములో యీ సాస్యమును ప్రజలు వాడునట్లు ప్రోత్సహించుట మంచిదనియు కోరిరి అంతటితో సభవారు ఘనాహారములకు లేచిరి

తిరిగి మధ్యాహ్నం సమావేశమయి నప్పుడు ఫరూకీగారు (ప్రతికూలపక్షం వారు) ద్రవ్య వినియోగచట్టంగూర్చి ప్రసంగించుచు, ప్రజలు బియ్య లేక అవస్థపడుచుండేగా మదరాసు గర లో గిడ్డంగులు సలంచాలవ తీ నింగ్గానున్నవని ప్రకటించుట చిత్రంగానున్నదనిరి ఐదేండ్ల కాంగ్రెసు ప్రభుత్వం పాలి చినాక తి డి గ్డ యిండ్ల చాలక ప్రజలు బాధపడుచున్నారు న్యాయాధి వాది కార్యక్రమం విఫలమయింది మద్య నిషేధ కార్యక్రమం విఫలమయినదంటూ అది అమలు జరుపుటకు రెండుమూడుకోట్లు ఖర్చు చేయుచున్నారు మన రాష్ట్రపు జడీల గూర్చి మనం గర్వపడవచ్చు అట్టి జడీలు యిచ్చిన తీర్పులు తమకు ప్రతికూలంగా నున్నవని జారిపై ప్రతికూల విమర్శను ప్రభుత్వంవారు ప్రోత్సహించుచున్నారని నాయభిప్రాయ మంత్రులలో ఎన్ని పరిపాలనాలోపాలున్నా వారి స్వభావం గూర్చి సామాన్యప్రజలు విమర్శించలేదు కనుక ప్రభుత్వగౌరవ, కోర్టులగౌరవం అందరూ కాపాడాలి అని చెప్పి అధ్యక్షుని నిర్వహణగూర్చి ప్రకంప ప్రారంభి పగా,

అధ్యక్షులు సభాధ్యక్షుని చర్యగూర్చి పొగడుతూగాని తెగడుచుగాని విశ్వాసరాహిత్య తీర్మానము వచ్చినపుడుకూడ యితర సమయములందు ప్రసంగి చరాదు ఒకరు పొగడిన వేరొకరు ప్రతికూలంగా విమర్శింపగలరు కనుక అధ్యక్షునిగూర్చి చెప్పకక్కర లేదు సాధ్యి నేను నెరవేర్చుచున్నాను

ఫరూకీగారు అంతట ఆ విషయం నిలిపివేసి, విద్యాశాలలను ఎక్కువచేయాలని సూచించిరి

### ఆంధ్రప్రాజెక్టుల నిర్లక్ష్యం

శ్రీ కనుమూరి వీరభద్రస్వామిగారు ఉద్యోగాలలో 88% వంతు ఆంధ్రులకు ప్రత్యేక్షి చుటను ప్రశంసించిరి అది అమలు జరిపిన పాపే దానికోధగాని ఆచరణలో అది కనిపించదు ప్రచారశాఖలో ఒక గజెటెడ్ ఉద్యోగం వచ్చినప్పుడు అరవవారికే వేసిరి గాని ఆంధ్రుని తీసుకొనలేదు ఆహారసమస్య ప్రధానమైన ఈ రోజుల్లో ప్రాజెక్టులకు ప్రాధాన్యమివ్వవలెను గాని రామపాద సాగరమును త్రోక్కివేసినారు 100 కోట్లు పెట్టినప్పుడు తగినఫలితము ఉండెగలదు కృష్ణా పెన్నారుకూ రామపాద సాగరమునకు పోట పెట్టి లాభములేదు పరిశోధన అంతా జరిపి విడిచిన రామపాదసాగరమును తిరిగి పూనుకొని చెన్నరాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము పనిచేసినచో సస్యాభివృద్ధికి ఎక్కువ తోడ్పడగలదు రామపాద సాగరమును అడుగత్రోక్కి కృష్ణా పెన్నారును పైకితీయుట సరియైన పద్ధతిగాదు రామపాద సాగర ప్రాజెక్టు నిర్మాణము జరుపుట ఆహార సమస్యా పరిష్కారమునకెంతియో తోడ్పడగలదు

### ఆంధ్రవిశ్వకళాపరిషత్తు

ప్రాథమిక విద్యావిధానమే దేశమునకు సరియైనదారిని చూపించగలదు కుటీర పరిశ్రమలను వృద్ధిచేయవలెను జమీందారీ ప్రాంతములలో నీటిపారుదల సౌకర్యములు చాలాశాలను నిర్లక్ష్యము చేసినారు గనుక వాటిని జాగ్రత్తగా సాగి చవలెను ఆంధ్ర విశ్వకళాపరిషత్తునకు ప్రభుత్వము ఇచ్చిన గ్రాంటులు చాలవు ఇంకనూ అధిక గ్రాంటులు ఇచ్చినవాడే శాస్త్రజ్ఞాన పరిశోధనలు వృద్ధిగాగలవు కాకా ఇజనీరింగ్ కళాశాలలను వైమానిక ఇంజనీరింగ్ కాలేజిని వాల్తేరులో స్థాపించవలెను ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకు హెచ్చు సహాయము చేయుట ఒప్పును

ఆహార ఉత్పత్తిని పెంచుట లేమనింగునరదు చేయుట ప్రభుత్వలక్ష్యము గావలెను వక్రమార్గము ప్రజలలో వృద్ధిఅగుచున్న ఈ దినములలో వాటిని అరికట్టుటకు ప్రభుత్వము కంకణము దాల్చవలెను ఉపాధ్యాయులను పోత్సహించినానే భావితరములకు మేలు కల్గునని

### హైకోర్టు ఎడ గౌరవము

బొల్లిన వారాయణస్వామి నాయుడుగారు ఆరికమంత్రిగారు హైకోర్టు ప్రభుత్వము పరస్పరమూ గౌరవముకలి ఉండవలె నన్నందున తాము మాట్లాడవలసి వచ్చినదనిరి గోపాల రెడ్డిగారు శాసనసభ అన్న హైకోర్టుకు గౌరవము వుండవలె నంటిమనిరి వారాయణ స్వామినాయుడుగారు గోపాలన్ కేసులో ప్రభుత్వ వైఖరిని విమర్శించుచూ హైకోర్టు వ్యతిరేకంగా తీర్పు ఇస్తున్నదని తెలిసి, తీర్పు రాకముందే నిర్బంధ ఉత్తర్వు ఇచ్చుట న్యాయమా అని అడిగిరి అరుకోర్టు ధిక్కార మెక్కడ ఉన్నదని వారాయణ మీనన్‌గారు అడిగిరి నారాయణస్వామి నాయుడుగారు ప్రభుత్వము ముందే నిర్బంధ ఉత్తర్వు ఇచ్చినారా లేదా అనిరి అగ్రహులు ఇది అందరకూ తెలిసినదేగదా అనిరి వారాయణస్వామిగారు నాలేళ్ళ కాంగ్రెసు పాలనలో వ్యవసాయముగాని విద్యుచ్ఛక్తి గాని ప్రాజెక్టులుగాని ఆహారోత్పత్తిగాని వృద్ధిపొందలేదనియు, ప్రజలు ఆరొన్నుల మీదనే బ్రతకవలసి వచ్చుచున్నదనియు ద్రవ్య వినియోగబిల్లుకు ఎవరు అంగీకరించరాదనియు చెప్పిరి

శ్రీ గోపాలరెడ్డిగారు చర్చకు బదులు చెప్పుచు హైకోర్టు వ్యవహార గూర్చి తాము ఏమీ చెప్పదలచుకోలేదనిరి ఇండియా ప్రభుత్వ వారు మనరాష్ట్రమును అగౌరవ చేయుచున్నారనుట గూడా కొందరి భ్రమ యే గాని నిజ కాదనిరి అట్లా పలుసారులనుట న్యాయంకాదు అంతేగాక సర్వదా కేంద్రాన్ని యాచించుట యిష్టములేదు రాష్ట్రాలు స్వయంపోషకంగా నుండాలి అప్పటికి కేంద్రప్రభుత్వ గ్రాంటులు యిస్తూనేయున్నారు నిరుడు 350 లక్షలు యిచ్చిరి 50 51 సం॥ ధాన్యసేకరణ లోనసు 80 లక్షలు యిచ్చిరి జనవరినుండి నిలిపివేసిరి సస్యాభివృద్ధికి మరో 80 లక్షలు సగం ఖర్చుక్రింద నిచ్చిరి రాబోవున్న వత్సరం 2 కోట్లు యిస్తానంటున్నారు 4 కోట్లు మార్కెటు లోయించేస 8 కోట్లు సెక్యూరిటీలు అమ్మినదున ఇండియా ప్రభుత్వంవద యీ సారి ఋణం చేయలేదు సగం కొనసాగిన పెద పనులు డబ్బులేక నిలచిపోవు ప్లాను గుకమిషనుకి రాండిన కృష్ణమూచారిగారితో ఇప్పుడే చర్చించివచ్చితిని రాంజేండ్లవరకు కావలసిన 40 కోట్లు కేంద్రప్రభుత్వం యివ్వగలదని ఆశిస్తున్నాము

ఆహారకొరతయే ఎక్కువగా బాధిస్తున్నది కేంద్రం 5 నుండి 6 లక్షల టన్నులకు తమ దనం పెచిరి ధరల పెరుగుదల వల్ల వచ్చే నష్ట యీ రాష్ట్రమే భరించాలి కనుక 1 లక్ష టన్నులు వస్తే రు 175 ల అదనంగ ఖర్చుగున ఇగు వల్ల రాష్ట్రబడ్జెటు లోటు 60 లక్షలను డి కోటికి పెరుగగలదు గత ఐదేండ్ల పరిపాలన గమనించినచో మేము కూడా తేలికిమనే

చెప్పగలము ఓటరులు ఆ విషయం గమనించకపోతే ప్రజలకు యిష్టంలేకున్న త్రోసివేయగలరు

శాసన సభల ఎన్నికలందు యెన్నడు ఓట్లు పెట్టెలు గల్లంతుకాలేదు కనుక కొయ్య పెట్టెలు ఉపయోగించుటకు అనుమతి కోరితిమి పెట్టెలు అపుడే సిద్ధముగ నున్నవి

శాసనసభా అధికారం అన్నింటికన్న యెక్కువ కనుక కోర్టులు శాసన సభల కాక్కులకు భంగం కలిగింపరాదు ప్రజల శ్రేయస్సే అందరికి ప్రధానం కోర్టులు ప్రభుత్వం ఎవరిపనులు వారు నిర్వర్తించాలి ప్రభుత్వాధికారాలు సరిగా నిర్వహింపబడునట్లు పరిజూచుటకే కోర్టులున్నవి అవసరమయినపుడు కోర్టుల అధికారం తొలగించుటకు ప్రభుత్వానికి అధికారం గలదు కొన్ని వ్యవహారాలందు కోర్టుకి అపీలుచేయు అవకాశంలేకుండ తొలగింపవచ్చు వ్యక్తి స్వాతంత్ర్యం కాపాడుటకు కోర్టులకు హక్కుగలదు కాని శాసనసభల అధికారానికి అడ్డురాదు భూమి పంపకార విచారణ సంఘం నివేదికరాగానే పరిశీలి తుము పానికన స్థలు కొంత విద్యావ్యాప్తి బాధ్యత వహించుట ధర్మం, స్థానిక సంస్థల అధికారాలు గూర్చి విచారింప ఒక సంఘమును త్వరలో నియమింపదలచితిమి

రేషను పదతి పూర్తిగా విఫలం కాకుండా కొనసాగి చగలుచున్నందుకు సంతోషించాలి నూలు కోటాగూడా ఇటీవల యెక్కువ ఇవ్వగల్గుచున్నాము 2 సంగిలలో ఎలక్ట్రిసిటీ స్కీములన్ని సఫలం కాగలవు ప్రస్తుతకాలం పునాదులు వేసికాలం పూర్తిన్నాగాం తరవాత జరుగగలదు

అల్పసంఖ్యా వరాల ప్రాతినిధ్యంగూర్చి ఆయా రాజకీయ పక్షములు కృషిచేయాలి గాని, ప్రభుత్వం ఏమిచేయగలదు 126 కోట్ల ద్రవ్య వినియోగ చట్టమునకు అభ్యులు ఆమోదింపగోరుచున్నాము నిధులు 96 కోట్లే యుండెను ఈ యేడు పనులెక్కువయినవి కనుక ఖర్చు పెరిగినదనిరి చటం ఆంగీకరించబడెను

సభ రేపటికి వాయిదా పడెను

## వ్యవసాయ పరిశోధన కమిటీ శిఫార్సులు

### నెల్లూరులో వరిపరిశోధనకు ఏర్పాట్లు

మదరాసు, మార్చి 30 నెల్లూరులో విశాలమైన పలము తీసుకొని వారి పరిశోధనలు వేయు వరిపటల పరిశోధనకు కేంద్రమును ఏర్పాట్లుచేయ వలెనని అంబాసముద్రములోని శోధన కేంద్రమును అభివృద్ధిచేయవలెనని వ్యవసాయ పరిశోధన ప్రవీణసంఘం శిఫార్సును ప్రభుత్వమువారు అంగీకరించిరని వ్యవసాయమంత్రి నేడు కౌన్సిల్‌లో ఒక సభ్యునికి తెలిపిరి

అంబాసముద్రము శోధన కేంద్ర అభివృద్ధికి సంబంధించిన వ్యవసాయ డైరెక్టరు సూచనలుపరిశీలనలో యున్నవనియు నెల్లూరులో విశాలమైన స్థల నిర్ణయము గురించి 1952 53 సవత్సరము పార్టు 2 స్కీములలో చేర్పుటకు వీలుపడుట సూచనలు పవలెనని వ్యవసాయ డైరెక్టరు కోరబడినారని కూడ మంత్రిగారు చెల్లడి చిరి

కొల్లేరు సరస్సులోని లోతు నీరును సాగుబడికి ఉపయోగించుటకు కృష్ణా గోదావరి జిల్లాలలోని చెరువసాగు క్రింద మెట్ట ప్రాంతాలలో వ్యవసాయములను అభివృద్ధి చేయుటకు, ఉత్తర విశాఖ జిల్లాలోని మాగాణీసాగుకు వీలగు మెరక ప్రాంతాల అభివృద్ధికి ఆయాప్రాంతములలోని ప్రధానవ్యవసాయ శోధన కేంద్రములకు అనుబంధముగ ఉపకేంద్రములను కుపులు భూములలో కూడ ఏర్పాటు చేయవలెనని వ్యవసాయ పరిశోధన ప్రవీణ సంఘువారి శిఫార్సును అంగీకరించి సమగ్ర సూచనలను చేయవలసిందిగ వ్యవసాయ డైరెక్టరు కోరబడిరని మంత్రిగారు తెలిపిరి

వ్యవసాయ ఇజనీరు విస్తరించి పని చేయుటకు వీలుగ సిబ్బందిని కార్మాగారములను పెంచుట గురించి కూడా ప్రభుత్వము వారు పరిశీలి చుచున్నారని యు ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు, సెక్షన్ అధికారుల జీతము హోదాను ఇంజనీరి గు శాఖలలో ఎగిస్యుటవు ఇజనీరు హోదాతో సమము చేయుటగురించి ప్రభుత్వము వారు విడిగ ఈ సదర్భమున వ్యవసాయ డైరెక్టరు ప్రతిపాదనలను పరిశీలించుచున్నారని వ్యవసాయమంత్రి తెలియజేసిరి

### రాష్ట్రంలో కలిసిన సంస్థాన ఉద్యోగులు

చెన్నరాష్ట్రములో విలీనమైన సంస్థాన ఉద్యోగులు 2057 మంది ప్రభుత్వోద్యోగములలో చేర్చుకొనబడిరనియు, ఇంకనూ 516 మంది చేర్చుకొనవలసి యున్నదనిశ్రీగోపాలరెడ్డి నేడు లెజిస్లేటివు కౌన్సిలో తెలిపిరి

## వియత్‌మిన్ సైన్యాల దాడి సూచనలు

### ఉత్తర వియత్‌నామ్‌లో ఫ్రెంచి బలాల గస్తీచర్యలు

పెయింగాన్ మార్చి 30 ఉత్తర ఇండోచైనాలోని యాన్ధరంగం పొడవునా వియట్‌మిన్ సైన్యాలు పెరయెత్తున దాడి ప్రారంభించే సూచనలు గత రెండు రోజులుగా బలపడుతున్నట్లు ఫ్రెంచిసైన్యం ఈ రోజున ప్రకటించింది

హైఫా నుకు వాయవ్యగా 15 మైళ్ళలో ఉన్న డాంగ్‌ట్రూ ప్రాంతంలోని ఫ్రెంచి సైనిక పావరాలపై వియట్‌మిన్ బలాలు గత రాత్రి వేటి ఉదయ కూడా దాడులుజరిపినవని ఆ ప్రకటలో వున్నది అమెరికన్ పైటర్ బాంబరు విమానాల తోడ్పాటుతో ఫ్రెంచి సైనికులు ఆ దాడులను విజయవంతగా ప్రతిఘటించారట

ఉత్తర వియట్‌నామ్‌లో ఫ్రెంచిసైన్యాలు గస్తీచర్యలను మరింత తీవ్రంగా జరుపుతున్నవి

## పశ్చిమ బెంగాల్లో అపహృత ముస్లిం స్త్రీలెవ్వరూ లేరు"

### అన్వేషణమండలి నివేదిక

కలకత్తా, మార్చి 30 గతసంవత్సరము ఇండియా, పాకిస్తాను ప్రభుత్వములమధ్య జరిగిన ఒడబడికనుపరించి అపహృత స్త్రీలను వెదకుటకయి ఒక అన్వేషణమండలి పశ్చిమబెంగాల్ లో ఏర్పాటు చేయబడెను ఈ అన్వేషణమండలి మార్చి 15 న తేదీ వరకు చేసిన ప్రయత్నములగూర్చి వివరించుచు ప్రకటించిన నివేదికలో పశ్చిమబెంగాలు నందు హిందువులచే అపహరింపబడిన ముస్లిం స్త్రీలు ఎవ్వరూలేరని వ్రాయబడెను ముప్పయ్నాలుగు స్త్రీలు 188 మంది ఎత్తుకొనిపోబడిరని ఈమండలికి రిపోర్టుచేయబడెను తూర్పు బెంగాలులో మాత్రం యిటువంటి అన్వేషణ మండలికలదు ఈ తూర్పు బెంగాలుఅన్వేషణ మండలి కొంతమంది అపహృత స్త్రీల గూర్చి పశ్చిమబెంగాలు అన్వేషణమండలికి రిపోర్టుచేసెను రిపోర్టుచేయబడిన 183 కేసులలో 181 కేసులలో దరియాప్తుపూర్తియైనది 119 కేసులు నిరాధారమైనవి పట్టి బూకములు 52 కేసులలో ఆ పేరుగల స్త్రీలు లేనే లేరు 7 కేసులలో చెప్పబడిన స్త్రీలు అల్లరులు జరిగినసమయంలో మాయమైరి 1 కేసులో చెప్పబడిన నీక్కు ఎల్ల 1942 లో ఒక నీక్కును వివాహమాడెను ఇదరుముస్లిం స్త్రీలు రెండు హిందూగృహములలో దాగిరి వీరు అయిండ్లలోనే నిర్బంధములో దించబడిరి కాని వారు అపహరింపబడిన స్త్రీలు కారు వారిని వారి బంధువులకు ఒప్పగించడమైనది నేరసులను ప్రాసిక్యూషను చేయడమైనది పై చెప్పిన గడువుకాలంలో 122 మంది ముస్లిం స్త్రీలు కన్పించుటలేదని రిపోర్టు చేయబడెను అందులో 40 కేసులందు వారదరును కన్పించిరి కన్పించ లేదనుట అసత్యము 85 కేసులలో ముస్లిం స్త్రీలు ఇకా కన్పించలేదు బహుశః తూర్పుబెంగాలుకు వెళ్ళియు దురు

తూర్పు బెంగాలు (297) హిందూస్త్రీలు కన్పించలేదని ఫిర్యాదులు వచ్చెను ఈవిషయము తూర్పుబెంగాలు లోని అన్వేషణ మండలికి నివేదింపబడెను 167 కేసులలో వారి దరియాప్తులు చేసినట్లుగా నివేదించిరి సందర్భములో మాత్రము అపహరణము జరిగినదని తెలియచేసిరి 17 సందర్భములలో హిందూ స్త్రీలు తమ తరామే మహమ్మదీయ మత లో చేరి తమరిని అపహరించినవారి వద్ద కే వెళ్లి ఉన్నారు 8 సందర్భములలో హిందూ స్త్రీలకు మానభంగం జరిగింది కాని వారు అపహరింపబడలేదు 2 సందర్భములలో తాత్కాలికంగా మహమ్మదీయ గృహములందు హిందూస్త్రీలు శరణుజొచ్చియుండిరి కాని తర్వాతి వారి గృహములకు వారు వెళ్లిరి 5 కేసులలో బందిపోటు దొంగతనములు యిండ్లలో జరిగెనుగాని స్త్రీలను అపహరించుట జరుగలేదు మిగిలిన 138 కేసులలో ఆయా స్త్రీలు తిరిగి తూర్పు బెంగాలులోనే తమ బంధువులయిండ్లలో ఉన్నారు కొంగా ఆపేరుగల స్త్రీలు అచిరునామా గల యిండ్లలో నివసించలేదు 130 కేసులలో ఇంకా దరియాప్తు జరుగవలెను

పై చెప్పిన గడువుకాలంలోనే తూర్పు బెంగాలులో 229 మంది హిందూస్త్రీలు కన్పించుటలేదని పికూరీలు వచ్చెను 24 కేసుల విషయములో దరియాప్తు పూర్తియై తూర్పు బెంగాలు అన్వేషణ మండలికి నివేదింపబడెను 78 కేసులలో ఆయా స్త్రీలు తమ బంధువులవద ఉన్నట్లుగా తెలిసినది ఒక కేసులోని హిందూస్త్రీ హిందువుల చేతనే అపహరింపబడెను 25 కేసులలోని స్త్రీలు తూర్పుబెంగాలునుంచి వెళ్ళిపోయిరి వారి ఆచూకీ తెలియలేదు 20 కేసులలోని స్త్రీలు చెప్పబడిన చిరునామాలుగల ఇళ్లలో లేనేలేరు లేదా యివ్వబడిన అడ్రెసులు తప్పు అయి ఉండాలి

## రాజేంద్రప్రసాద్

ధార్వార్ మార్చి 30 బొంబాయి ప్రధాని బి జి ఖేర్, వ్యవసాయశాఖ మంత్రి ఎస్ పి పాటిల్ గారలతో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈవేళ మధ్యాహ్నం బెల్గామ్‌నుంచి యిక్కడికి వచ్చారు

సాయంత్ర ప్రసాద్‌గారు కర్ణాటక విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేశారు డా॥ ప్రసాద్‌గారు ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ కన్నడిగులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుకావడం ముదావహం అని మన విద్యావిధాన లో ఇంగ్లీషు కు టూవచ్చిన ప్రాధాన్యాన్ని క్రమంగా తొలగించి దేశభాషలను వృద్ధిలోకి తేవాలనీ అన్నారు అన్నిటికంటే విజ్ఞానాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ప్రస్తుతంలో ఎక్కువగా ఉందని ఉద్ఘాటించారు తర్వాత స్థానిక జిల్లాబోర్డువారు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానంయిస్తూ ప్రజాసహకారం లేనిదే ప్రభుత్వ ఏపనీ చెయ్యలేదనీ మనమంత్రులు వారి భాగ్యతలను వారు నెరవేర్చడానికి యథాశక్తిగాకృషి చేస్తూనే ఉన్నారనీ అన్నారు రైతులు శ్రద్ధగా వ్యవసాయ చెయ్యడం ప్రజలు చరాతిప్పడ చేస్తే దేశానికి ఏఇబ్బందులూ ఉండవని ఆయన హెచ్చరిక చేశారు

### బొంబైమీదుగా రాజన్‌బాబు ఢిల్లీ ప్రయాణం

బొంబై మార్చి 31 బెలామ్‌నుంచి ఢిల్లీకి సమావేశంలో పబ్లిక్ రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు బొంబైలో ఒక గంటసేపు ఆగారు వీరిభ్రమణం గ టాగ్రుజ్ విమానాశ్రయానికి ఉదయం 11 45 గ ॥కు వచ్చింది గవర్నర్ మహారాజసింగ్ హోంశాఖలో ఎగిస్యుటవు ఇజనీరు హోదాతో సమము చేయుటగురించి ప్రభుత్వము వారు విడిగ ఈ సదర్భమున వ్యవసాయ డైరెక్టరు ప్రతిపాదనలను పరిశీలించుచున్నారని వ్యవసాయమంత్రి తెలియజేసిరి

# మైసూరు పారిశ్రామిక విధానంలో మార్పు

## కొన్ని పరిశ్రమలను ప్రజాయత్తం చేసే ఉద్దేశ్యం

బెంగుళూరు, మార్చి 30 మైసూరు పారిశ్రామిక విధానం పునర్విచారణ గావింపబడుతున్నదని మైసూరు పారిశ్రామికమంత్రి హెచ్ సీ దాసప్పగారు ఇవాళ సంసదశాసన భవారికి తెలియజేశారు ప్రభుత్వం వారి అజమాయిషీలో ఉన్న పరిశ్రమలు ఏ విధంగా నిర్వహింపబడుతున్నదీ స్వయంగా చూచిపోదామని కేంద్ర సంస్థానమ త్రివరం తరఫున కస్తూర్బాయ్ లాల్బాయిగారు ఈ మధ్య నే సంస్థానానికి విజయం చేసివెళ్లారు తన నివేదికను ఆయన సంస్థాన మంత్రివరం వారికి సమర్పించారు అది చాలా రహస్యమైన నివేదిక దాని ప్రతిలోపమై మైసూరు ప్రభుత్వంవారు ఎదురు చూస్తున్నారు

మూల పరిశ్రమలూ, కీలకపరిశ్రమలూ తప్పనిసరిగా ప్రభుత్వంవారి సొంత అజమాయిషీలో ఉండవలసిందేనని సర్వత్రా అంగీకృతమైందనీ ఇప్పుడు వచ్చిన ప్రశ్నల్లా ప్రభుత్వ వారి హక్కు భుక్తాల్లో ఉన్న కొన్ని పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు బదిలీచేసి తన్మూలంగా విడుదలైన మొత్తాలను కొత్త పరిశ్రమల స్థాపనకు వినియోగించడమ తెలివైనపని అవునా కాదా అనేదనీ దాసప్పగారు చెప్పారు ఇదును గురించిన యావత్తు పరిస్థితిని ప్రభుత్వంవారు సమీక్షిస్తున్నారని కూడా ఆయన అన్నారు

సభవారు ఇంకా ఎట్టి నిర్ణయానికి రాలేదు

## సాంస్కృతిక స్వాతంత్ర్య మహాసభ

బొంబాయి మార్చి 30 "మనుష్యుల్ని బలిమినిపట్టి వెట్టిచాకిరీ చేయించడం కౌన్సెంట్రేషన్ కాంపులలో నిర్బంధించడం యిత్యాది దురాచారాలు సోవియట్ రష్యాలోనే గాక యి కా బహుశా మరెక్కడైనా కూడా ఉంటే ఉండవచ్చు ఈ దురాచారాలు ఎక్కడెక్కడ వుంటే అక్కడక్కడల్లా వికృతరాజ్యసమితి దర్యాప్తులుచేసి అసలు నీతిగతులేమి? వున్న దున్నట్టుగా సత్వరమే సమగ్రంగా కనిపెట్టడానికి పూనుకోవాలి" అటూ భారతీయ సాంస్కృతిక స్వాతంత్ర్య మహాసభ ఈవేళ హెచ్చరిక చేసింది

రష్యాలోని వెట్టిచాకిరీ విధానాన్ని గురించి దర్యాప్తు చెయ్యాలటూ తమధ్యే అరిక సోంఖుక మండలి చేసిన నిర్ణయాన్ని బలపరుస్తూ మహాసభ ఈవిధంగా ఒక తీర్మానం చేసింది "మనుష్యుని శరీరాన్ని శిథిలచేసి ఆత్మను నీచపరచే ఈ దురాచారాన్ని రూపుమాపడానికై ప్రపంచ ప్రజలంతా కదిసి ఆందోళన చెయ్యాలి

మానవత్వి మర్యాదనీ వ్యక్తి గౌరవాన్నీ లెక్కచెయ్యక పోవడం అంటే సాంస్కృతిక స్వాతంత్ర్యాన్ని సమూలంగా నాశనం చెయ్యడం అన్నమాటే" మహాసభ ఆక్షేపించారు

ఆరోజు మొదలుకొని నిరిష్టవ్యక్తి ఎలుపులకు అదనపుచారీ ఆయాఎలుపులు జరిగే కాలాలనుబట్టి (పూర్తి సగం, మూడింట ఒకటి రేటు కాలాలను బట్టి) పూర్తిలోనో సగ లోనో మూడిట ఒకటిలోనో అర్థిసరీ రేటులో కాలు భాగమే ఉంటుందనీ అర్థిరీ పిలుపైనాసరే అత్యవసర ఎలుపైనాసరే కనీసపు రసుమాత్రం మూడు అణాలనీ ఆయన తెలియజేశారు

## బ్రిటిష్ నౌకమీద కాల్పులు

హాంకాంగ్ మార్చి 30 కాలుగురోజుల క్రితం టియె ట్సిన్‌నుంచి హాంకాంగ్ కు ప్రయాణమైపోతున్న బ్రిటిష్‌నౌక మాన్ మీద తూర్పుచైనా కోస్తాపద్ద 20 పంబల వాళ్లు ఎదురై తుపాకికాల్పులు జరిపారు మాన్‌లోని నావికులు పడవలమీద ఎదురు కాల్చారు చివరికి ఆపోటే పట్టం లేకుండానే ఈనౌక అక్కడ్నుంచి తప్పించుకుపోయింది



తెనాలి ప్రెస్‌క్లబ్బు ప్రారంభోత్సవ సందర్భంలో తీయబడినఛాయాచిత్రం

కూర్చున్నవారిలో ఎడమ నుంచి నాలుగవవ్యక్తి అమెరికన్ సమాచార శాఖోద్యోగి గార్డన్ పీ హాగ్బర్గు వీరికి ఎడమప్రక్కన ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘాధ్యక్షుడు ఆవుల గోపాలకృష్ణమూర్తి, కుడివైపున వావిలాల గోపాలకృష్ణయ్యగారలుకలరు

# తెనాలి ప్రెస్ క్లబ్బు ప్రారంభోత్సవం

తెనాలి, మార్చి 29 స్థానిక మునిసిపల్ హాలిలోన్నత పాఠశాలలో నిన్న హాయంకాలం 5 గంటలకు యీ పట్టణ పత్రికారచయితల సంఘ యాజమాన్యమున ప్రెస్ క్లబ్బు ప్రారంభోత్సవము జరిగినది పుర ప్రముఖులు, సారస్వతసేవకులేగాక కృష్ణా గుంటూరు మండలములనుండి పలువురు ప్రారంభోత్సవ సభలో పాల్గొనిరి సభకు గుంటూరు జిల్లాకలెక్టర్ అరుళదాస్‌గారు అధ్యక్షతవహించి హాచిభొట్ల శోభేశ్వరరావుగారి దైవప్రార్థనానంతరం అమెరికన్ సమాచారశాఖాధికారి గార్డన్ పీహాగ్బర్గ్ ప్రారంభించిరి హాగ్బర్గ్ తమ ఉపన్యాసంలో వార్తాసేకరణ వాటి ప్రచురణ విషయం చెబుతూ, యథార్థమైనవార్తలనే ప్రజల కందించవలెనని పత్రికారచయితలు తమపైనున్న బాధ్యతలను గుర్తెరిగి, తమ మాటకుల్లను వినియోగించుకోవలెనని, వీరైనంతవరకూ వాస్తవమైన వార్తలను సేకరించి అందించవలెనని చెప్పిరి గొరంతను కొండంతలుగా యథార్థ విరుద్ధములుగా వార్తలు ప్రచురించరాదనిరి యథార్థవార్తల ప్రచురణకు స్వీయ అభిప్రాయవ్యక్తీకరణను జతపర్చకుండా వాటి వివక్షతను పాటించి విడివిడిగా పత్రికలు ప్రచురించుట ముఖ్యమనిరి

అధ్యక్షులు అరుళ్ దాసుగారు ప్రసంగించుచూ సమాజంలో, పత్రికా రచయితల సాపేక్ష అద్వితీయమైనదని ప్రజాభిప్రాయమును సక్రమమైన మార్గమునందు నులచుటకు, ప్రయత్నించవలెననియూ ఎత్తుగడను మరుగుపరచక తమ విధ్యుక్తమును నెరవేర్చవలయునని చెప్పిరి ఈప్రెస్‌క్లబ్బు వైజ్ఞానిక సంస్థగాను వ్యాయామ కేంద్రముగానుండవలెనని సలహా సెలవిగిరి తెలుగువారి పత్రికా స్వాతంత్ర్యం అను ఫిలిం ప్రదర్శింపబడెను ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితలసంఘ ఉపాధ్యక్షుడు ఆవుల గోపాలకృష్ణమూర్

## గంటల పంచాంగం

విళంబి సం॥ ఫాల్గుణ బహుళము
1951 సం॥ ఏప్రిల్ 1 ఆదివారం
అని దళము సా 6-48 వ్ర తె 4 22 వర్జ్యం
వ 8-56 ల 10-29 వ
బహు ఏకాదశి ఏప్రిల్ 2 సోమవారం
సో॥ ఏకాదశి సా 5-38 ధని తె 4 3 వర్జ్యం
వ 8 19 ల 9-54 వ

# ఆంధ్రపత్రిక

ఒకటేయని యొకరి చిత్త వశమవని
యుత్రియము శత మన బుద్ధి గల్గి శా
స్త్రాదులు పలిపేయుటకిని పలాయనము
కనవధర్మపథకమం కెంగ్ (మహాశతకము)

విళంబి సం॥ ఫాల్గుణ బహు దళము
ఆదివారం

## భద్రతామండలిధోరణి

కాశ్మీర్ సమస్యా పరిష్కారమునకు బ్రిటన్, అమెరికా జాయంటుగ తయారుచేసిన తీర్మానమును భద్రతామండలి ఆమోదించి నంతమాత్రమున ఆ సమస్య పరిష్కారము గాదు, పై పెచ్చు భారత ప్రతినిధి శ్రీ బి యన్ రావు భద్రతా మండలిలో విస్పష్టముగ ప్రకటించినట్లు పరిస్థితులు ఇంకను విషమింపగలవు పరిష్కారమునకు గల యవకాశములన్నియు రద్దగును ఇటీవల జరిగిన వాణిజ్య ఒడంబడిక ఫలితముగ రెండు రాజ్యములమధ్య ఏర్పడిన సామరస్యము ఉభయ ప్రభుత్వములలో కల్గిన పరస్పర సహకార వాంఛ పూర్తిగ నశింపవచ్చును

తీర్మానమునకు అనుకూలముగ వోటుచేసిన 9 మంది తీర్మాన ఫలితములు ఎట్లుండునో గ్రహించినట్లు కన్పింపదు అసలు వీరిలో ఏ ఒక్కరు కాశ్మీరు ఒకసమస్యగ ఎందుకు పరిణమించినదో కూడ తెలుసుకొనినట్లు కన్పింపదు పరిరంపబడిన బ్రిటన్-అమెరికా తీర్మానమును భారతప్రభుత్వము తిరస్కరించునని స్పష్టముచేయుచు శ్రీ బి యన్ రావు తీర్మానమును సమర్థించినవారి ప్రసంగములు యథార్థ విషయములకు ఎంత విరుద్ధముగ నున్నవో వివరించిరి. భారత సమాఖ్యలో కాశ్మీర్ సంస్థాన చేరిక చట్ట విరుద్ధమని వాదించిన బ్రిటిష్ ప్రతినిధి కాశ్మీరు ప్రభుత్వము సంకల్పించిన రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమమును విరమింపచేయవలసినదని తిరిగి భారత ప్రభుత్వమును అభ్యర్థించెను ఈ రెండు ఎంత అసంబద్ధముగ నున్నవో శ్రీ బి యన్ రావు భద్రతా మండలి సమావేశము నందు వివరించియుండెను అతడు పూర్వమే భారతప్రధానమంత్రి ఒక పత్రికా ప్రకటన చేయుచు భద్రతా మండలిలోని బ్రిటము ప్రతినిధి వాదము ఎంత నిర్హేతుకముగ నున్నదో తెలిపిరి

అయినను భద్రతా మండలి సభ్యులు తెలియని విషయములను తెలుసుకొనుటకు గాని, తెలుసుకొనిన విషయముల సత్యాసత్యములను గ్రహించుటకుగాని ప్రయత్నింపగల స్థితిలో లేరు వీరిలోఏఒక్కరూ నేడు కాశ్మీరులో పరిస్థితులు ఎట్లున్నవో ఎరుగరు లోగడ సమితి సామరస్యసంఘము, సమితి మధ్యవర్తి పరిస్థితులను స్వయముగ మూచి తయారుచేసిన నివేదికల నైన వీరు పరిశీలించి విషయములను తెలుసుకొని యుండవచ్చును ఇరిష్కర్త నియోగాంశమునకు అంగీకరించుట అసంభవమని భారతప్రభుత్వము సమితి మధ్యవర్తి సంఘమునకు, మధ్యవర్తికికూడ స్పష్టముచేసియుండెను తిరిగి బ్రిటన్-అమెరికా జాయంటు తీర్మానము సందర్భమున భద్రతామండలికి తెలియుచేసెను

లోగడ సమితి మధ్యవర్తి సంఘము, సర్ ఓవెన్ డిక్సన్ ప్రయత్నముల వలన పరిష్కారమై, ఉభయప్రభుత్వములు అంగీకరించియుండినట్టి విషయములను తిరిగి పరిష్కర్తకు నివేదించవలెనను వాదమునే భారతప్రభుత్వము ముందటి నుండి ఖండించుచూవచ్చెను ఇప్పటికైనను పైనికోవనంహారణ విషయమున 1948 ఆగస్టులో సమితి మధ్యవర్తి సంఘము చేసిన తీర్మానమును అంగీకరించి భద్రతామండలి నియమించు మధ్యవర్తి ఆ తీర్మానమునకు లోబడి వ్యవహరించిన భారత దేశము బ్రిటన్, అమెరికా తీర్మానమును అంగీకరించి యుండవచ్చును

భద్రతామండలిలోని అధిక సంఖ్యాకులు కేవలము పాకిస్తాన్‌ను తృప్తిపరచి సోవియట్ ప్రతికూల వర్గమునందు చేర్చవలెనను ఉద్దేశ్యముతో పాకిస్తాన్ ప్రభుత్వమునకు అనుకూలముగ నుండువిధమున తీర్మానమును సవరించెను ఈ మార్పును గమనించియే పార్లమెంటుసభ్యులు భారతప్రభుత్వము 'కాశ్మీర్ ఫిర్యాదు'ను భద్రతామండలినుండి ఉపసంహరించవలెనని సూచించిరి అది ఎట్లు సాధ్యమని భారత ప్రధాన మంత్రి ప్రశ్నించెను నేడు భారత ప్రభుత్వము పార్లమెంట్ సభ్యుల సూచన ప్రకారము పాకిస్తాన్ పై చేసిన ఫిర్యాదును ఉపసంహరించుకొనిన, పాకిస్తాన్ ఇండియా ఫిర్యాదు నిరాధారమైనదని, అది ఋజువు కాలేదని ప్రచారము చేయవచ్చును సమితిలో సత్యమునుగాక ఇట్టి ప్రచారమునె విశ్వసించువారు ఎక్కువగ నున్నట్లు కన్పించుచున్నది భారత ప్రభుత్వము పర్యవసానమును లెక్కచేయక ఫిర్యాదును ఉపసంహరించుకొన్నను పాకిస్తాన్ తిరిగి భారత దేశముపై ఫిర్యాదు చేయవచ్చును లేదా భద్రతామండలి హైద్రాబాద్ విషయమును ఇప్పటికి ఎజండాలోనే ఉంచినట్లు కాశ్మీరు సమస్యనూ చర్చనీయాంశముల జాబితాలో ఉంచి ఇట్టి తీర్మానములను చేయుచుండవచ్చును ఆ తీర్మానములను అలక్ష్యము చేయుటే భారత దేశము చేయుకల్గినదని భారత దేశమిట్లు చేసిన హైద్రాబాద్, జునాఘడ్ సమస్యలను తిరిగి చర్చింపవలసి రావచ్చునని బ్రిటిష్ ప్రతినిధి వరోక్షముగ ఒక హెచ్చరిక చేసెను భారత ప్రభుత్వము ఇట్టి హెచ్చరికలకు భయపడి కాశ్మీరుపై రాజీకి సిద్ధపడునని వీరుగాని, భద్రతా మండలిలోని ఇతర సభ్యులుగాని భావించిన వారందరు పొరపడు చుండిరనె చెప్పవలెను కాశ్మీరువిషయమున రాజీ సంప్రతింపులకు అవకాశము లేదని,ఇదివరకు అంగీకరించిన వాటిని మించి ఇపుడు క్రొత్తగా అంగీకరించునది ఏమియు లేదని భారతప్రభుత్వము ఇదివరకే స్పష్టముచేసెను ఇంతవరకు కాశ్మీర్ విషయమై భారతప్రజాసీమము విశేష సక్తిని కన్పరచియుండక పోవచ్చును కాని బ్రిటన్ అమెరికా జాయంటుతీర్మానము ఫలితముగ ప్రజలు ఉద్రిక్తులై పాకిస్తాన్ పై కఠినచర్యలు జరుపమని ఆందోళన చేయగలరు. అందువలన పరిస్థితులు పూర్తిగ విషమించును

## రైలు టిక్కెట్లుఇచ్చే ఎలెక్ట్రిక్ యంత్రం

బొంబాయిలో క్రొత్త ఏర్పాట్లు

బొంబాయి, మార్చి 31 ఒక్కొక్క ఎలెక్ట్రిక్ యంత్రములోనుంచి అరకమున రైలు టిక్కెట్లను లేదీతోసహా ముద్రించి యివ్వవచ్చును రైలు టిక్కెట్లు యిచ్చే ఆఫీసులో సమస్తా ఆయ త్రలోని నుండిని కోక్కి తేచాలు ఒకే పర్యాయంగా మూడు రకాల టిక్కెట్లుకూడా ఆ యంత్రలో నుంచి బయటికి వస్తాయి ఒక్కొక్క రకం టిక్కెటుమీద ఒక్కొక్క రైలుచార్జీరేటు ముద్రింపబడి యుండును ఇటువంటి రైలు టిక్కెట్ల ఎలెక్ట్రిక్ యంత్రము బొంబాయిలోని విక్టోరియా టర్మినస్ స్టేషనులో లేదటి నుంచి టిక్కెట్లు యిచ్చును పరిసర ప్రాంతాలు రైలు స్టేషనవద్దర్ స్టేషనులలో తక్కిరలో యీ యంత్రములు ఏర్పాటు చేయబడును ఇండియాలో సేల అడుగునపోయే రైలు మార్గమునకు యిటువంటి ఎలెక్ట్రిక్ టిక్కెట్ల యంత్రాలు కలవు.

## ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో రాయలసీమ కళాశాలలు

అనుబంధం చేయుటకు రాయలసీమ ప్రముఖుల సమాలోచనలు

చెన్నపట్నం, మార్చి 31 మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షులు ఆర్ బి రామకృష్ణంరాజుగారి అధ్యక్షతను కాంగ్రెసు పార్టీ కార్యాలయములో ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో రాయలసీమ కళాశాలల చేర్పు సమస్యను చర్చించుటకు రాయలసీమ ప్రముఖులొక్క జరిగెను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు వి ఎస్ ఆర్ కృష్ణారావు విద్యాశాఖ డైరెక్టరు డి సదాశివ రెడ్డిగారలు హాజరైరి

కర్నూలు సుబ్బారావుగారు ఒకతీర్మానము ముసాయిదాను సభ్యుల ఎదుటవుంచిరి మదరాసు ప్రభుత్వంవారు నియమించిన డా॥ సి ఆర్ రెడ్డి కమిటీ సిఫార్సులకు లోబడి రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో చేర్చుకోవలెననియు, ఆంధ్ర రాష్ట్రము నిర్మాణము అనువరకు ప్రస్తుతము మదరాసు విశ్వకళాపరిషత్తులో రాయలసీమ వాసులకు ఉండే సౌకర్యములను అట్లనే కొనసాగించుచుండవలెననియు తీర్మాన శాస్త్రమై ఉన్నది కడప కోటిరెడ్డి ఎన్ రంగారెడ్డి గోపవరం వెంకటరెడ్డి, నివర్తి వెంకట సుబ్బయ్య ఎస్ నాగప్ప బి అనంతాచారి ఆర్ శ్రీనివాసరాంగారెడ్డి నూరా రామిరెడ్డి గారలు చర్చలలో పాల్గొనిరి

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము అయ్యేలోపల ఇప్పుడు రాయలసీమ కళాశాలల ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో ఏల చేర్చవలెనని ఒకరు ఒక మీమాంసను లేవదీసినారనియు దానికి సమాధానముగా పెళ్లి అయితేగాని పిచ్చి కుదరదు పిచ్చి కుదిరితేగాని పెళ్లిగాదు అన్న సామెతగా ఈ సమస్య పరిణమించినదనియు ఈ చిక్కును ఎప్పుడో అప్పుడు పాపాంచి పరిష్కరించుట ఉత్తమ మనియు వారికి సమాధానము మరొకరు తెలిపినటులు తెలియుచున్నది

మద్రాసు విశ్వకళాపరిషత్తులో ఉన్నందువల్ల రాయలసీమవాసులకు ఇంతవరకు జరిగిన దేమియూ కనిపించలే దనియు, ఎన్నడో ఆంధ్ర విశ్వకళాపరిషత్తున చేరిఉండిన ఇప్పటికి ఎన్నో సాంకేతిక ప్రత్యేక విద్యా కళాశాలలు వచ్చి ఉండెడివనియు, మరి కొన్నాళ్లు కళ్లు మూసుకొని మద్రాసు విశ్వకళాపరిషత్తులో ఉన్న దుస్థితి రాయలసీమ వాసులు జాగ్రత్తకొనవలసివుంది లేదనియు కొందరు తెలిపినారట! తిరుపతిలో విశ్వకళాపరిషత్తును పెట్టుట మంచిదనియూడా ఒకరు సూచించిరి

సమాలోచనలు సమాప్తమగా సందువను ఇంకా కొందరు ప్రముఖుల అభిప్రాయముల సేకరించుటకును ఏప్రిల్ నాల్గవ తేదీకి సమావేశము వాయిదాబడెను సమావేశకర్తగా భావాదు శ్రీ ఆర్ బి రామకృష్ణంరాజుగారిని నియమించుటకు తీర్మానించిరి

## నేతాజీ అస్థికలకై అన్వేషణ

పార్లమెంటులో కేస్కార్ వివరణ

ఢిల్లీ, మార్చి 31; నేతాజీకు భౌతికుడ్రత్తి బోసుయొక్క చితాభస్మము లేక అస్థికలు జపానులో ఒక ఆలయమందు ఉన్నవని ఒక వార్త తెలిసినందున ఆ విషయమై దరియాప్తు చేయుటకు జపానులో టోకియో నగరమందున్న భారతప్రభుత్వ ప్రతినిధిని కోరదమైనది ఈ సందర్భములో మేజరు జనరలు కె కె కాస్లేగారి వద్దనుంచి ఒక జవాబు యీ విషయమై ఇండియా గవర్నమెంటుకు చేరింది ఆ విషయమై యింకా వివరములను తెలిసికొనుటకై కాస్లేగారితో ఇండియా గవర్నమెంటు ఇంకా ఉత్తర ప్రత్యుత్తరములను జరుపుచున్నది నేతాజీ జీవించలేదని స్థిరసిద్ధాంతముగా చెప్పుటకు ఇండియా గవర్నమెంటుకు తగిన సాక్ష్యాధారములు లేవుగాని, దూరప్రాచ్య రాజ్యాలలో ఏర్పడియున్న దృఢమ్మకము నేతాజీ జీవించలేదనియే అని నేడు ఇండియా పార్లమెంటులో హెచ్ వి కామతు గారడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇండియా ప్రభుత్వ విదేశాంగ సహాయ మంత్రియగు డా॥ బి వి కేస్కారుగారు చెప్పిరి

## ఏప్రిల్ 6 న డా॥ రాజేంద్ర ప్రసాద్ రాక

నగరంలో మూడు రోజుల కార్యక్రమం

మద్రాసు, మార్చి 31 భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ గారు ఏప్రిల్ 6 వ యివ్వటికి వచ్చెదరు

6వ తేదీ సాయంకాలము బాలమందిర మను సందర్శించెదరు రిప్పన్ భవనమువద్ద పౌరసన్మానము గైకొనెదరు

7వ తేదీ — ఉదయం ఇంటర్వ్యూలు 11-30 గం లకు సెంట్ జేమీహాలులో వాణిజ్య మండలి సన్మానము గైకొనెదరు సాయంత్రం రాజాజీ హాలులో సెప్రూ చిత్రపటమును ఆవిష్కరించెదరు తిరుక్కుగైల్ పరిశోధన సంస్థకు ప్రారంభోత్సవం చేసెదరు

8వ సమాజమును దర్శించెదరు 9వ తేదీ ఉదయం మైలాపూర్ సంస్కృతి కళాశాలలో గైకావర బుల్ బి యస్ శాస్త్రిగారి చిత్రపటమును ఆవిష్కరించెదరు ముస్లిం విద్యా సంఘమును దర్శించెదరు

సాయంకాలము ప్రభుత్వ భవనంలో మంత్రులను కలుసుకొనెదరు గవర్నర్ గారి పత్నిని కలుసుకొనెదరు 9వ తేదీ ఉదయం మైసూర్‌కు బయలుదేరి వెళ్లెదరు.

## హైద్రాబాద్ మాజీ మంత్రులపై కేసు

నేరముల వివరిస్తూ అడ్వొకేట్ జనరల్ ప్రకటన

సికింద్రాబాద్ మార్చి 31 హైదరాబాద్ మంత్రుల కేసులను విచారించే ప్రత్యేక న్యాయమూర్తులు, యీరుదయం తిరుమల ఘర్ లో సమావేశమైనపుడు అడ్వొకేట్ జనరల్ రాజ అయ్యర్ నిందితులపై తాము రుజువుచేయదలచిన కేసుల సంఖ్య వివరాలను తెలియ జేసిరి

61 ఖూనీ నేరములు, 78 బందిపోటు నేరములు, 30, గృహదహన నేరములు 88 చిల్లర నేరములు, ఋజువుచేయ దలచితిమనీ అయితే యిదే కట్టకడపటి జాబితాకాదని, యింకాకొత్త నేరము లేవైనా తెలిసినట్లయితే వాటిని గూడా జాబితాలో చేర్చెదమని అడ్వొకేట్ జనరల్ చెప్పిరి

నిందితులు, కాళింగరావ్ అబ్దుల్ రావూఫ్ గారలు, తమపై ఎన్ని నేరములు మోపబడినదీ, ఖచ్చితంగా చెప్పవలసినదనీ అలా చెప్పినట్లయితే, తమ డిఫెన్సుకు ప్రయత్నము చేసుకొనుటకు వీలుండునని చెప్పిరి చార్జిషీటుపెట్టి యిప్పటికి సంవత్సరమైనదనుపై ఎన్ని నేరములు మోపబడినదీ ప్రాసిక్యూషన్‌వారు యింతవరకూ విరుపంగా చెప్పలేదనిరి

ప్రత్యేక న్యాయమూర్తి కుమారయ్య నిందితుల ఆక్షేపణకు అంగీకరించుచూ, ప్రాసిక్యూషన్ వారు తమ జాబితాలో పేర్కొన్న నేరములుతప్ప, కొత్త నేరములను తేగూడదేని చెప్పిరి ప్రాసిక్యూషన్ పాత్రులలో ఎంతమంది అరెస్టు చేయబడి కడపటి విడుదల చేయబడినదీ, హోం డిపార్టుమెంటు ఉద్యోగినిచ్చి సాక్ష్య మివ్వవలెనని కోరిన రక్షణ చేసిన సూచనగూడి న్యాయమూర్తి అంగీకరించెను అప్రస్తుతకారణంగా జామీనుమీద విడుదలయైన నవాబ్ దీకయార్ జాంగ్ (పంపాన పోలీసుమాజీ డైరెక్టర్ జనరల్)ను, ఏప్రిల్ 9 న కోర్టులో హాజరు పెట్టవలెనని, న్యాయమూర్తులు ఉత్తర్వు చేసిరి

### తిరుపతిలో 2 దుక్కుల వర్షం

తిరుపతి మార్చి 30 చాలా సంవత్సరాలుగా లేకలేక, నిన్న ఆకస్మికంగా తిరుపతిలో 2 దుక్కుల వాన కురిసింది గడిచిన 15 రోజులలోగా ఎండ తీవ్రంగా ఉండుటచేత, యీ వర్షం చాలా ఆహ్లాద కరంగా ఉన్నది ఈవర్షంలోపశువులకుగడ్డిపట్టవచ్చు

మే 18 వ తిరుమలలో అరికుడి రామానుజం అయ్యంగారి 61 వ జన్మదినోత్సవము జరుపుటకుగాను, శ్రీ వెంకటస్వామియాయుడు (అధ్యక్షుడు) సి అన్నారావు వి నారాయణస్వామిరాజు, పి రాధాపతి (ఉపాధ్యక్షులు) వి వి రామానుజం కె వి మునిస్వామిపెట్టి (కార్యదర్శులు) గారలతో ఒక కమిటీయేర్పాటుచేయుటకు నిశ్చయమైనది

## పరిష్కర్త నియామకం ఖాయమే

(1 వ పేజీ తరువాయి)

పులు జరపటానికి ఇండియాకు అభ్యంతరం లేదనీ భారత ప్రతినిధి నిన్నటి సమావేశంలో స్పష్టపరిచారు

బ్రిటిష్ ప్రతినిధి గ్లాడ్విన్‌జబ్ మాట్లాడుతూ "1948 ఆగస్టు తీర్మానంలో మండలి కొన్ని అంశాలను మాచిన్తూ యుద్ధ విరమణ ఒప్పందంకోసం వాటిని ఉభయ పక్షాలూ ఆమోదించాలని సమితి కమిషన్ ఉభయ పక్షాలతోనూ సంప్రదించి ఒప్పందపు వివరాలను నిర్ణయించాలనీ నిర్దేశిస్తున్నది యుద్ధ విరమణ ఒప్పందం ఇంకా కుదరలేదు కనుక ఉభయ పక్షాలనూ సంప్రదించవలసిన అవసరం ఇంకా ఉన్నది పాకిస్తాన్ ను ఎంతవరకు సంప్రదించాలి, 1948 1949 తీర్మానాలవల్ల ఏయే అంశాలు నిర్ణయమయినవి అనే అంశాలను నిర్ధారణ చేసే దుకు పరిష్కర్తృత్వం అవసరం" అని అన్నారు

వోటి ను జరిగినతరవాత సమావేశం పోను వారానికి వాయిదాపడ్డది

## ఇండియా వైఖరి

బి ఎన్ రావ్ వ్యాఖ్య

లేక్‌సక్సెస్ మార్చి 30 "నేడు భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించి సమితి కాశ్మీర్‌కి ఒక ప్రతినిధిని పంపితే భారతప్రభుత్వం ఏవిధంగా వ్యవహరిస్తుందో నేను చెప్పలేను అది కేవలం భారత ప్రభుత్వమే నిర్ణయించవలసిన అంశం" అని భారతప్రతినిధి శ్రీ బెనెగల్ నరసింగరావ్ నేడు విలేఖరులతో మాట్లాడుతూ పల్లడించారు

పాకిస్తానికి మండలి తీర్మానం పరిష్కర్తృత్వానికి అవకాశం ఇవ్వటంవల్ల పరిస్థితిని మరింత క్లిష్టపరిచిందని ఆయన అన్నారు

"ఉభయ పక్షాలూ సంప్రదింపుల ద్వారా పరిష్కారం చేసుకోవలసినదని సమితి ఆదేశించటం మంచిదని యుగోస్లావ్ ప్రతినిధి డా॥ రెబెర్ చేసిన సూచనను మండలి ఆమోదిస్తే బాగుండేది స్వయంగా చేసేదానికి బదులుంపులవల్ల చేసేదానికి చాలా లేదా ఉంటుంది

సమితి కొత్తప్రతినిధి ఎవరో ఇంకా మాకు తెలియదు బ్రెజిల్ ప్రతినిధి త్యూనిజ్ బి నియమి చవచ్చునని ప్రతికలలో మాత్ర ప్రకటి చబడెది ఎవరిపేరయినా సూచించవచ్చని మమ్మల్ని అడిగలేదు

నేను మళ్లీ కాశ్మీర్ విషయమై మాట్లాడేదీ లేదనీ, పోమవారంనాడు జరిగిన చేసే ప్రసంగమీద ఆధారపడి ఉంటుంది మామూలుగా అయితే కేవలమయమై పోతే చెప్పేదేమీలేదు" అని అయన అన్నారు.

పాక్ ప్రతినిధి జఫ్రుల్లా బిలేఖరులతో మాట్లాడుతూ తూలిధంగా అన్నారు

"మేము తీర్మానాన్ని సమర్థిస్తున్నాము అయితే ఇండియా తీర్థగణిని పూర్తిగా మార్చుకుంటేతప్ప సమితి ప్రతినిధి ప్రయత్నాలు సఫలంకావు"

## దేశం అసాధారణ స్థితిలో ఉన్నది

(1-వ పేజీ తరువాయి)

కృషి చేసి మీకు పుష్కలంగా తుండి అందుచేత పూర్వం ఏ విధానాలను అవలంబిస్తూ వచ్చారో ఇప్పుడూ వాటినే అవలంబిస్తూ కూచోడం తెలివిగలతనం కిందికి రాదు పూర్వకాల పరిస్థితులల్లో ఆ పూర్వవిధానాలు ఒకవేళలాభదాయకంకాకపోయినా వాటివల్ల కొంప మునిగిపోయేటంత ప్రమాదం ఏమీ రాలేదు, కాని యిప్పు డలాకాదు; ఆ పూర్వ విధానాలనే యిప్పుడూ అవలంబించామా ఆర్థికంగా రాజకీయంగా ఘోరమైన విపర్యాసాలు సంభవించి సమాజవ్యవస్థ యథాయథ కైపోయే ప్రమాదం వుంది

ఈ విషయాలన్నీ మీరు గ్రహించలేరని కాదు, కాని జీవితంఅంతా ప్రజా సామాన్యంతో కలిసి తిరిగి వారి మనస్తత్వాన్ని కరతలామలకం చేసుకున్న నాబోటివాడికి ఈ విషయాలు తెలిసినట్లుగా యితరులకు తెలియటం సాధ్యం కేదు అనుసరించే ఆర్థిక రాజకీయ విధానాలు అన్నీ ఒప్పే అని కేవలం వాదించటం లేదు

ఫెడరేషన్ అధ్యక్షుడు స్వాగతోపన్యాసంలో తేవదీసిన ప్రశ్నల గురించి ప్రస్తావిస్తూ ఈ అంశా అన్నిటికీ వరవధారీగా సమాధానం ఇవ్వడానికి కిది సమయమాకాదు యిస్తానని మీరు ఉపేక్షించివుండరు కాని వీటి అన్నిటినీ ఒక విశాలమైన దృక్పథంలో మనం పరిశీలించాలి మన ప్రాంతపరిక సామాజిక లక్ష్యాలేమిటో మన అంతిమమైన ఉద్దేశా లేమిటో మనకు మనం స్పష్టగా నిర్వచించుకోవడం అవసర గడచిన రెండు మూడేళ్లుగా మన గమ్యం ఏదో తెలియకుండా అడ్డగోలుగా నడుచుకుంటూ వచ్చామని ఒప్పుకోకతప్పదు ఈవాడు మనం యెదుర్కొంటూన్న సమస్యలలో అనేకం ఒక వేళ దీనివల్ల నేకూడా ఉత్పన్నమైతే అయి వుండవచ్చు దేశ పరిస్థితులు క్షణక్షణానికీ మారిపోతున్నయి, ఈ మార్పుతో మనం యెప్పటి కప్పుడు కలుసుకుంటూ వు దాలి, యీ పరిస్థితుల్లో ఏది కర్తవ్యం అనే విషయమై అభిప్రాయభేదాలు వున్నాయి ఈ అభిప్రాయ భేదాలు మన ఒక్కరికే కాలేదు, అన్ని దేశాల సంగతీ యిలాగే వు ది

అసలు విషయం ఏమంటే భారతదేశంలో నేమి మరే యితర దేశంలో నేమి కొత్త కొత్త సామాజిక శక్తులు తలఎత్తుతున్నాయో శాస్త్ర పరిశోధనలవల్ల వైజ్ఞానికాభివృద్ధివల్ల రాజకీయ సాంఘిక ఆర్థిక విషయాలలో ఈక్షణం వున్న దృక్పథం మరుక్షణానికి మారిపోతోంది ఈ ఎందిగరి ఈ అనిశ్చితిత్వం ఈ నూతన సామాజిక శక్తుల ప్రాదు ర్భావ ఇవన్నీ కలిసి జాతీయంగాను అంతర్జాతీయంగాను సంఘర్షణలకు దారితీస్తున్నాయి

ఒక ఆర్థిక విషయంలోగాని ఒక రాజకీయ విషయంలోగాని అనుసరణీయమైన మార్గం ఏమిటికి అని ప్రశ్నలు వచ్చినప్పుడు భేదాభిప్రాయాలు అనటం ఎల్లా సహజమా ఆ భేదాభిప్రాయాలలో ఇరువైపుల నూ కూడా ఎంతో కొంత సామంజస్యం సత్యం వుండడం అలా సహజం కాబట్టి ఎవరికివారు తమ సిద్ధాంతమే రైటు అని కూచోకుండా, శాస్త్రీయ పరిస్థితులు గ్రహించి ఆ పరిస్థితుల్లో ఎల్లా చేస్తే కానుంటుందో ఆలోచించాలి, ఆ ప్రకారం చెయ్యాలి ఆ తేగాని సిద్ధాంతాలతో ముడిపెట్టుకుంటూ కూచోకూడదు

ఇండియాలోను యితరత్రాను ఈ సిద్ధాంతాలనే దృష్టిలో పెట్టుకొని ఆర్థిక విధానాలను నిర్ణయించడం జరుగుతోంది ఏదో ఒకసిద్ధాంతాన్ని మనస్సులో పెట్టుకొని ఆ దృష్టితోనే ప్రతిసమ్యనీ పరిశీలించడం జరుగుతోంది,ఈపద్ధతి పూర్తిగామారిపోవాలి వాస్తవిక విషయాలను కూడా దృష్టిలో పెట్టుకొంటేనే గాని వాస్తవికమైన పరిష్కార మార్గాలు దొరకవు ఇలాటి వాస్తవిక దృక్పథం ప్రపంచానికి ఎప్పటికన్నా యిప్పుడు మిక్కిలి అవసరం

మన వస్తూత్పత్తిని పెంచాలనీ జాతీయోత్పత్తిని అభివృద్ధి చెయ్యాలనీ, జీవితప్రమాణాలని పెంచవలెననీ నేనూ అంగీకరిస్తాను మీరు అంగీకరిస్తారు, ఈ విషయంలో అభిప్రాయభేదం లేదు కాని ఈ లక్ష్యాన్ని సాధించడం ఎలా అన్నదగ్గరే అభిప్రాయభేదాలు వస్తున్నాయి, ప్రభుత్వం తన ఆర్థిక రాజకీయ విధానాలను మార్చివేస్తే చాలు ఈ లక్ష్యం సిద్ధిస్తుందనుకుంటే మార్గం చాలా పొరపాటు ప్రభుత్వవిధానాలకు అసలే ప్రాధాన్యం లేదని నేను అనను కాని అలా కుంటే ప్రధానమైనది వేరొకటి వుందని మాత్రం నేను అంటాను ప్రభుత్వం ఏ విధానాన్ని అవలంబించినా అది కొందరు మనుష్యుల కోసం ఉద్దేశించబడినదే కాబట్టి ఆ మనుష్యుల జీవితంలో ఏవిలువలను అయితే మిక్కిలిగా ప్రేమిస్తున్నారో ఆ విలువలను అడివిర్లక్ష్యం చెయ్యకూడదు నా ఉద్దేశ్యం లో యిదేఅన్నిటికంటె ప్రధానమైన విషయం ఇదే అవలంబించవలసిన దృక్పథం అభివృద్ధి పథ కాలను రించి సాంఘిక అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ "మనం ఈ పథకాలు యీ అభివృద్ధిఅంతా ఎవరికోసం ఉద్దేశిస్తున్నామో ఆ మనుష్యుల యొక్క మానవత్వాన్నే మనంనీచపరిస్తే ఇక యీ పథకాలవల్ల ప్రయోజనంయేమిటి? ఐశ్వర్యంకోసం పొట్టకోసం యంత్రాలంటూ పెట్టి జాతిని అభివృద్ధి చేయకూడదనేదే కాని దానికి ఒకపరిమితిఉంది యంత్రాలద్వారాకేవలం వస్తూత్పత్తి మరో విధంగా జరగడానికి వీల్లేదనడం అర్థంలేని మాట యంత్రపరిశ్రమలు కూడవుణ్ణికూడా యంత్రప్రాయంగా తయారు చేసెయ్యకూడదు ఈ సమస్యనుగూర్చి ఆలోచిస్తున్నప్పుడు ఈ ప్రాతిపదిక విషయాన్ని మనం విస్మరించకూడదు వ్యష్టిగా చూసినా సమష్టిగా చూసినా అగుణికులమైన మనం మానవ జీవిత లోని విలువలను పరిగా గ్రహించవట్టు కలవడుతుంది సాంకేతికంగా వైజ్ఞానికంగా ప్రపంచం చాలా పురోభివృద్ధి చెందింది కాని ఆ పురోగమనం మా వలేజీవితంలోని పరమార్థాలను విస్మరిస్తే ప్రయోజనానికే మూలకు ఉపకరించింది ఇదే ప్రధానమైన వాదవివాదస్తున్న సమస్యలన్నిటికీ మూలకారణం అని నా అభిప్రాయం

## జీపుకార్ల కొనుగోలు రభస పై విచారణ

అనంతశయనం అయ్యంగారి అధ్యక్షత

న్యూఢిల్లీ మార్చి 30 జీపుకార్లు, ఆయుధాలు మందుగుండు సామాను ఉప్పుకాకులు కొనడం విషయంలో అవకతవకలు జరిగినట్లు చేసిన ఆరోపణలను గూర్చి పరిశీలించడానికి శ్రీ అనంత శయనం అయ్యంగారి అధ్యక్షతను ఒక కమిటీ ఏర్పాటు చేయబడినట్లు తెలుస్తున్నది

అదీకాక ఈ విషయాన్ని పార్లమెంటు సభ్యులు లేడొక సభ జరిపారు దీనికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎక్కువగా హాజరైనారు శ్రీ కృష్ణమాచారి రక్షణశాఖ కార్యదర్శి శ్రీ హెచ్ ఎం పాటిల్ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ కె ఆర్ కే మీనన్‌గారు ఈ సభకు వచ్చారు పై విషయాలను గూర్చి జరిగిన నేరాలను వీరు వివరించడమే కాక సభ్యులు వేసిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు గూడ ఇచ్చినట్లు తెలుస్తున్నది

భారత ప్రధాని నెహ్రూగూడా ఈ సభకు హాజరై పై ఆరోపణల విషయమై కొంత ప్రసంగించినట్లు గూడా తెలియవచ్చింది

ఆ మీదట సభ్యులు ఈ వ్యవహారంలో అక్రమం ఏమీ జరక్కపోయినా, కొన్ని అవకతవకలు జరిగాయి గనుక, ఒక కమిటిని నియమించి పరిశీలించడం అవసరమని భావించినట్లు తెలుస్తున్నది

## నంద్యాలలో అగ్నిప్రమాదం

రు 60 వేల ఆస్తి నష్టం

నంద్యాల, మార్చి 30 ఇవాటి మూలపాగరం ప్రాంతములో నిన్న మధ్యాహ్నము ప్రమాదవశాత్తు పొగలకు నిప్పంటుకొన్నది 42 పాకలు 8 మిద్దెలు, 45 గడ్డివాములు తగులబడినవి ఆస్తినష్టము దాదాపు 60,000/-లపైగా వుండునని అంచనావేసిరి నంద్యాల, కర్నూలు పెరుపేటేసుల నీళ్ళబండి కృషిచేసి అగ్నిని యితర త్రా వ్యాపించకుండా ఆర్పివేసిరి (స్వ వి)

### జగ్గయ్యపేటలో పంచదార కొరత

జగ్గయ్యపేట మార్చి 29 స్థానిక కోఆపరేటివ్ స్టోర్సువారు సుమారు 20 రోజులుగా పంచదార అమ్ముటలేదు పంచదార నిల్వ ఉన్నట్లు తెలియచున్నది కాని అమ్ముటకు తమకంకా ఉత్తర్వులు రాలేదని వారు జవాబు చెప్పుచున్నారు పంచదార దొరకక ప్రజలు రోగులు పసిపిల్లలు చాలా యిబ్బంది పడుచున్నారు (స్వ వి)

### గడ్డివామి తగులబెట్టుట

తెనాలి, మార్చి 29 ఈ తాలూకా గోవాడ గ్రామంలో నిన్నటిదినం రాత్రి స్థానిక రైతుప్రముఖులు శ్రీ ఆలపాటి మూర్తి నారాయణగారి తోటలో 12 యకరములలోని గడ్డివామిని ఎవరో తగులపెట్టిరి సుమారు 1000 రూపాయలు నష్టము కలిగినట్లు తెలియచున్నది (స్వ వి)

## ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ పనివారిసమ్మె

ట్రాన్సుపోర్టు సర్వీసు విషయంలో సమ్మెదారుల కొత్త కోరిక

అబడాన్ (పర్షియా), మార్చి 30 ఆంగ్లో ఇరానియన్ నూనెసంస్థ తన కొత్తగా మరొక కొత్త సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది నూనె పరిశ్రమను జాతీయం చే

## దక్షిణాఫ్రికాలో జాతి ప్రాంతాలచట్టం అమలు

### సమితికి అవమానకరమని భారతీయకాంగ్రెసు విమర్శ

కేప్‌టౌన్ మార్చి 30 దక్షిణాఫ్రికా దేశాన్ని వివిధ జాతులవారు నివసించే ప్రత్యేక ప్రాంతాలుగా విభజించే జాతి ప్రాంతాల చట్టం ఈరోజున అమలులోనికి వచ్చింది

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానానికి ఈచట్టం పట్టుగొమ్మ వంటిదని ప్రధానమంత్రి డాక్టర్ డానియేల్ మలాన్ లోగడ వర్ణించారు ఇది క్రిందటి ఏడాది జూలై 7 వ తేదీని చట్టమైనది ఈచట్టాన్ననుసరించి ఏజాతికి చెందిన వారైనా జాతికి ప్రత్యేకించిన ప్రాంతాలలో తప్ప తమ్మా ప్రాంతాలలో నివసించుటకు ఎట్టి ఆస్తులు కలిగి ఉండరాదు వ్యాపారం చేయకూడదు

ఆయా ప్రత్యేక జాతి ప్రాంతాలను తిరిగి జాతీయవాసులలో విభిన్న జాతులవారు నివసించే ఉపప్రాంతాలుగా విభజించడమూతుంది

జాతిప్రాంతాల చట్టం అంతటినీ అమలు పరుస్తూ ఈరోజున దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఒక అసాధారణ గెజెట్ విడుదలచేసింది

భూమి కొలత సలహాసంఘ సాధనకు అవకాశం కల్పించే చట్టంలోని మొదటి భాగం క్రిందటి ఏడాది అమలులోనికి వచ్చింది

ఈరోజున ప్రకటన ననుసరించి ఈచట్టంలోని రెండవభాగం మరి రెండు సంవత్సరాల వరకు కేప్ రాష్ట్రానికి వర్తించదు ఇది వెంటనే నేటాల్, ట్రాన్స్‌వాల్ రాష్ట్రాలలో అమలులోనికి వస్తుంది

జాతిప్రాంతాల చట్టం ఆరెంజ్ ఫ్రీస్టేట్‌కు వర్తించదు

### దక్షిణాఫ్రికా భారత కాంగ్రెసు ఖండన

జోహానస్‌బర్గు, మార్చి 30 జాతిప్రాంతాల చట్టాన్ని అమలులోనికి తేవడం ఐక్యరాజ్య సమితిని అవమాన పరచడమే అని దక్షిణాఫ్రికా భారతీకాంగ్రెసు నేటిరాత్రి ప్రకటించింది.

ఈచట్టాన్ని అమలులోనికి తీసుకొనిరావద్దని సూచిస్తూ ఐక్యరాజ్య సమితి లోగడ ఒక తీర్మానం చేసింది

## బ్రిటిష్ సరఫరా శాఖ అంచనాల ప్రకటన

### యుద్ధ పరికరాల నిర్మాణానికి 52 50 లక్షల పౌన్లు ఖర్చు

లండన్ మార్చి 30: బ్రిటిష్‌ప్రభుత్వి సరఫరాశాఖ ఈరోజున ప్రకటించిన అంచనాల సమరించి వచ్చే ఏడాది శతఘ్నులు, విమానాలు, తదితర యుద్ధ పరికరాల తయారుకు 52 50 00 000 పౌనులు ఖర్చు అవుతుందని తెలుస్తున్నది

1951 52 అంచనాలరీత్యా వచ్చే ఏడాది ఖర్చు క్రిందటిఏడాదికన్న 20 కోట్ల పౌనులు ఎక్కువగా ఉన్నది విమానాల నిర్మాణానికి అయ్యే ఖర్చు రాలుగుకోట్ల పౌనులు పెరిగింది

ప్రభుత్వం తయారుచేసిన 470 కోట్ల పౌనుల పునరాయుధధారణ కార్యక్రమాన్ననుసరించి ప్రతిపాదించబడిన మొదటి పెద్ద డిమాండు ఇదే

ఆహారశాఖ అంచనాలరీత్యా ఆహారపదార్థాల నిలువకు 7,26 92,000 పౌనులు ఖర్చు అవుతుందని తెలుస్తున్నది

సరఫరా శాఖకు 36 50 00 000 పౌనులు ఆదాయం లభిస్తుంది ఈ శాఖకు మరి 16 కోట్ల పౌన్లు అవసరం

ఈ శాఖ అంచనాలలో ఇలా ఉన్నది విమానాలు విమాన పరికరాల నిర్మాణానికి 12 98 00 000 పౌనులు యుద్ధ పరికరాలు మోటార్ బండ్లు -11,87,00,000 పౌనులు పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలు - 1 82 82 000 పౌనులు దక్షిణాఫ్రికాలో యురేనియన్ ఉత్పత్తికి -10 లక్షల పౌనులు

## అట్లాంటిక్ కూటమిలో స్పెయిన్‌కు స్థానం

లండన్, మార్చి 30 అట్లాంటిక్ కూటమిలో స్పెయిన్‌కూడా చేర్చాలని అచ్చటి అమెరికా రాయబారి రెండు వారాలుగా రాయబారాలు నిర్వహిస్తున్నట్లు సోవియట్ సైన్యం తాలూకు ఎర్రక "రెడ్‌స్టార్" ప్రకటించింది

పాట్‌స్ట్రింగ్స్, మార్చి 30 రెండు సంవత్సరాలలో హైడ్రోజన్‌బాంబు తయారౌతుందని తాను నమ్ముతున్నట్లు న్యూయార్కు టైమ్సు తాలూకా శాస్త్రీయ విషయ వ్యాఖ్యాతి విలియం లారెన్స్ వెడిచ్చుట చెల్లడిచేసారు

ఈ బాంబుకి అసీమ మైనదని అది 20 మొదలు 50 డివిజన్‌లవరకు ఎట్టి పైశ్యాన్నైనా నాశనం చేయగలదని అందువల్ల పశ్చిమ దిశోపామీద రష్యా దండ్రయాత్రి జరగకుండా ఇది అపగల్గుతుందని ఆయన అన్నారు

## డా॥ రాల్ఫ్‌బంచ్

న్యూయార్కు మార్చి 30 శాంతి స్వాతంత్ర్యాల ఉపద డాక్టర్ రాల్ఫ్‌బంచ్‌కి దక్కింది దీని ప్రదానమును అంతర్జాతీయ సైన శిలాటో విధానంపాద తేల్చారు

ఏప్రిల్ 11 వ తేదీనాడు ఈ ఉపదను ఆయనకు బహూకరిస్తారు శ్రీమతి రూజ్వెల్టు దీనిని ఆయనకు ప్రసాదిస్తుంది

ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్టు పెరపిన జీవాధర్మస్మృతార్థం ఈ ఉపద యేర్పాటు చేయబడింది

### మాస్కోలో మావ్‌సేటుంగ్

హాంకాంగ్, మార్చి 31 మావ్‌సేటుంగ్ విశ్రాంతిలో ఉమాస్కో ఎల్లినట్లు న్యూచైనా వార్తాసంస్థ పల్లడించింది ప్రధాని చౌ ఎన్ లాయ్ తాత్కాలికంగా మావ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారటం (యు పి ఐ)

# కాందిశీక ఆస్తి సమస్య: పాకిస్థాన్ అసంబద్ధవైఖరి

## భారత ప్రభుత్వం తీవ్రవిధానాన్ని అనుసరిస్తుందని జెయిన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30 కాందిశీకుల పునరావాసాది సౌకర్యాల నిమిత్తం ఆశాఖ తాలూకు మంత్రి ప్రతిపాదించిన 9 కోట్ల 17 లక్షల పైచిలుకు రూపాయల పద్దులను పార్లమెంటు నేడు ఆమోదించింది

కాందిశీకుల ఆస్తివిషయంలో పాకిస్థాన్ చూపుతున్న విపరీతవైఖరిని విమర్శిస్తూ పునరావాసమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ఈ విషయాన్ని గూర్చి ఏదో ఒకటి చేయవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు

పాకిస్థాన్ ఫైనాన్సుమంత్రి ఈ మధ్య ఈ ఆస్తులవిషయమై చేసిన ప్రసంగాన్ని పేర్కొంటూ, ఆ ప్రసంగంలో ఆయన ప్రభుత్వంతో, కలుసుకొని, ఈ ఆస్తుల విషయంలో చేసేదేమీ లేదన్నమాట చాలా విపరీతంగాను ఇంతవరకు పాకిస్థాన్ అనుసరించిన విధానానికి విరుద్ధంగానూ వున్నదని ఆయన అన్నారు

ఈ విధమైన ప్రతిష్టంభనం సహించేందుకు వీలులేకుండా వుంది అయినా ప్రభుత్వం ఇప్పుడు ఎట్టి విధానాన్ని అనుసరిస్తుందో చెప్పలేనుగాని ఈ విషయమై తీవ్రమైన చర్యలకు దిగుతుందని మాత్రం సభకు హామీ ఇస్తున్నానని ఆయన అన్నారు

ఈ పదులమీద చర్చను శ్రీ అచింత్ రాం ప్రారంభించారు కాందిశీకుల పునరావాస విషయములలో ప్రభుత్వం ఏమీ చేయలేక పోయిందని, ప్రధాని ఆశాఖను స్వయంగా వహించడం అవసరమని ఆయన అన్నారు రిజిష్టర్డు, అన్‌రిజిష్టర్డు కాందిశీకుల మధ్య ఎట్టి భేదాన్ని పాటించడం తగదని శ్రీమతి సుచేతా కృపలాని సూచిస్తూ, పునరావాస శాఖకు ప్రభుత్వంలో ఇతర శాఖలకు మధ్య సహకార్యత అంతగా లేకపోవడాన్ని ఆమె విమర్శించింది

డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కాందిశీకుల ఆస్తుల విషయం ప్రభుత్వానికి, ప్రభుత్వానికి మధ్య తెగకపోతే, దానిని అంతర్జాతీయ సమస్య చేయడం ఉచితం అని వాదించారు తూర్పు బెంగాలు కాందిశీకులకు పౌరసత్వపు హక్కులు ఇవ్వాలని కాందిశీకుల పునరావాస సౌకర్యాలను పెంపొందించే నిమిత్తమైనా ప్రభుత్వం ఉప్పప్పన్నును, పెట్టుబడి పన్నును విధించడం యోగ్యమని ఆయన మాచించారు శ్రీ జ్యోతిరాయ్ కపూర్ గూడా తూర్పు బెంగాలు కాందిశీకులను గూర్చి ప్రస్తావించారు వారి విషయమై ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధవహించడం అవసరమని, రాజకీయాలకు ఈ సమస్యకు ముడిపెట్టడం తగదనీ ఇప్పుడు పశ్చిమ బెంగాలులో ఇదే జరుగుతున్నదని హెచ్చరించారు భారత స్వాతంత్ర్య సమరంలో తూర్పు బెంగాలు హిందువులు అతి ప్రముఖ పాత్రని నిర్వహించినారని, అయినా ఇప్పుడు వారు కాందిశీకులైరాగా, వారి విషయమై పట్టించుకుంటున్న వారే ఎవరూ కన్పించరని శ్రీ అరుణ చంద్రగుహ విష్ఠురాలాడారు

కాందిశీకుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఆదినుంచీ గూడా వక్రంగానే వున్నట్లు కన్పిస్తున్నదని పర్దార్ హుకుంసింగ్ వాదించారు అసలు ఈ సమస్య అంతకూ కీలకమైన దికాందిశీకులకు తగిన ముదరా ఇవ్వడం అన్నది అని ఎన్నికలచట్టాలలోగా ఈ ముదరా సమస్య పరిష్కరించడం మంచిదని డా॥ బి సి రాయ్ చంద్ సూచించారు శ్రీ బి కె దాస్ మాట్లాడుతూ కాందిశీకులు అస్వనిమిత్తంగా పెట్టుకొన్న అప్లికేషన్ లను సరిగ్గా పరిశీలించడం లేదని విమర్శించారు

జేక విభజన అనంతరం నిర్వాసులైన వారిని ప్రభుత్వం ఆదుకోవడం బాగానే వున్నది కాని, పునరావాస విషయమై జరుగుతున్న ఏర్పాట్లు తృప్తికరంగా లేకపోవడం పండిట్ కాహార్ దాస్ భార్గవాకు నచ్చలేదు అందువల్ల అయన వచ్చే రెండు ఏండ్లలోను కాందిశీకులందరికి పునరావాస సౌకర్యాలు కల్పించడం పూర్తి అయ్యేటట్లు చూడాలని వాదించారు కాందిశీకులకు గృహనిర్మాణ విషయంలో జరిగిన అవక తవకలను ప్రభుత్వం గాని ఎస్టిమేట్సు కమిటీవారు గాని పరిశీలించాలని హుస్సేన్ ఇమాం కోరారు

పునరావాస శాఖ స్టేట్ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ఈ చర్చకు ఇచ్చిన సమాధానంలో పాకిస్థాన్ మంత్రి ఖురేషీ ఈ కాందిశీకుల ఆస్తుల విషయమై ఈ మధ్య చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా విమర్శించారు ఆయన చెప్పినట్లుగా ఈ ఆస్తులను బజారు ధరలకు అమ్మడం ప్రారంభించినా లేక ఈ అమ్మకం మొదలైన వ్యవహారాలను వ్యక్తులకే వదిలివేసినా, ఈ వ్యవహారం తేలేటప్పటికి కొన్ని తరాల కాలం పట్టడమేగాక, వాటి ధరలుగూడా పల్కని సిరి వస్తున్న దన్నారు అటూ ఇటూ గూడా లక్షలకొద్దీ ఆస్తులు ఈ వ్యవహారంలో పడివున్నాయి ఇట్టిదాన్ని ప్రభుత్వం ప్రభుత్వం కూర్చుని తేల్చుకోవాలి గాని బజారు రేటాలకు పెట్టడం సమంజసం ఎంతమాత్రం కాదు అని శ్రీ జైన్ స్పష్టం చేశారు

బోలే కాందిశీకులకు ముదరా ఇవ్వడం విషయంవుంది 1949 లో కాందిశీకుల మహాసభలో ఈ విషయమై శ్రీ గోపాలస్వామి అయ్యంగారు చేసిన ప్రకటనను శ్రీ జైన్ సభ్యుల దృష్టికి తెచ్చి రూపాయికి రూపాయి ముదరా ఇవ్వగలమని ప్రభుత్వం ఎన్నడూ హామీ ఇచ్చివుండలేదని ఆయన స్పష్టం చేశారు పాకిస్థాన్‌లో పాటలు నిండిన పాహుకాట్లు, ఇండియాలోగూడా పాహుకాట్లుగానే వుండాలనుకోవడం పొరపాటని భూమి పుట్టా అంటూ ఏమీలేని కాందిశీకులలోని 100 కి 90 మందికి భారత ప్రభుత్వం భూమి పుట్టా ఇచ్చి రైతులనుచేసి, వారికి జీవనోపాధి కల్గించిందని శ్రీ జైన్ వివరించారు

## అంతర్జాతీయ సమిష్టి సైన్య నిర్మాణం

### యుగోస్లావియా ప్రాముఖ్యం

లేక్‌సక్సెస్, మార్చి 30 దురాక్రమణ జరిగినప్పుడు ఏవిధమైన చమ్మచర్యలు తీసుకోవాలి అనే విషయాన్ని ఐక్యరాజ్యసమితి కమిటీ ఒకటి ఈవేళ చర్చిస్తుండగా యుగోస్లావియా ప్రతినిధి "అంతర్జాతీయ సైన్య నిర్మాణం తమకు యిష్టంలేదని స్పష్టచేశాడు ఈ ప్రతిపాదనలో రాజ్యాంగ సంబంధమైన చిక్కులవేకం ఉండడమేగాక దానివల్ల పని జరగలేదని కూడా ఆయన అన్నాడు

కాంతికి భంగం ఏర్పడినప్పుడు సైనిక చర్యలు మొదలుకొని సైనికచర్యల వరకు ఏవేవి ఏ పరిస్థితులలో అమలు జరపుకుంటూ రావాలి అనేవిషయం నిర్ణయించడానికి ఒక సబ్‌కమిటీ నియమించబడింది

## అంతర్జాతీయ శిశుసంరక్షణ నిధి

లండన్, మార్చి 30 "ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ శిశుపోషణ నిధి తరపున ఇప్పుడు ప్రధానంగా ఆగ్నేయ ఆసియాలో మాతాశిశుసంరక్షణకోసం ఎంతైనా కృషి జరుగుతోంది ఈ పనికింద కోటిడాలర్లు వచ్చింద బడుతున్నవి" అని నిధి తాలూకు లండన్ శాఖ ప్రతినిధి డబ్లేవార్డ్ ఈ వేళ చెప్పాడు

ఈ కోటి డాలర్లు ఏ మూలకీ చాలదనీ ఈ సహాయం సముద్రంలో నీటి బొట్టు వంటిదనీ బాంకాక్ శాఖ అధికారి పోల్ ప్రకటించాడు.

## జపాను సంధి ఒడంబడిక ముసాయిదా

వాషింగ్టన్ మార్చి 30 అమెరికా తయారు చేసిన జపాను సంధి ఒడంబడిక ముసాయిదా ప్రతిఒకటి ఈ వేళ వాషింగ్టన్‌లోని రష్యన్ రాయబారికి కూడా అందజేయబడింది ముసాయిదాపై అభిప్రాయం తెలపవలసి దని కూడా రష్యను కోరడమైంది జపానుతో యుద్ధం చేసిన 15 మిత్రరాజ్యాలకు ఈ ముసాయిదా ప్రతులు పంచిపెట్ట బడ్డాయి బ్రిటన్ ఫ్రాన్సులు అమెరికా ముసాయిదాను పరిశీలించి తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ఒకనెల రోజులు పట్టవచ్చునని అనుకుంటున్నారు

## ఎస్టోనియా ప్రధాని బర్తరఫు

స్టాక్‌హోం మార్చి 30 ఎస్టోనియా ప్రధాని (కమ్యూనిస్టే) అర్నాల్డ్ వీనర్‌ను బర్తరఫుచేసి ఆయనస్థానంలో అలెక్సిమూరిజెఫ్‌ను రష్యా నియమించినట్లు ఇటలీ రేడియో ప్రకటించింది

అలెక్సిమూరిజెఫ్ గత సంవత్సరంనుంచీ డిప్యూటీ ప్రధానిగా పనిచేస్తున్నాడు

1940 లో రష్యా ఎస్తోనియా హిట్లర్ స్టాలిన్ ఒప్పందాన్ని పురస్కరించుకొని ఆక్రమించుకొంది

## సోమనాథ దేవాలయ రత్నఖచిత ద్వారాలు

### వాపసువార్త నిరాధారమైనదట

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 30 సోమనాథ దేవాలయ ద్వారాలను ఇండియాకు తిరిగి ఇవ్వడానికి ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ నిశ్చయించినదంటూ ఇ వల పెషావర్ నుండి వచ్చిన వార్త నిరాధారమైనదని ఇక్కడ తెలుస్తున్నది ఇండియా, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య విభేదాలు కల్పించి ఆఫ్ఘన్ ప్రభుత్వ పైకొండజాతులవారిలో నిరసన రేకెత్తించడానికి పాకిస్థాన్ పన్నిన పన్నుగడ ఫలితమే ఈ వార్త మహ్మద్ ఘజ్నీ తెచ్చినద్వారాలలోని విలువ కలిగినరాళ్లను ఇప్పటి ఆఫ్ఘన్ ప్రభుత్వ తీసివేసి దంటే మహమ్మదీయులకు నిరసన కలుగుతుంది ఇండియా పాకిస్థాన్‌లమధ్య వైమనస్యాలుకూడా నెలకొనవచ్చు

## ఆల్బేనియాలోని విమానాశ్రయానికి సోవియట్ వైమానికదళాల రాక

బెల్‌గ్రేడ్, మార్చి 30 ఆల్బేనియాలోని టిరానా విమానాశ్రయానికి ఎన్నో రష్యన్ విమానాలు చేరుకొన్నట్లు తెలుస్తున్నది ఈ విమానాలలో పరికరాలు తరలించేవి కూడా వున్నవి

## పారిస్‌లో అగ్రరాజ్య ప్రతినిధుల సమావేశం

### సోవియెట్ యూనియన్ కొత్త ప్రతిపాదనలు

పారిస్, మార్చి 30: విదేశాంగ మంత్రుల సమావేశానికై ప్రాముఖ్యమైనవి యోగ్యమైన ఎజెండా తయారుచేసే నిమిత్తం నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధులు ఈరోజు పారిస్‌లో జరిపిన సంభాషణలలో సోవియెట్ యూనియన్ రెండు కొత్త ప్రతిపాదనలు చేసిది ఎజెండా కుదిర్చే ప్రయత్నములో ప్రతినిధులు పారిస్‌లో జరిపిన 20 వ సమావేశం ఇది

సోవియెట్ ప్రతినిధి ఆండ్రీగ్రోమికో నేటి సమావేశంలో ఇలా ప్రకటించారు - "(1) ఇటలీ శాంతిసంధి జర్మనీ, ఆస్ట్రియాలపై అగ్రరాజ్య చతుష్టయం జరుపుకొన్న ఒడంబడికలపై చర్చించడానికి పశ్చిమరాజ్యాలు అంగీకరిస్తే, బాల్కన్ రాజ్యాల శాంతిసంధులను ఎజెండాలో చేర్చడానికి రష్యా అంగీకరిస్తుంది

(2) ఉత్తర అట్లాంటిక్ సంధిని, బ్రిటన్ నార్వే ఐస్‌లాండు, ఇతర యూరపురాజ్యాలు ఎమిపి ప్రాచ్యాలలో అమెరికా స్థాపించిన సైనిక కేంద్రాలను కూడా అగ్రరాజ్య విదేశాంగమంత్రులు పరిశీలించాలి"

అంతర్జాతీయ పరిస్థితిలో ఏర్పడిన తీవ్రతలోపాటు జర్మనీ నిరాయుధీకరణాన్ని కూడా పరిశీలించాలని బుధవారం సమావేశంలో సోవియెట్ ప్రతినిధి ప్రతిపాదించారు ఆప్రతిపాదనపట్ల రష్యా వైఖరిని వివరించవలసినదని నేటి సమావేశంలో పశ్చిమరాజ్యాల ప్రతినిధులు కోరారు

సోవియెట్ యూనియన్ కొత్త ప్రతిపాదనలపట్ల పశ్చిమరాజ్యాల ప్రతినిధులు తమ వైఖరిని ప్రకటించవలసి ఉన్నది

## 'డిసెంబరులోగా ఎన్నికలు జరిగితీరాలి'

### అస్సాం ముఖ్యమంత్రి ఉద్ఘాటన

షిల్లాంగు మార్చి 30 వచ్చే ఎన్నికల సందర్భమైన ఏ కార్యక్రమంగాని ఏ పరిస్థితిలోనూ 1951 డిసెంబరు దాటిపోనీయరాదని ఎన్నికల కమిషనువారినుంచి రాష్ట్రీ ప్రభుత్వానికి తాఖీదు వచ్చినట్లు అస్సాం ముఖ్యమంత్రి విష్ణురాం మేధీగారు ఇవాళ రాష్ట్ర శాసనసభలో జెల్లడించారు

ఒకానొక అల్ప వ్యవధిప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు "డిసెంబరునెల పరిశోతలతో చాలా రద్దీగా ఉంటేమాట నిజమే కాని డిసెంబరు 29 తేదీల మధ్యకాలం ఈ రాష్ట్రానికి చాలా అనుకూలంగా ఉంటుందని ఇదివరకే తెలుపడమయింది కాబట్టి ఇప్పుడు మళ్లీ తేదీలు మార్చమనడం శాసుండదు కాబట్టి ప్రభుత్వం వారు అలా అడుగగలచుకోలేదు"

శాసనసభ అంతటితో ఆగిపోయింది

## సామాజిక పరిణామాలు న్యాయశాస్త్రము

### అంతర్జాతీయ న్యాయవాదుల సంఘసభలో నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 31 "జాతీయ సంస్థలలో నేమి, అంతర్జాతీయ సంబంధాలలో నేమి సామాజిక పరిణామాలకు అనుగుణంగా న్యాయశాస్త్రంకూడా మార్పు చెందుతూనే ఉండాలని భారత ప్రధాని పండితనెహ్రూ ఈ రోజున చెప్పారు

నేటి ఉదయం సుప్రీంకోర్టు భవనంలో ప్రారంభమైన అంతర్జాతీయ న్యాయవాదుల సంఘ ప్రథమ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు భారత ప్రధాన న్యాయమూర్తి సర్ హరిలాల్ కనియా సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు:- "చట్టాలవల్ల నిరర్థకం చేకూరుతుంది. సామాజిక వ్యవస్థలో వచ్చేమార్పులతో పాటుగా నిరర్థకం లేకుండాపోతే ఆ చట్టాలవల్ల మరింత కల్లోలం సంభవించవచ్చు అందువల్ల సామాజిక వ్యవస్థా స్వరూప పరిశీలనం వృత్తిగా కలిగినవారితో కలసి న్యాయమూర్తులు, న్యాయవాదులు పనిచేయడం అవసరం

"నిరంతరాయంగా సమాజంలో వచ్చే బ్రహ్మాండమైన మార్పులను మానవ మేధస్సు ఎప్పటికప్పుడు గుర్తించలేదు న్యాయశాస్త్రం సంపూర్ణంగా సప్రదాయంపైనే ఆధారపడి ఉన్నది అందువల్ల గతించినకాలాన్ని కాక, నూతన సామాజిక వ్యవహార స్వరూపాన్ని దృష్టిలో ఉంచుకుని న్యాయమూర్తులు, న్యాయవాదులుకూడా న్యాయశాస్త్ర సిద్ధాంతాలకు నిర్వచనం చెప్పాలి న్యాయశాస్త్రం సామాజిక పరిణామాలకు వెనుక పడకూడదు

శాస్త్రీయ పరిశోధన ఫలితంగా ప్రపంచ మరింత సన్నిహితమైనది భయంకూడా ఇనుమడించింది పరస్పర ఆమోదంతో ఏదో రకమైన అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని ఏర్పరచవలసిన అవశ్యకత ఉన్నది"

ఈసమావేశానికి విదేశాల ప్రతినిధులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు, ప్రముఖ న్యాయవాదులు హాజరైనారు

## తిరువాన్కూర్ - కొచ్చిన్ కాంగ్రెసులో కలహం

### కొచ్చిన్ సభ్యుల రాజీనామా

త్రివేంద్రం, మార్చి 31 నిన్న తిరువాన్కూర్-కొచ్చిన్ శాసనసభలో పార్టీ ఆజ్ఞకి విరుద్ధంగా వోటుచేసిన 14 మంది కొచిన్ సభ్యులు వేరు తమ పదవులకు రాజీనామా ఇచ్చారు కొచ్చిన్ ప్రాంతానికిచెందిన ఇతర సభ్యులుకూడా రాజీనామా ఇవ్వాలరని తెలుస్తున్నది

# ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

## 1951 ఏప్రిల్ 1 వ తేదీనుండి రైళ్ల రాకపోకల వేళలలో మార్పు

[పూర్తి వివరములుగల వేళలకొరకు స్టేషన్లలోని టిక్కెట్ కౌంటీలిబ్బులోను స్టేషన్లలో అమ్మబడు పబ్లిక్ కౌంటీలిబ్బులోను కూడుకొనండి అనేకవందిర్యములలో వేళలు కొద్దిగా మార్చబడినవి]

### ముఖ్యమైన విశేషములు

* మద్రాసు జాలార్పేట మధ్య నడచు నం 11, 12 ప్యాసెంజర్లు వేలంవరకు రాకపోకలకు విస్తరింపబడినవి
* కలకత్తానుండి మద్రాసు మెయిల్, హౌరాలో పా 4 గం 40 ని లకు బయలుదేరును వాల్తేరులో ఉ 10 గం 45 ని లకు బయలుదేరి మద్రాసుకు ఉ 6 0 గం లకు చేరును
* పాకాల, ధర్మవరం మధ్య, రెండువైపుల ఒక క్రొత్త మిక్స్‌డ్ బండి ప్రవేశపెట్టబడును
* బెజవాడనుండి మాచెర్లకు త్రోవ కోచీలు బెజవాడలో మ 12 30 గం లకు బయలుదేరి మాచర్ల రా 9 35 గం లకు బదులు రా 7-30 గం లకు చేరును
* బెజవాడ గుంతకల్లు మధ్య, రాత్రి ప్యాసెంజరు బండ్లు, గుంతకల్లు బెంగుళూరు మధ్య పగటి ప్యాసెంజరు బండ్లతో కలిపి నడచును అందువల్ల గుంతకల్లువద మారకుండ త్రోవగా ప్రయాణం చేయవచ్చును
* మద్రాసునుండి హౌరా ప్యాసెంజరు మద్రాసులో ఉ 6 40 గం లకు బదులు 7 0 గం లకు బయలుదేరును
* 8 వ తారీఖతో మార్చిమేస చుచున్న నం 57, 58 మద్రాసు - మెంగుళూరు ఎక్స్‌ప్రెస్ బండ్లు, మద్రాసు ఈరోడు మధ్య రద్దు చేయబడినవి
* నం 95, 70 మద్రాసు - తిరువళ్లూరు లోకల్సు రద్దు చేయబడినవి

### బండ్లు కొన్ని స్టేషన్ల వద్ద ఆగవు

మద్రాసు, పూరి మధ్య నడచు ప్యాసెంజరు బండ్లు కుంభకోణంవద ఆగవు—బ్రిడ్జిగుంట కాకినాడ పోర్టుమధ్య నడచు ప్యాసెంజరు బండ్లు ధవళేశ్వరం హోల్టువద్ద ఆగవు—హౌరానుండి మద్రాసుకు నడచు ప్యాసెంజరు బండ్లు మంగుళూరువద్ద ఆగవు

### బండ్లు కొన్ని స్టేషన్లవద్ద ఆగవు

పాస్నేరివద్ద మెయిల్సు ఎక్స్‌ప్రెస్ బండ్లు ఆగవు—మద్రాసునుండి బొంబాయికి పోవు మెయిలు తిరువళ్లూరువద్ద ఆగదు—మద్రాసునుండి హౌరాకు పోవు ప్యాసెంజరు బేంక్‌బ్రిడ్జి కొరుకుపేట, తిండివార్పేట తిరువత్తియూరు, అత్తిపట్టు మింజార్, అనప్పంబట్టవద ఆగదు—పూరినుండి మద్రాసుపోవు ప్యాసెంజరు అనుప్పంబట్టు, మింజారు, అత్తిపట్టు, ఎన్నూరు తిరువత్తియూరు, తిండివార్పేట, కొరుకుపేట, బేంక్‌బ్రిడ్జివద్ద ఆగదు—బెంగుళూరు నీటి పూనా మధ్య నడచు ఎక్స్‌ప్రెస్ బండ్లు గోర్పూరివద్ద ఆగవు

### మద్రాసు రాకపోకలలో ముఖ్యమైన బండ్ల వేళలు

| మద్రాసునుండి బయలుదేరుట | | గం ని | చేరుట | | గం ని |
|---|---|---|---|---|---|
| 7 | మెయిల్ | రా 8 55 | బెంగుళూరు సిటి | ఉ 7- 5 |
| 28 | ఎక్స్‌ప్రెస్ | మ 12 00 | ,, | రా 8 20 |
| 61 | , | పా 5 55 | కొచ్చిన్ హార్బర్ టర్మినస్ | ఉ 11 50 |
| 18 | ,, | రా 7 30 | మెంగుళూరు | పా 5-20 |
| 45 | , | రా 8 15 | పెట్టుపాలెం | ఉ 8 40 |
| 15 | ప్యాసెంజరు | ఉ 6 10 | బెంగుళూరు సిటీ | పా 6 50 |
| 19 | , | రా 9 25 | , | ఉ 10-50 |
| 11 | | ఉ 11 10 | సేలం | రా 11-05 |
| 5 | మెయిల్ | రా 9 10 | బొంబాయి | ఉ 6 15 |
| 21 | ఎక్స్‌ప్రెస్ | ఉ 7 35 | ,, | మ 1 30 |
| 191 | , | మ 2 50 | , | రా 7 35 |
| | (మూడవ తరగతి మాత్రం) (గురువారాలుమాత్రమే) | | (శుక్రవారాలు మాత్రమే) | |
| 25 | ప్యాసెంజరు | ఉ 8 50 | రాయచూర్ | ఉ 10 50 |
| 17 | ,, | పా 5 27 | రేణిగుంట | రా 10 15 |
| 37 | ,, | పా 6 44 | ఆర్కోణం | రా 9 25 |
| 1 | మెయిల్ | రా 8 35 | హౌరా | ఉ 10 55 |
| 8 | జి టి ఎక్స్‌ప్రెస్ | ఉ 8-15 | ఢిల్లీ | ఉ 9-15 |
| 31 | ప్యాసెంజరు | ఉ 7- 0 | హౌరా | మ 8- 5 |
| 9 | , | రా 7 20 | పూరి | మ 2 45 |
| 27 | , | రా 10 45 | విశాఖపట్టణం కొత్త | ఉ 11 30 |
| 29 | , | మ 1 5 | బిట్రగుంట | రా 8 30 |

| బయలుదేరుట | | గం ని | చేరుట | | గం ని | మద్రాసుకు చేరుట |
|---|---|---|---|---|---|---|
| 8 | మెయిల్ | బెంగుళూరు సిటీ | రా | 9-00 | ఉ | 6-15 |
| 24 | ఎక్స్‌ప్రెస్ | , | ఉ | 7-55 | మ | 3 45 |
| 50 | ,, | పెట్టుపాలెం | పా | 5-40 | ఉ | 7 05 |
| 14 | , | మెంగుళూరు | ఉ | 8-50 | ఉ | 7 25 |
| 62 | ,, | కొచ్చిన్ హార్బర్ టర్మినస్ | మ | 2-15 | ఉ | 8-35 |
| 16 | ప్యాసెంజరు | బెంగుళూరు సిటీ | ఉ | 9 15 | రా | 8 50 |
| 20 | , | ,, | మ | 3- 5 | ఉ | 5 10 |
| 12 | , | సేలం | రా | 12-47 | మ | 2-15 |
| 6 | మెయిల్ | బొంబాయి | రా | 10-15 | ఉ | 5 45 |
| 22 | ఎక్స్‌ప్రెస్ | ,, | మ | 1-40 | రా | 7- 5 |
| 192 | ,, | (3-వ తరగతిమాత్రం) (ఆదివారాలు మాత్రమే) | మ | 12-05 | పా | 4-30 (సోమవారాలుమాత్రమే) |
| 26 | ప్యాసెంజరు | రాయచూర్ | పా | 6-35 | పా | 5-25 |
| 18 | ,, | రేణిగుంట | ఉ | 5 20 | ఉ | 9-50 |
| 42 | ,, | , | పా | 5-22 | రా | 9-20 |
| 2 | మెయిల్ | హౌరా | పా | 4-40 | ఉ | 5-00 |
| 4 | జి టి ఎక్స్‌ప్రెస్ | ఢిల్లీ | పా | 6- 0 | పా | 6-35 |
| 32 | ప్యాసెంజరు | పూరి | ఉ | 11-55 | ఉ | 10-00 |
| 10 | | హౌరా | ఉ | 11-10 | రా | 9- 5 |
| 28 | , | విశాఖపట్టణం కొత్త | పా | 6-50 | ఉ | 5 10 |
| 30 | , | బిట్రగుంట | ఉ | 8- 0 | పా | 4-05 |


# ఆంధ్ర గ్రంథమాల

అపూర్వ ప్రచురణలు

గ్రంథాలయాలకు భాషాభిమానులకు తప్పనిసరి గ్రంథాలు

| | |
|---|---|
| పండితారాధ్యచరిత్ర—పా పోమనాథుడు | 5 00 |
| శ్రీ మహాయోగివిశ్వంతితయోగశాస్త్రము— శా సూర్యనారాయణయోగిని | 5 00 |
| గాంధిగారి ఆత్మకథ 1-వ భాగము | 5 00 |
| ,, 2-వ భాగము | 5 00 |
| ఆంధ్రవాఙ్మయచరిత్ర—శా నాగేశ్వరరావుగారు | 2 00 |
| భగవద్గీత (సంస్కృతము)—బె రామారావుగారి శాస్త్రీయవివరణతో 1, 2 సంపుటములుమాత్రమే ఉన్నవి సంపుటము 1-వ | 1 80 |
| అభినవరామభూపాలుడు—టి శివశంకరంగారు | 1 00 |

## 'ఉప్పుపన్ను తీసివేస్తే ప్రజలకు లాభించింది ఏమీ లేదు'

### పార్లమెంటులో మంత్రి గాడ్గిల్ సమాధానం

ఢిల్లీ మార్చి 29 నేడు ఇండియా పార్లమెంటులో పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి యస్ వి గాడ్గిల్‌గారు అర్థ కే సిద్ధాంతగా అడిగిన ప్రశ్నకు సమాధానంగా యిట్లు చెప్పారు ఉప్పుపన్నును తీసివేసినందువల్ల ఉప్పు కొనుక్కునే ప్రజాసామాన్యానికి కలిగిన లాభం ఏమీలేదు ఆయా రాష్ట్ర ప్రభుత్వములే ఉప్పును టోకుగా అమ్మించే విషయమై ఆలోచించవలెనని రాష్ట్రప్రభుత్వములను కోరితిమి

శివరావుగారు ప్రభుత్వము మూసేటి మెంటు చేసే పనులన్నింటిలో చాలా దుబారా ఖర్చు కన్పిస్తోంది

కామతు సింధ్రీలోని ఎరువుల ఫ్యాక్టరీ ఎప్పటికి పూర్తియనునో అనిశ్చయమనే మాట నిశ్చయంగా కన్పిస్తోంది

గాడిలు ఆ ఫ్యాక్టరీ తాలూకు యంత్రాలన్నీ నూటికి 98 వంతు బిగింపుపూర్తిఅయింది

దామోదరవాలీ ప్రాజెక్టు విషయములో అనధికార పశ్యులైన న్యాయప్రసాదుముఖర్జీగారు చాలా గొప్ప గా పని జరుగుచున్నదని ప్రశంసింపగా మంత్రియైన గాడిలు గారు తాము ఆశించినంత తృప్తికరంగా పని జరుగుట లేదనిరి శాస్త్ర పరిశోధనశాఖ మంత్రి శ్రీ ప్రకాశ్‌గారు మాట్లాడుచూ యీ పారి బడ్జెటు సమావేశంలో తృప్తికరముగా దానిని గూర్చిన వివరములను నివేదించ గల్గుదుమనిరి

సైనికశాఖ తర్వాత ప్రభుత్వానికి ముఖ్యమైన విషయం పదులకు సంబంధించిన పెట్టె ప్రాజెక్టులు

నేడూ పార్లమెంటులో పబ్లిక్ వర్క్స్ శాఖకు శాస్త్ర పరిశోధనశాఖకు బడ్జెటులో ప్రత్యేకించబడిన మొత్తములు మంజూరుచేయబడెను.

## అకౌంట్సు కమిటీ

న్యూఢిల్లీ, మార్చి 29 వివిధ ప్రభుత్వ శాఖలు తమకు మంజూరైన సొమ్ము సక్రమముగా వినియోగపరచేటట్టు జాగ్రత్త వహించాలనీ అరికశాఖవారు ఈ విషయమై తగిన నియమ నిబంధనలు తయారుచేసి అన్నిశాఖలవారికి పాటించేట్టు చూడాలనీ పార్లమెంటు అకౌంట్సు కమిటీ తన నివేదికలో సూచించింది ఈ నివేదికను కమిటీ అధ్యక్షులు బి దాస్‌గారు పార్లమెంటులో ఈ వేళ దాఖలు చేశారు 1947 48 వ సంవత్సరపు అకౌంట్లకు సంబంధించిన నివేదిక యిది వివిధప్రభుత్వశాఖలు తమ ఖర్చును గురించి అడిటర్లు లేవదీసిన ఆక్షేపణలకు వీలైనంత త్వరగా సమాధానాలు పంపాలని కమిటీ హెచ్చరించింది భారత ప్రభుత్వం అధ్వర్యాన వడుస్తున్న వాణిజ్య పారిశ్రామిక సంస్థలు సక్రమంగా వడుస్తున్నదీ లేనిదీవాటివల్ల పెట్టుబడికితగినరాబడి వస్తున్నదీలేనిదీసమీక్షచేయడం అవసరం అనికూడా వారానివేదికలో సూచించారు

ఏదైనా ఒక కాంట్రాక్టు యిచ్చేముందు న్యాయశాస్త్ర నిపుణులతోను సాంకేతిక నిపుణులతోను సంప్రతించి వారి సలహా తీసుకొని మరీ యివ్వాలనీ, ఈ నియమం రక్షణ శాఖ విషయ లో మరి త అవశ్యకమనీ నివేదికలో సూచించబడింది

తరువాత స్టోర్సు నిర్వహణకు నమ్మకస్తులైన ఋజువర్తనులనే నియమి చాలనీ స్టోర్సులో ఎంత సరుకు నిలవవుంది ఒక నిర్దిష్టకాలంలో అంతశీఘ్రచెయ్యాలనీ కమిటీ సిఫార్సు చేసింది సరుకు రవాణా విషయంలో రైల్వే ఉద్యోగులు చాలా అశ్రద్ధ చూపుతున్నారనీ, క్రమశిక్షణ నిబంధనలను కట్టుదిట్టంచేసి ఇలా పని అశ్రద్ధ చేసేవారిని తగినవిధంగా శిక్షించాలనీ వారు సిఫార్సు చేశారు పోతే సెంట్రల్ ట్రాక్టరు అర్గనైజేషన్‌కు సంబంధించిన అకౌంట్లుగాని ఎరువుల కొనుగోలుకు సంబంధించిన లెక్కలు గాని సరిగా లేవనీ ప్రైవేటు వ్యాపార కంపెనీలలో మోస్తరు అకౌంటింగు పద్ధతినే యిక్కడా అవలంబించడం అవసరం అని లేకపోతే ధనం దుర్వినియోగం అయిపోయే అవకాశం వుందనీ వారు హెచ్చరించారు

## హిందీభాష ఉత్కృష్టత

### ఆజాద్ ప్రకటనకు టాండన్ సమాధానం

అంబాలా, మార్చి 29 రాష్ట్రపతి పురుషోత్తమదాస్ టాండన్ ఈ వేళ యిక్కడ పవాతిసర్వధర్మ కాలేజీలో స్నాతకోపన్యాసం చేస్తూ హిందీపురించి భారతప్రభుత్వ విద్యాశాఖామంత్రి ఈ మధ్యచేసిన ప్రసంగం పట్ల అజ్ఞానంగా వుందనీ హిందీ చాలా పురాతనమైన భాష అవడమే గాక అది అనేక యితర భాషలతో మిశ్రితమై తరాలకి వాటిని జన్మత్వాలను లయ చుకొన్నదనీ,అన్నారు

## నిరుచి వరదలవల్ల పంజాబుకు నష్టం

సిమ్లా మార్చి 29 నిరుకు సెప్టెంబరులో వచ్చిన వరదల మూలంగా పంజాబులో పంటలన్నీ పాడైపోవటంలో 2 09 18 469 రూపాయల నష్టమైనట్లు అంచనా వేయబడింది

ఈ విషయం ఇవాళ పంజాబు అసెంబ్లీలో ఒక పార్లమెంటరీ కార్యదర్శి ఒక ప్రశ్నకు పెట్టాడు మొత్తంమీద 3 55 179 ఎకరాల మేరా, 18,49 062 మంది ప్రజా కలిగినట్లు వంటి 2 100 గ్రామాలు వరదల మూలంగా దెబ్బతిన్నవి

2 13 828 ఇళ్లు ఆ వరదల్లో దెబ్బతిన్నవి 69మంది చనిపోయారు 741 పశువులు ప్రాణాలు కోలుపోయాయి

## కత్తిపీటతో భార్యమెడ నరికిన ఘనుడు

పర్వాపురం మార్చి 28 నిన్న ఉదయం 8 లక్షత మాధవాయి పాలెంలో ఒకడు తన భార్యను బియ్యము కడుగుచుండగా కత్తిపీటతో మెడవరికి చంపినట్లు తెలియ వచ్చినది యిరుగు పొరుగు వారు అతనిని పట్టుకొని పోలీసువారికి స్వాధీన పరచిరి పోలీసులు అతనిని విచారింతునందుంచిరి.

## 'ఇండియా-పాకిస్థాన్‌ల కాందిశీకఆస్తి సమస్య ప్రభుత్వస్థాయిలో తేలదు'

### ఎక్కడిఆస్తిని అక్కడే వేలంవేసి పరిష్కరించుకోవాలని పాకిస్థాన్ మంత్రి అభిప్రాయం

కరాచీ, మార్చి 29 పాకిస్తాన్ ప్రభుత్వపు కాందిశీక వ్యవహారశాఖామంత్రి డాక్టరు ఐ హెచ్ కురేషీగారు నేటరాత్రి పాకిస్తాను రేడియోలో ప్రసంగించుచు యీక్రింది విషయములు చెప్పారు

భారతదేశములోని పట్టణములందు అనేక యిండ్లను, సిరాస్తులను విడిచిపెట్టి కాందిశీకులై పాకిస్తానుకు వచ్చినవారుకలరు అదే విధంగా పాకిస్తానులోని పట్టణములందు తమ భవనములను, సిరాస్తులను విడిచిపెట్టివచ్చిన కాందిశీకులు ఇండియాలోకలరు. ఈ కాందిశీకులు పాకిస్తానులో విడిచివచ్చిన ఆస్తుల కిమ్మతులను లెక్కకట్టించవలెననియు భారతదేశములో విడిచివచ్చిన ఆస్తుల కిమ్మతులను లెక్కకట్టించవలెననియు, ఆయా మొత్తములను ఉభయప్రభుత్వములు పరస్పరముగా చెల్లించుకోవలెననియు,అందుకొరకై ఉభయ ప్రభుత్వములు పరస్పరముగా సంప్రతింపులను జరుపవలెననియు భారతప్రభుత్వము కోరుచున్నది కాని ఆ పదతిగా ఆయా భవనములకు కిమ్మతులను లెక్కకట్టించుటకు చాలా వ్యయప్రయాసలగును అట్లయినప్పటికి, నికరమైన కిమ్మతులు లెక్కతేలవు ఉత్తమమయిన పదతిఏదనగా ఇండియాలోని కాందిశీకుల ఆస్తులను అక్కడనే ఏలంవేసి అమ్మించవలెను పాకిస్తానులోని కాందిశీకుల ఆస్తులను అమ్మగా వచ్చిన మొత్తాలను యిచ్చివేయవలెను ఇదే ఎరియెన పరిష్కార మార్గము కనుక, ఈ వ్యవహార పరిష్కారమునకుగాను ఇండియా పాకిస్తాను ప్రభుత్వ ప్రనిధులు సంప్రతింపులు జరుపుట అవేది అసంభవము హిందువులున్నూ సిక్కులున్నూ పాకిస్తానులో విడిచిపెట్టివచ్చిన భవనములు వగైరా ఆస్తుల కిమ్మతులను గూర్చి ఇండియా ప్రభుత్వం చాలా విపరీతమైన హెచ్చు మది పులను వేసినది వారి తాలూకు ఆయా భవనములలో 'ప్రస్తుతము ఇప్పటి కాందిశీకులు నివాసముంటున్నారు ఆ యిండ్లు సాంతఖామందులకున్నంత శ్రద్ధ ప్రస్తుతము కాపురమున్నవారికి ఉండదు అందువల్ల యింగ్లు మంచిస్థితిలో ఉండజాలవు వాటికిమ్మతులు తగ్గిపోవు చుండగలవు కనుక యీ కాందిశీకుల ఆస్తుల పరిష్కార వ్యవహారమును ఆలస్యం చేసినకొలది ఈ ఆస్తులనితి మరింతఅధ్వాన్నమగును ఇండియాకు పాకిస్తానుకు మధ్యనున్న ఒడంబడిక ప్రకారముగా యీ కాందిశీకుల యిండ్లను 8 సం॥ వరకే యితరులకు అజెన్సీవ్వవచ్చును ఫ్యాక్టరీలు అయితే 5 సంవత్సరాలకు అజెన్సీవ్వవచ్చును కనుక ఒక సంవత్సరాలోగా యీ ఆస్తుల విషయమై పరిష్కారం జరుగుట మంచిది

కాందిశీకుల ఆస్తులకు వర్తించెడి ఆర్డినెన్సు ఒకటి ఇండియాప్రభుత్వమునే ఇండియాలో అమలు పరచబడినది దానికితుల్యముగా పాకిస్తానులోని కాందిశీకుల ఆస్తులకు వర్తించు విధంగా ఒక సవరణ చట్టమునొకటి కురేషీగారు నేడు పాకిస్తాను పార్లమెంటులో ప్రతిపాదించిరి కాందిశీకుల ఆస్తులమీద ఆస్తి హక్కులగురించిన కోర్టు తగాదా చర్యలేవియు జరుపబడరాదు ఈ మొదలైన నిబంధనలు కొన్ని యీ చట్టములోకలవు

## కాంగ్రెసువాదుల అధికార ధనదాహం

### టాండన్ హెచ్చరిక

కర్నాల్ మార్చి 29 వాటంవారీ మనష్యుల్ని అధికారదాహం ధనదాహం గలవారిని డబ్బున్నవారినీ కాంగ్రెసు నుండి తరిమివేసి కాంగ్రెసును పరిశుభ్రపరచాలని తాను కోరుతున్నానని ప్రతికూలపక్షాలు వ్యర్థ విమర్శలతో కాలక్షేపం చెయ్యక దేశంయొక్క యోగక్షేమాలకై కృషిచెయ్యాలనీ పురుషోత్తమదాస్ టాండన్‌గారు ఈ వేళ యిక్కడ హెచ్చరిక చేశారు

## రాజకీయ బాధితులకు తూ పంజాబు ప్రభుత్వ సహాయము

సిమ్లా మార్చి 28 రాజకీయ బాధితులకును వారి ఆశ్రితులకును సహాయము చేయుటకై తూ పంజాబు ప్రభుత్వమువారు 30 వేల రూపాయలనిధి నొకదానిని యేర్పరిచిరి బ్రిటిష్ ప్రభుత్వము వసూలుచేసిన 15 వేల రూపాయలను ప్రభుత్వమువారు 60 మంది రాజకీయ బాధితులకు ముట్టజెప్పిరి జప్తు చేసిన ఆస్తిని 8 మందికి తిరిగి యిచ్చిరి ముగురు రాజకీయ బాధితులకును ఇద్దరు దేశాభిమానుల భార్యలకును 2 500 గ్రాంట్లుగా ఇచ్చిరి

## ఎరిత్రెకా ట్రిపొలిటానియాల మధ్య యుద్ధం సంభవమా?

కైరో, మార్చి 29 "ఎరిత్రెకా, ట్రిపొలిటానియాల మధ్య తగాదా ఆపరిష్కృతిగా నిలచిఉంటే యుద్ధానికి దారితీయవచ్చు" నని సమితి లిబియా సలహా మండలి సభ్యుడు ఈజిప్టు ప్రతినిధి అయిన హుస్సేన్ కామెల్ బే నిన్న హెచ్చరించారు

లిబియా ప్రజలు స్వకమత్యాన్ని, స్వాతంత్ర్యాన్ని సమపూరించుకొనగలరని ఆశిస్తున్నట్లు ఆయన అరబ్ లీగుకు నివేదించారు

## పోస్టాఫీసులలో సేవింగ్స్ వివరాలు

న్యూఢిల్లీ మార్చి 30 1950 మార్చి 18 నాటికి దేశంలోఉన్న తపాలాసేవింగ్స్ బ్యాంకులలోనూ, తపాలా కార్యాలయాలకు రెండిన డిపెన్సు సేవింగ్స్ బ్యాంకులలోనూ ఉన్న మొత్తాలను తపాలామంత్రి నేడు పార్లమెంటులో వెల్లడించారు మొదటి దాంట్లో 1 67,19 84 364 రెండవదాంట్లో 117 28 95,272 రూపాయలు ఉన్నవి

## వట్లూరు హరిజనవాడపై కమ్మవారి దౌర్జన్యం

### ముఖ్యమంత్రికి హరిజన నాయకుల వినతి

మద్రాసు, మార్చి 29 ఏలూరు తాలూకా వట్లూరు గ్రామంలో, హరిజనవాడపై, ఆఊర కమ్మవారు, యీనెల 17 వ తేదీన దాడి విషయమై ముఖ్యమంత్రికి, రాష్ట్ర వ్యవసాయశాఖాధ్యక్షులైన శూర్మయ్యగారికి నివేదించుకొనే నిమిత్తం, పశ్చిమ గోదావరిజిల్లా హరిజనవాడకులు వకీలు చినవెంకయ్య, నార్లపెట్టి జారి యస్ గంగరాజు తదితరులు, యిప్పటికి వచ్చిరి వట్లూరు గ్రామ హరిజనులు, కమ్మవారు తమ కులమును జాళవుచేయుటకు ప్లాను వేయుచున్నారని, వారినుండి రక్షణ యిప్పించవలెనని కోరుచూ, ఫిబ్రవరి 25 తేదీ జిల్లాపోలీసు సూపరింటెండెంట్ గారికి అర్జీపంపుకున్నా ప్రయోజనము లేకపోయినదని తెలుపుకొనిరి

ఇదటికి రాయబార వచ్చిన హరిజన నాయకులున్నూ, చేముల శూర్మయ్య (ఎ ఎల్ ఎ) కె మణ్యుగం (ఎం ఎల్ ఎ) పి సుబ్బయ్య (ఎం ఎల్ ఎ) గారలున్నూ నిన్న మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రిని కలుసుకొని మెమోరాండమును సమర్పించిరి పట్టపగలు, హరిజనులపై ఆ కనీస్కృమముగా, కమ్మవారు చేసినదాడి తత్ఫలితముగా ముగ్గురు హరిజనులహత్య, మున్నగు విషయాలను ముఖ్యమంత్రి కెరిగించిరి ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు వీరు చెప్పిన విషయాలను సావధానముగా విని వ్యాయము జరుగు పట్లు చూచెదమనిరి

పభ్యులు, ఇన్‌స్పెక్టరు జనరల్ గారిని గూడా మొన్న మధ్యాహ్నం పైదెప్పిన ముగ్గురయం ఎల్ ఎ లు హరిజన రాయబార వరకలుసుకొని ప గోదావరి జిల్లాలో సవర్ణ హిందువులు హరిజనులపై జరుపుచున్న అక్రమచర్యలను, పోలీసు ఉద్యోగులు ఉదాసీనతను చెప్పుకొనిరి

ఈ నేరందర్యాప్తును నిష్పాక్షికులైన ఉద్యోగులకు ఒప్పగించ వలెననీ తిమ మెమొరాండములో కోరిరి

ఈ సందర్భములో ప్రభుత్వ పోరంబోకు భూములను సంవత్సరాల తరబడిగా సేద్యం చేసుకొని అనుభవించుచున్న హరిజనులను ఆ భూములను తిరిగి లాగుకొనుటలో వారికి జరుగుచున్న అన్యాయమును గూడా, వీరు ముఖ్యమంత్రికి తెలుపుకొనిరి

## మద్రాసు రేవువిస్తరణ

### సంతానంగారి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 30 "మద్రాసు రేవులో ఒక బెట్ డాక్ (నౌకల మరమ్మతు కోసం ఏర్పాటుచేసే ప్రత్యేకమయిన కొలను) ను నిర్మించటానికి ఆలోచన జరుగుచున్నది అందులో నాలుగు నౌకలకు సరిపోయంటు దాని బొంబాయి రేవులో ప్రిన్సెస్, విక్టోరియా డాక్‌లను అభివృద్ధి చేయాలనికూడా ఆలోచించ బడుతున్నది' అని రవాణా స్టేట్ మంత్రి సంతానంగారు నేడు పార్లమెంటులో వెల్లడి చారు

ఇండియా నౌకాయాన లో బ్రిటిష్ పెట్టుబడిని స్వీకరి చే విషయమై సంప్రదింపులు జరగు తున్నవని కూడా ఆయన వెల్లడించారు

## ఇండియానుండి కరాచికి బొగ్గు సరఫరా

కరాచి మార్చి 29 ఇండో - పాకిస్తాన్ వాణిజ్య ఒడంబడిక ననుసరించి ఇండియా సరఫరా చేసిన 4 000 టన్నుల స్టీమ్ బొగ్గు గతరాత్రి కరాచీ చేరింది

పాకిస్తాన్‌కు ఈవేడాది జూన్ నెలలోగా 6 లక్షల టన్నులబొగ్గు సరఫరా చేయడానికి ఇండియా అంగీకరించింది

## జనపనార సామగ్రిపై హెచ్చు ఎగుమతి సుంకం

న్యూఢిల్లీ, మార్చి 30 అన్ని రకాల జనుము వస్తువుల మీదనూ ఎగుమతి సుంకాన్ని టన్నుకు ఒకటికి 150 రూపాయల నుండి 350 రూపాయలకు పెంచుతూ భారత ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసినది ఈ ఉత్తరువు తక్షణ అమల్లోకి వస్తుంది

## జనపనార కంట్రోలరు పదవి రద్దు

న్యూఢిల్లీ మార్చి 29 1951 ఏప్రిల్ 15 వ తేదీనుండి జనపనార కంట్రోలరు పదవి రద్దు చేయబడుతు దని పార్లమెంటులో ఈ వేళ వారికృష్ణ మేహతాబ్ గారు ప్రకటించారు

## పాకిస్తానునుంచి ధాన్యం నావలు

బొంబాయి మార్చి 30 ఇరవల పాకిస్తానుతో ఇండియా ప్రభుత్వం వ్రాసుకొన్న వర్తకపు ఒడంబడిక ననుసరించి ధాన్యము సరకు గల రెండవనావ నిన్న సాయంకాలము బొంబాయికి చేరినది దానిలో 10 889 బియ్యం బస్తాలు కలవు 2 580 టన్నుల గోధుమలు గల నావకూడా ఒకటి నిన్న సాయంకాలం బొంబాయి రేవు చేరింది

## తూర్పు పాకిస్థాన్‌లో ప్రాథమికోపాధ్యాయుల సమ్మె

ఢాక్కా, మార్చి 30 ఏప్రిల్ 1వ తేదీ నుంచితూర్పు బెంగాల్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఎక్కువ జీతాలకోసం సమ్మె చేస్తారు.

## న్యాయ మూర్తి శ్రీ విశ్వనాథ శాస్త్రి ఉద్యోగ విరమణ

### వారి ప్రతిభా ప్రశంస

మదరాసు, మార్చి 31 మదరాసు హైకోర్టుజడ్జి ఎ వి విశ్వనాథ శాస్త్రిగారు నిన్న మధ్యాహ్నం ఉద్యోగంనుండి విరమించు సందర్భమున రెండవకోర్టులో అడ్వకేటు జనరలు వి కె తిరువెంగటాచారిగారు, వారిని ప్రశంసించుచు, ఆదర్శనీయమగు న్యాయమూర్తి కుండవలసిన లక్షణము లన్నియు వారికి గలవనిరి

న్యా॥ విశ్వనాథశాస్త్రిగారు బదులు చెప్పుచు తాను 37 సం॥ను న్యాయవాదిగా నుండెనని, కొదికాలము మాత్రం జడిగా నున్న వకీళ్ళలో నొకడుగానే భావించుచుంటేనని తెలిపిరి మక్కువమాటిగా మాట్లాడి ఉన్నదున్నట్లు స్పష్టగా చెప్పుట తనకలవాటనియు, అందుచే జడిగ నున్నపుడు వకీళ్ళతోనట్లు ప్రవర్తించినను, వారు సద్భావంతో గౌరవించి పని త్వరగా ముగించుటకు తోడ్పడిన దుకు సంతసించుచున్నానని రి పేదపారీలు, జూనియరు వకీళ్లు తమ వాద పరిగా జడీలు విన లేదనే భావంతో కోర్టును డిపోరాదని నాయాళ కేసులలో తీర్పులు ఒకొక్కప్పుడు పార్టీల జీవితములను ఎట్లు మార్చి వేయునో పేదవారి వకీలుగా మండిన తనకు బాగా తెలుసునని రి

మదరాసు హైకోర్టు న్యాయవాదులు తెలివితేటలకు న్యాయ ప్రవర్తనకు పేరు పడిరి ఈ కీర్తి కాపాడుకోవాలి స్వాతంత్ర్యం వచ్చినాక న్యాయ పరిపాలనా పదతులు మారినందున న్యాయవాదులకు అనేకంగా పని కలవు కావున తెలివితేటలు గల్గి కష్టించి పని చేయుగల వకీళ్లు ప్రాక్టీసు పెట్టిన కొద్ది కాలంలో పైకివచ్చి గౌరవప్రదంగా సుఖంగా బ్రతికే అవకాశాలు యిపుడు ఎక్కువగ గలవనిరి ప్రధాన న్యాయమూర్తి న్యా॥ సత్యనారాయణ రావుగార్లతో కలసి తాను ఎక్కువగా పనిచేసి వారివద చాలవిషయములు నేర్చుకొంటి ననిరి

## అఖిలభారత వాణిజ్య మండలి అధ్యక్షపదవి

### సి ఎం కొఠారీగారి ఎన్నిక

మద్రాసు మార్చి 31 అఖిలభారత వాణిజ్యమండలి (ఇండియన్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ ఫెడరేషన్)కి 1951 52 వ సంవత్సరం అధ్యక్షుడుగా సి ఎం కొఠారీగారు ఏకగ్రీవముగా ఎన్నికైరి వీరు మద్రాసు శాసనసభ్యులు (ప్లాంటర్సు నియోజకవర్గ ప్రతినిధి) కొఠారీ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ మొదలగు అనేకసంస్థల నిర్వాహకులు అమృతా జన లిమిటెడ్ గుంటూరు పవర్ సప్లయి కంపెనీ లిమిటెడ్, మొదలగు కొన్నిసంస్థల డైరెక్టరు 1948 లో పారిస్ ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశమునకు వెళ్ళిన భారత ప్రతినిధుల సలహాదారుగా హాజరైరి ఇండోనీసియా, అగ్నేయాసియా దేశములలో భారత ప్రభుత్వము తరఫున వెళ్లిన వాణిజ్య ప్రతినిధివర సభ్యులు

## ధాన్య సేకరణ తగ్గుదల

మదరాసు, మార్చి 30 24 వ తేదీతో అంతమయ్యే వారమునందు చన్నరాష్ట్రంలో ధాన్యసేకరణ గతివారమున్న 31771 టన్నులకు 25338 టన్నులకు తగ్గినది

సేకరణ సంఖ్యలు యిట్లు గలవు ప్రక్కన గతివారం సంఖ్యలు -

తూర్పుగోదావరి 1573 (1573) గుంటూరు 3175 (3930) నెల్లూరు 2027 (1426) కృష్ణ- 2164 (3335) తిరుచూరు 9548 (13943) పశ్చిమగోదావరి- 4050 (4109)

24 వ తేదీ రాత్రింలో 328748 బియ్యం నిలవ యుండెను క్రితంవారం 3 20 533 జొన్నలు 6710 క్రితంవారం 7124 టన్

మదరాసు నగరంలో 29 తే 26023 టన్ 35 రోజులకు సరిపోవునని కలవు గోధుమలు రాష్ట్రం మంతట 30000 నగరంలో 1801 టన్ గలవు

## ఆహారశాఖ కార్యదర్శి మార్పు

ఆహారశాఖ కార్యదర్శి ఎం ఎ కుట్టాళింగం ఎల్లేగారు ఏప్రిల్ 1 తే నుండి పదవి నుగైకొనుచున్నందున వారిస్థానే వ్యవసాయశాఖ డైరెక్టరుగనున్న ఆర్ ఎం సుందరగారు నియమింపబడిరి

ఎ కొంతిరాజుగారు వ్యవసాయ శాఖ కార్యదర్శిగా తాత్కాలికంగా పని చేయుదురు

## ట్రెజరీ సేవింగ్సు డివాజిట్లు

ప్రభుత్వ వారు వసూలు చేయుచున్న 8 1/4 % వడ్డీ 10 సం॥ల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్లపై వచ్చు వడ్డీపై రాబడిపన్నుగాని కార్పొరేషను పన్నుగాని ఉండవదనియు, ఒక కుటుంబంవారు రూ 25000 వరకు యీపదతిని దాచుకోవచ్చుననియు రాష్ట్రీయ సేవింగ్సు ఆఫీసు ప్రకటించిరి ఏడాది దాటినాక, వాటిడబ్బు కొంత మినహాయించుకొని వాపసు కోరవచ్చు అట్లా వాపసు పుచ్చుకుంటే 9 సం॥ లలో 11 1/4 నుండి 8 1/4 % వడ్డీ కిట్టుంట్లు మినహాయి పురుసము నిర్ణయి పబడిది ఫిబ్రవరి 1 తే ప్రారంభమయిన యీడిపాజిట్లద్వారా యిప్పటికి 1 కోటిపైగా వసూ యిది

## గుంటూరుజిల్లా మెట్టతాలూకాల్లో సున్నపురాయి

గుంటూరుజిల్లాలో సరజాల పత్తెనపల్లి నర్సరావుపేట వినుకొండ తాలూకాలందు విశేషంగా సున్నపురాతిగనులు గలవనియు యివి సిమెంటు తయారుచేయుటకు పనికి వచ్చునవనియు, ఎక్ వి చంద్రశేఖరయ్యగారు అసెంబ్లీ జీరోఅవర్ ప్రకటించిరి 558 చదరపుమైళ్ళమేర యిరిగలదు అదుగున కడపరాళ్లు కలవనియు వల్ల సాధారాయి తెల్ల సులకరాయి గూడావిశేషంగా గలదనియు తెలిపిరి ఇవి గాజు పరిశ్రమకు యితర పరిశ్రమలకు పనికివచ్చును

## మదరాసు విశ్వవిద్యాలయం

### ఇంగ్లీషు డిప్లమా కోర్సు

మదరాసు మార్చి 31 మదరాసు విశ్వవిద్యాలయం సెనేటుపభ నిన్న సాయంకాలం డా॥ ఎ లక్ష్మణస్వామి ముదల్యారు అధ్యక్షతన జరిగినపుడు ఇంగ్లీషు బోధన పరిశోధనశాఖ ప్రత్యేకంగా ఒక రీడరు ఒక లెక్చరరుని నియమించి స్థాపించవలెనని ఇంగ్లీషులో డిప్లమాకోర్సు యేర్పాటు చేయాలని సిండికేటువారి శిఫార్సు అంగీకరించ బడెను ఎస్ గోవిందరాజులుగారు ప్రతిపాదించగ 1951 రిజి అదాయవ్యయపట్టిక అంగీకరించబడెను ఖర్చులు పెరిగిపోవుచున్నందున సగం ఖర్చులు ప్రభుత్వంవారు భరించాలని వారు సూచించిరి

ఇంగ్లీషు తెలుగు, ఇంగ్లీషు - తమిళం నిఘంటువులు తయారు చేయుటకు కుతగు యేర్పాటులు చేయమని సిండికేటును కోరుచుండి రామలింగరెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానం అంగీకరించబడెను విశ్వవిద్యాలయము వకు ప్రత్యేకంగా నొక ముద్రణాలయం పాపించుట గూర్చి సిండికేటువారు ఆలోచింప గోరుచుటి ఎ రామస్వామిరెడ్డిగారు ప్రతిపాదించగ సంగీకరించ బడెను

ఫాదరు మర్ఫీగారు ప్రతిపాదించిన వార్షిక నివేదికలో విశ్వవిద్యాలయ ప్రవేశార్హతపొందిన విద్యార్థులు 18609 మందిలో 12840 చేర్చుకొన బడిరనియు నిరిటికన్న 200 ఎక్కువగ చేర్చుకొనబడిరి కాని, ఇటరు కాలేజీలసంఖ్య పెరగలేదనియు తెలిపిరి త్వరలో విశ్వవిద్యాలయ శతాబ్దోత్సవం జరుగునని అపుడు విశ్వవిద్యాలయం, అందు చేరినకాలేజీలు యీ శతాబ్దం లోచేసిన పని గూర్చి ప్రకటించుమనియు తెలిపిరి స్త్రీల కళాశాలలందు విద్యార్థినులసంఖ్య 3500 నుండి 3763 పెరిగినది కాని, కలిసిచదివే కాలేజీలలో విద్యార్థినులసంఖ్య 2250 నుండి 1200 లకు తగ్గినదని కొచిన్ కాలేజీలన్ని తిరువాంకూరు విశ్వవిద్యాలయమున దు చేరినవని కంచిలో పచ్చయప్ప కళాశాల, బళ్ళారిలో వీరశైవకాలేజి చాకలిపేటలో త్యాగరాయ కాలేజి విశ్వవిద్యాలయమున క్రొత్తగచేరిన వనిరి కొంతిచర్చజరిగినాక వార్షికనివేదిక అంగీకరించబడెను

కళాభవనంలందు పత్రికారచయితలు తరగతులు యేర్పాటుచేయుటగూర్చి అవసరంవచ్చినప్పుడు ఆలోచింపబడును 1947 నుండి ఇంగ్లీషు పత్రికారచన డిప్లమాతరగతియందు చేరి ఉత్తీర్ణులయినవారి సంఖ్యలను మర్ఫీగారు ప్రశ్నలకు జబాబుగా తెలిపిరి

సభాప్రారంభమున ఆర్ లిటిల్ హెల్సు శేషాచల చౌదరి ఎ వి రామలింగయ్యర డా॥ సి ఆర్ రెడ్డిగార్లమరణమునకు విచారిచుచు తీర్మానింపబడెను

## కసరత్తు మేస్టర్ల జీతాలు

మదరాసు, మార్చి 30 విద్యాసంస్థలందు కసరత్తు మేస్టర్ల జీతాలు తక్కువగ నున్నవనియు, తమ జీతాలు ఇచ్చుటగూర్చి ప్రభుత్వవారు ఆలోచిస్తున్నారని ఆరిక మంత్రి శ్రీ బి గోపాలరెడ్డిగారు నిన్నను పైదాపేట వైఎం సి ఎ వ్యాయామవిద్యాకళాశాల వార్షికోత్సవమునకు అధ్యక్షతవహించి నుడివిరి ఎన్నిపాలు డి రాజరత్నంగారు వార్షిక నివేదిక చదివి, ఈ కాలేజీలో డిప్లమాకోర్సు ఏర్పాటు చేసినా, విద్యా సంవలందు ఇచ్చే రూ 85/- జీతం చాలక ఎక్కువ మంది చేరకున్నారని యు, 500 విద్యార్థుల కొక వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండునట్లు నిశ్చయించి వారికి తగు జీతాలు యిప్పించాలనియు ప్రభుత్వంవారికి సూచించిరి

## దభా అర్చక మహాసభ

దక్షిణభారత అర్చకసంఘం 4 వ వార్షిక సభ మదరాసులో గోవిందప్పనాయక వీధియందు ఉప్పుటూరి ఆళ్వారుసెట్టిగారి సత్రమువద్ద ఏప్రిలు 1 2 3 తేదీలందు జరుగును సార్వభౌమ పారసారథి భట్టాచారిగారు (వ్యాకరణ పంచానన తిరుపతి) అధ్యక్షతవహింతురు

## మదరాసు ధరలు

మదరాసు మార్చి 31

| | |
|---|---|
| బియ్యము పెద్ద నేటి మధ్యాహ్నం 1 గం లకు నవరసు 1 కి ఎడ్వరుబొమ్మ పేల్చుటాకుతోనూ తు | 79 0 0 |
| పెట్లా బంగాళదుం | 115 10-0 |
| మూడ బంగాళదుం | 114 6 0 |
| పీచుపెద్ద తుం | 100 0 (రెడ) |
| 198 8 0 పెద్ద తుం | 1 8 2 0 0 |
| వేరుశనగ (531 బొ 1 కి ఎక్కువకొస్తా గిడగుండు మెషిన్ పేల్చుటాకుతో నవా) కొత్తది | |
| కోరమాండల్ | తు 218 0 0 219 0 0 |
| నల్లు | తు 215-8-0 219 0 0 |
| వేరుశనగనూనె ఎక్కువ రకంలో 3% | |
| యస్ యస్ ఎ | తు 455 457 |
| పెద్ద కాయ నూనె (37½ పొనుల గల డబ్బా) ఒకటికి | |
| క్వింటాలు | తు 40 0 9 |
| ఆముదం | |
| 500 పొనుల గల డబ్బా ఒకటికి | |
| నరసారావుపేట | 565 0 0 |
| పప్పుదారు | |
| కాకి (2 ఆడదు) | తు 100 6 0 |

## న్యూయార్కు దూది

న్యూయార్కు మార్చి 30

| | |
|---|---|
| మే | 45 39/బిడ్ |
| జూలై | 44 94/నా |
| అక్టోబర్ | 40 65/40 65 |
| డిసెంబర్ | 40 09/40 11 |
| మార్చి | 39 93 39 93 |
| మే | 39 70 |
| బిడ్ | 39 73 |
| అస్కెడ్ | |
| జూలై | 39 30 |
| బిడ్ | 39 35 |
| అస్కెడ్ | |
| మిడిగు హోలరు | 46 06 |
| అకోలా (రిఫరర) | 40 78 |
| (కనిపరర) | 40 55 |

## అక్టోబర్ వాయిదా ధరలు

| | | |
|---|---|---|
| నేటి ప్రారంభం | పె | 40 56 |
| నిన్న | | 40 90 |
| ముగింపు | పెం | 40 65 |
| నిన్న | | 40 60 |

## బొంబై వెండి బంగారు మార్కెట్

బొంబాయి, మార్చి 31 నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వెండి బంగారు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా ఉన్నవి

వాయిదా వెండి 196 1 0, రెడీ వెండి 196 1 0, వాయిదా బంగారం 114 13 0, రెడీ బంగారం 114-4 0, పౌండరేటు 78 2-0

## కులతత్వ ఉత్తర్వుపై సుప్రీంకో

# ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ ఎప్రిల్ 1-వ తేదీ ఆదివారము


## 2

'భారతదేశం తన భవిష్యత్తును తాను నిర్ణయించుకోవటానికి సర్వాధిపత్యాన్నీ కలిగివుంది భారతదేశపు జనబాహుళ్యపు ప్రయోజనాల దృష్ట్యా యేరకం ఆర్థిక పథకాన్ని తయారుచేసుకున్నా దాన్లో ఇతర విదేశీయులెవ్వరి ప్రమేయమూ ఉండనక్కర్లేదు' అని అనుకోవటం పరిపాటి మొదట కలుగుపడినట్లు భారతదేశం యిప్పుడు ఏ డ్రమన్‌కాదు రాష్ట్రాల అధికారాలు ఎంత వరకో, శాంతిభద్రతల రక్షణ యెవరకో విస్పష్టంగా నిర్ణయింపబడి వున్న రిపబ్లిక్‌గా అవతరించింది అందుచేత యిప్పుడు సమగ్రమైన ఆర్థికపథకాన్ని తయారుచేసుకోటానికి యెలాంటి అభ్యంతరాలూ లేవు అయితే, ప్లానింగు కమిషన్ కృషి విజయవంతం కావాలంటే, కొన్ని ముఖ్యమైన పరిస్థితులు యేర్పడుతుపివుంటుంది (1) బలిష్ఠమైన ఆర్థిక పథకాన్ని అమలుజరపటానికి దేశంయొక్క ఆర్థికైక్యతమనిచ్చిన్న కాకుండా చూసుకోవాలి ఈ పథకానికి సంబంధించినంతవరకూ, కేంద్రప్రభుత్వానికి విరాటంకమైనఅధికారాలుండాలి, అప్రభుత్వానికి ప్రజాబాహుళ్యం యొక్క మద్దతు పుష్కలంగా వుండాలి అవసరమైన అధికారాలు చేతిలో వుండాలి

(2) ఆప్లాని గ్ కమిషన్‌ముందు సమగ్రమైన కార్యక్రమం వుండాలి

అది పంచ వర్షప్రణాళిక కానివ్వండి దశ వర్ష ప్రణాళిక కానివ్వండి యేదైనా కానివ్వండి, సాధించ వలసిన ఆదర్శా లేమిటో విస్పష్టంగా ముందు తెలిసివుండాలి ఏ నిర్మాణ కార్యాన్ని ముందు చేపట్టాలి అన్న విషయం నిర్ణీతంగా ఎదట వుండాలి కమిషన్‌సభ్యులలో ఒక్కొక్కరు ఒక్కొక్క కార్యక్రమానికి బాధ్యత వహించుతూ, సరియైన ఫలితాలు కలిగేలాగు కృషి చెయ్యాలి

(3) ప్రధాన పరిశ్రమల విషయంలో దేశంలో ముడి పదార్థాలు లభించే పరిశ్రమలకు సంబంధించి న తవరకు దేశాన్ని స్వయం పోషకం చేస్తూ, విదేశాలకు పోయే ధన ప్రజాబాహుళ్యాన్ని అరికట్టాలి తద్వారా దేశ లోని నిరుద్యోగ జనబాహుళ్యాని కంతకూ పని పాటలు చూపించాలి దేశంలోని పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులకు సమన్వయం వుండేలాగు చూసుకోవాలి

(4) ఆయా పరిశ్రమలను ఆయా ముడి పదార్థాలు లభించే ప్రదేశాలలో నిర్మాణం చేసి మితవ్యయంతో ఉత్పత్తులు జరిగేలా చూడాలి తద్వారా విదేశాల పోటీని తట్టుకోవడమే గాక, వినిమయదారులకు కూడా త్వరలో ధరలు తగ్గిపోయేలాగా చెయ్యాలి,

(5) వినిమయావసరాలకు మించి పరస్పరం పోటీపడి ఉత్పత్తులు పెంచే పద్ధతిని అరికట్టి క్రమబద్ధం చెయ్యాలి తద్వారా కార్మికుడికి తగిన ప్రతిఫలం ముట్టేలాగు చెయ్యాలి

(6) దేశంలోవున్న సహజ సంపదలేమిటి, వాటి పరిశ్రమను యెక్కడ స్థాపించితే రాణించుతుంది అన్న విషయం తేల్చాలి

(7) దేశానికి కావలసిన కీలక పరిశ్రమలేమిటి వేటిని ఎక్కడ స్థాపించాలి

ప్రధాన పరిశ్రమలలోపం వల్లనే ఇటీవలి వరకూ దేశంయొక్క పారిశ్రామిక కష్టాలన్నీ దెబ్బ తింటూన్నాయ్ అందుచేత ఈ కొరతను పీలైన త త్వరలో, ముదుధ్ధ చెయ్యాలి ఇదువల్ల దేశంయొక్క పారిశ్రామికాభివృద్ధి త్వరితగతిని సాగటానికి పావకాశం వున్నమాట అలా వుండగా యంత్రాలు వగైరా పారిశ్రామిక సాధన సంపత్తికి యితర దేశాలమీద ఆధారపడి వుండే భాగ్యనిత్యం తప్పుతు ది దాంతో విదేశీ చలావణీల బాదరబ దీనుంచి తప్పుకోవచ్చును ఉదాహరణకు మోటారుకారులు, రైల్వే యింజన్లు వీటిరెంటి దిగుమతులమీద మనం ఖర్చుచేస్తున్నడబ్బు యి త తకాదు ఈ ధనాన్నంతా దేశంలోని కర్మాగారాలలోనూ కార్ఖానాలలోనూ పెట్టుబడిపెట్టి చేసుకుంటే, దేశానికి కావలసిన యంత్రాలను తయారు చేసుకోగలగటమే కాకుండా, విదేశాలకుకూడా యంత్రాలను ఎగుమతి చేయ గలుగుతాం

భారత ప్రభుత్వంయొక్క పారిశ్రామిక విధానాన్ని ఈ ముఖ్య శీర్షికలలో మనం పరిశీలించవచ్చును (1) ప్రధాన నూతాలు (2) పరిశ్రమల అభివృద్ధి (3) పెట్టుబడులు (4) ప్రభుత్వ అజమాయిషీ కోక్యం, సహాయం (5) పరిశోధనాదికములు

సంపూర్ణమైన ప్రజాస్వామికం సిద్ధించాలంటే, వ్యక్తిగత గా అందరూ తమ శక్తి సామర్థ్యాలను ప్రకటి చుకుని ఫలప్రద చేసుకోగల సావకాశ సర్వులకూ సమానమైన సావకాశాలూ జీవనస్థాయీ లభించాలి

దేశంయొక్క ఆర్థిక స్వాతంత్ర్యానికీ యోగక్షేమాలకూ అవసరమైన ప్రధాన పరిశ్రమలను, భారీ పరిశ్రమలుగా నిర్వహించకతప్పదు ప్లానింగ్ కమిటీని యేర్పరచాలన్న తీర్మానంలోనే యీ అభిప్రాయాలన్నీ విడమరచి ప్రతిపాది చబడి వున్నయ్ ఈకమిటీ, కీలక పరిశ్రమలనూ, మధ్యతరగతి పరిశ్రమలనూ, గృహపరిశ్రమలనూ పెంపొందించటానికిగాను కృషి చెయ్యాలని నిర్వచి చబడి వున్నది ఆ పంథాలోనే వ్యవహరించుతూ, యేయే కీలక పరిశ్రమలను యేయే ప్రధాన పరిశ్రమలనూ ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ స్థాపించాలో నిర్ణయించుకోవాలి భారీ పరిశ్రమలు స్థాపించ వలసిన స్థౌదాకిక వ్యవహారాలన్నీ తెల్సి ఆ పరిశ్రమలకు సంపూర్ణమైన రక్షణను కలుగచెయ్యాలి

1931 సంవత్సరం, కరాచీ కాంగ్రెస్‌లో అంగీకరించబడిన ప్రాథమికహక్కుల తీర్మానంలోనే పరిశ్రమలకు సంబంధించిన కొన్ని ముఖ్యవిషయాలు పేర్కొనబడినవి కీలక పరిశ్రమలనూ రైల్వేలనూ, జలమార్గాలనూ నౌకలు మొదలైన సరఫరా సౌకర్యాలనూ ప్రభుత్వం స్వయంగా నిర్వహించటమో, లేదా ప్రభుత్వ అజమాయిషీలో నిర్వహింపబడేలాగు చూడడమో జరగాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు ఈ సూచన కేవలం ప్రజా సౌకర్యాలకు అవసరమైన వ్యవహారాలకే కాక సుత్త వ్యాపారసతిలోకి రాగల భారీ పరిశ్రమ లన్నిటికీ కూడా వర్తించుతుంది ఇదుచేత ఇలా టి ప్రధానమైన పరిశ్రమల విషయంలో ప్రభుత్వం స్వ త గా పెట్టుబడి పెట్టి నిర్వహించకపోయినా వాటిని క్రమబద చేసే యేర్పాటు చేయవలసి వుంటుంది

మన ఆర్థికాభ్యుదయాని కంతకూ మూలధారములైన ప్రధాన పరిశ్రమలలో మొదటిది విద్యుచ్ఛక్తి, రెండవది, ఖనిజోత్పత్తి మూడవది యంత్రనిర్మాణ పరిశ్రమ

ఇదిఇలావుండగా ప్రజల నిత్యజీవితానికి అవసరమైన వాడక సరుకుల విషయంలో కూడా మనంతగుజాగ్రతలు తీసుకోవలసివుంటుంది అయితే వీటిని చోటాపరిశ్రమలుగానూ గృహపరిశ్రమలుగానూ కూడా పెపు చేయవచ్చును భారతదేశపు జనబాహుళ్యం యావత్తూ గ్రామీణప్రాంతాలలో నివసిం చుతూ వున్నారు కాని గృహపరిశ్రమలన్నిటినీ చ ఎవేయటంవల్ల గ్రామాలకు దారిద్ర్యం చుట్టుకున్నది గ్రామందారిద్రతితలో వున్నదంటే దేశంయావత్తూ దారిద్ర్యంలో వున్నట్టే, గ్రామాలను పునరుజ్జీవింప చేయాలంటే గృహ పరిశ్రమలను పెంపొంది చటం అవ రం

దేశంజనాభాలో నూటికి 75 మందివ్యవసాయ వృత్తిమీద ఆధారపడి బ్రతుకుతున్నారు భారీ పరిశ్రమలను వృద్ధిచేసుకున్న పశ్చిమరాజ్యాలలోకూడా చోటాపరిశ్రమల అభివృద్ధిత్వరితగతిని సాగుతోంది కూడా విజయవంతంగాకూడా సాగుతున్నాయి

ప్రస్తుతం అసిత్వంలోవున్న చేతి పరిశ్రమల స్థితిగతులు పరిశీలించితే వాటికి ఈ దిగువ యీతి బాధలున్నట్టు కనుపించుతున్నయ్

(1) ఈ పరిశ్రమలకు కావలసిన ముడి సరుకులు తేలికగా లభించకపోవటం

(2) ఉత్పత్తులూ, తగినవమార్థాలు కూచించటానికి సరియైన సమూనాలు కూచించడానికి అరితేరిన పలహారులు లేకపోవటం

(3) పెట్టుబడి కొరత

(4) తయారీ సరుకుల విక్రయానికి తగిన వాణిజ్య రంగాలు లేకపోవటం

(5) గృహ పరిశ్రమలలో పనిచేసే కార్మికుని నిరక్షరాస్యత మార్పులను అంగీకరించలేని మూఢ విశ్వాసాలు

పైలోపాలను సమర్థించుకు రావాలంటే ఈ దిగువ కార్యాచరణ అవసరం

(1) గ్రామాన్ని ఒక సహకార వ్యవస్థగా మార్చి పెట్టుబడి లభించేలాగు చూడాలి ముడి సరుకులకొని పరిశ్రమలకు అందజేసే కార్యక్రమాన్ని తయారీ సరుకును విక్రయించే కార్యక్రమాన్నీ ప్రభుత్వ పారిశ్రామిక స్వయంగా నిర్వహించాలి

(2) చేటి పారిశ్రామిక పోటీలో గృహపరిశ్రమలు నిలవాలంటే సాంకేతిక విజ్ఞానాభివృద్ధి సహకార వ్యవస్థలూ యివి రెండే తలకొయగలవి

(3) తయారీ సరుకుల అమ్మకానికి శాస్త్రీయపద్ధతిని వ్యాపారం సాగి చగల వ్యవస్థలుండాలి

(4) ప్రదర్శనశాలలను యేర్పాటు చేసి యే యే సరుకులు యెక్కడెక్కడ దొరుకుతాయో చూసుకోవటానికి వినిమయదారుకు సదుపాయం కలిగించాలి ఈ ప్రదర్శన శాలలను తాలూకా జిల్లా రాష్ట్ర కేంద్రాలలోనేగాక జాతీయ అంతరాతీయ వర్తక సరళిగల అన్ని ముఖ్య కేంద్రాల లోనూ యేర్పాటుచెయ్యాలి తద్వారా మధ్యదిళారీల ప్రమేయం లేకుండా వినిమయదారు సరాసరి ఉత్పత్తిదారులతో సన్నిహితుడు గావటానికి, జాతీయ అంతరాతీయ వ్యాపార సరళి పెంపొందటానికి ఆస్కార కలుగుతుంది

ఈసందర్భంలో జపాను గృహపరిశ్రమల విషయం అవగతం చేసుకోవటం కొంత మంచిది జపానులో, పశ్చిమ రాజ్యాల పద్ధతినే భారీ పరిశ్రమల వ్యవహారమంతా నిర్వహింపబడుతున్నా ఉత్పత్తిలో అధిక భాగాన్ని గృహపరిశ్రమలే నిర్వహించుతున్నయ్

1930 జనాభా లెక్కలను బట్టి చూస్తే జపానులోని ప్రజాసీకలో నూటికి 66 వంతులు పలుగురికి కార్మికులకు మిచని చిన్నా చిన్న గృహపరిశ్రమలలో పని చేసే వారని తేలుతుంది

దుస్తులు కలప, కొయ్యసామాన్లూ, తిండి సరుకులు, ప్రత్తి సిల్కు సరుకులు సీంగాణీ, ఇనుప సామాన్లు గ్లాసు సెల్యులాయిడ్, అల్లిక సామాన్లూ, సైకిళ్ళు ఇమిటేషన్ రాళ్లు ఆటవస్తువులు, ఈ జాబితాలో గృహపరిశ్రమలలోనే సాగుతూ వుండేది జపాను ఎగుమతులలో నూటికి 70 వంతులు ఈ గృహపరిశ్రమల ఉత్పత్తులే అయినట్టు అంచనా వేశారు

ప్లానింగ్ కమిషన్ ఈ గృహపరిశ్రమలను విజయవంతగా సాగేలాగు చెయ్యాలనిఅఖిలపక్షం చినట్లయితే విద్యుచ్ఛక్తి పుష్కలంగా సర్వప్రాంతాలకూ అందేలా చూడాలి హైడ్రో ఎలెక్ట్రికల్ నిర్మాణాల ద్వారా దేశ లో ఎక్కడెక్కడ చవకగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి, గ్రామగ్రామానికి అందజేయటానికి వీలుంటుందో అన్వేషించాలి ఉదరణగా ప్రపంచానే వదులనుంచి జపాను విద్యుచ్ఛక్తిని ఇనుమిక్కిలిగా తయారుచేసుకోగలిగింది అలాంటి పథకం విజయవంతం కావటానికి భారతదేశములో మరింత వీలున్నది

# స్టాలిన్‌గారి జకోస్లావేకియా

## 2

## స్వాతంత్ర్యమంటే?

క్రమ్యూనిస్టులు "నంది" అంటే, "నంది" అనట మొక్కటే జకోస్లావేకియాలో ఈ నాడున్న స్వాతంత్ర్యం పార్టీపంథాను అనుసరించలేనివారు ఊపిరి విడిచి నోరెత్తటానికి వీల్లేదు అల్లా టివారికి ఏ పత్రికలోనూ ఒక అంగుళం చోటు వుండదు ఏదైనా పార్టీని గాని, కనీసం ఒక క్లబ్బునుగాని పెలకోల్పుకునే సావకాశంలేదు రహస్యగా ఏ ఆప్తమిత్రుడితోనూ తన ఘోష వెళ్ళబోసుకోవలసిందే తప్ప, యేవేదికమీదనుంచి ప్రసంగి చటానికి వీల్లేదు

అలాంటి ఆప్తమిత్రులలో జాకు మెరెక్ ఒకడు ఆయన నాతోపాటు ఉపాధ్యాయవృత్తిలో వున్నవాడు 1948 విప్లవానికి పూర్వమూ అటు తరువాతనూ కూడా నేను అనే పర్యాయములు ఆయనతో మాట్లాడాను

ఒకప్పుడు ఆయన కమ్యూనిస్టుపార్టీకి శుద్ధతుదారుగా వుండేవాడు సా ఫీక న్యాయం

### జాన్ బార్‌టక్

వగైరా విషయాల్లో చాలా ఔత్సుక్యం వున్న మనిషి అన తరం ఆయన, తక్కిన అందరికి మల్లేనే స్టాలినిజంయొక్క నిజరూపాన్ని తెలుసుకుని కంగారు పడాడు

ఆయన స్వాతంత్ర్య ప్రియుడు స్వాతంత్ర్యమనేదానికి యెక్కడా జాడ రూపాలు లేకుండా యెక్కడికక్కడ కీళ్ళ సులిపివేయబడుతూండటంచూసి ఆయన విస్తుపోయాడు "ఏదో కొన్ని మార్పులు రావాలని వాంఛవున్నవాణ్ణేగాని—నిరంతరం జామీద ఇలా కాపలాలు వేయటం నాకు చాలా చిరాగా వుంది నేను యేరకం సార్వభౌతాన్ని అభినందించాలో దేన్ని అభినందించకూడదో వాళ్లు నెలుతానంటారు యిదెక్కడిఅఘాయిత్యం? ప్రతిదాన్లోకీ వాళ్లు యిలా రాజకీయాలను చొప్పించట చాలా భయంకరం అటూ పాప ఆ అమాయకుడు గోలచెట్టాడు

కమ్యూనిస్టులు ప్రతివాళ్లనూ రాజకీయాల్లోకి లాగటంతో మెరెక్ మరింత బాధపడాడు జాతి మొత్తంగా పాంశాలకు పోవలసి వచ్చింది ప్రభుత్వ లోవున్న ప్రతి ఉద్యోగీ మార్క్సిస్టు పాఠాలు నేర్చుకోవాలి నేర్చుకోమంటే ఉద్యోగాలకు నీళ్లువదులుకోవలసి వస్తుంది

ఈ మార్క్సిస్టు బోధనా తికగతులు పట్టాగానే తుంటాయి, ముఖ్యంగా, పల్లెప్రాంతాలలో చుట్టూ అ దమై తరిసరాలన్నీ కళకళలుంచుతాయి కొంతమంది, డబ్బు ఖర్చు తేని జాబ్యాలిగా పీటని పాటించటంకన్నదు కాని మెరెక్ మాత్రం కొంచెం ఛాందసం మనిషి ఆత్మ అంతరాత్మ యిల్లాంటి వెర్రి ధోరణులున్నవాడు, "నేనుకూడా పెళ్లాలు అంటూ బాధపడటం ప్రారంభించాడు

'తినపోని అవివేకానికి పోకు-పెళ్లి కాలక్షేపం చేసేరా? జీవితమ నేది వున్న తనేపూ ఆశ అనేది వుంటుంది ముదుగానే అపజయాన్ని అంగీకరించి కాళ్లు పారజాపట మెందుకు అని హెచ్చరించాను

కాని లాభంలేకపోయింది మెరెక్ తల 'గాస్ ఓవెన్' లో ఒరగబడి వుంది ప్రక్కన్న బల్లమీద అతని విచ్ఛిన్న విభ్రాంతులను తెలియజేసే చీటివుంది కొంతి ఉద్యమంలో కూడా హతజీవులుంటారు!

మొన్నా యింతకంటే విచారగ్రస్తుడు హాస్యాన్ని చూసి ఆనందించటానికి సావకాశమున్న ప్రతి సంఘటననూ చేజార్చుకుని యేదో ఘనకార్యం చేశాననుకుంటూ వుంటాడు యూనివర్సిటీ విద్యార్థిగా, క్రిమినల్ రాజకీయాలంటే అతనికి చికాకుగా వుండేది యూనివర్సిటీలో స్టాలిన్ రాజకీయాలను ప్రత్యేక ఉపన్యాసాల ద్వారా నూరిపోస్తూ వుంటారు జాతీయ అంతరాతీయ రాజకీయాలన్నిటినీ వారం వార యిదంపు వుంటూ వుండటంచేత అతనికి మరోటి చదువుకునే సావకాశంలేదు ఏ టేటా ఈ రాజకీయ పరీక్షలలో ప్యాస యితే నేగాని అతని మామూలు చదువును కొనసాగించుకొనటానికి వీల్లేదు

ఒకనాడు అతను ఒక ప్రొఫెసర్ గదిముందర తారట్లాడుతూండటం చూసి "ఇవ్వాళ యేమిం పరీక్ష చేస్తున్నా రేం?' అనిఅడిగాను "వాళ్ళే సొంతంగాపరీక్షచేస్తున్నారు, ఆయన్ను గది లోనుంచి బయటికి పంపించి ఇప్పుడో కాసేపటికో నన్నుకూడా లోపలికిపిలిచి పరీక్షచేస్తారు అందుకే నిల్చున్నాను ఈ తలుపు ఎందులోను చి కొస్తవిను ఏ మేమి మాటలు వినిపించ తున్నా యో? అన్నాడు నెవ్వు తలుపుదగిరబెటి జాగ్రత్తగావిన్నాను 'వాల్ స్ట్రీట్ దురాక్రమణదారు' 'టిల్లో మురా' వగైరా మామూలు మాటలే

'అబ్బేగదా అయితే ఫరవాలేదు అనెత్త యావస్తూ గుర్తులో నే వుంది అన్నాడు తను కొంచెం ధైర్య తెచ్చుకుని

'బిగ్గరగా మాట్లాడకు అని సైగచేశాను ప్రక్కనున్న విద్యార్థను సూచించుతూ 'మరే ఫరవాలేదులే నేనెంత "అభ్యుదయవాది నో వాళ్ళ అంతే — పన్నాడు

## చిన్న కథ

# సెలవునాటి జంజాటం

శ్రీ ఘట్టి కృష్ణమూర్తి

కాఫీ తీసుకు రమ్మంటారా?"

"తొందరే ?"

"రోజూ ఈపాటికి తాగేస్తారుకదూ?"

"ఆదివారం కనక కాస్తతీరికగా కూర్చుని పుచ్చుకుందామని"

"బావుంది! ఆదివారంనాడు ఆకలి మందగిస్తుందా యేమి టి?

"బయట పనితొందర వుంటేకదా కడుపులో ఆకలి తొందర! వారం మొత్తంలో భగవద్గీతుడు ప్రసాదించిన కేలవురోజు ఇది ఒక్కటి ఇంతి మాత్రమేనా విశ్రాంతి దొరకకపోతే బ్రతకడం ఎంత కష్టం అనుకున్నావ్?

"వంటయిం ల్లో ఆడదాని బ్రతుక తికష్టం అవునా?

"కాద టేనువు వూరుకుంటావ్ కనకనా? అన్నట్టు "వటయిల్లు నాటిక వ్రాశావ్ కాబోలు! ఏమయింది దానిసంగతి?

"ఏ వీ కాలేదు మా మహిళామండలి యానివర్సరీ రోజునఆడడానికి, ఏర్పాట్లన్నీ జరిగినయ్

"నెప్పవూ! అదృష్టం అంటే అలా వుండాలి ఈ చిదువులు ఎన్ని చదివితే ఏమి లాభం? అయితే యానివర్సరీ ఎప్పుడు?"

"పాపం! ఏమీ యెరగనట్లు మా ప్రోగ్రాం చేపర్లు మూడు రోజుల్నించీ డ్రాయిరమీద పడివున్నయ్!"

"మూడు రోజులైతేయేం ముప్పైరోజులైతేయేం? అంతా తీరిగా చూసిచెప్పుడు! పగలల్లా ఆఫీసులో పతిమతమై సాయంత్రం ఇంటికివచ్చి వాలుగు మెతుకులు నోట్లో వేసుకోగానే ఎక్కడలేని నిద్రా యీ దౌర్భాగ్య దామోదరణ్ణే ఆవహిస్తు దాయె, తూట్టు లేదూ? నువు వంటయిల్లు సరుకుని తలుపు వేసుకు వచ్చేలోపల ఒక పనుకోయి లేస్తుంటిని, బయటికి పోతే సరేసరి

ఇంగ తెల్లారి కాఫీ తాగేసరికి ఎనిమిది కాసేపు అటూ ఇటూ మాలిగి అన్నం ముందుకువస్తే గడియారం తాగేస తొమ్మిదిన్నర కొడుతు ది ముక్కా నోటా కొట్టుకుని బయలేరిపోతే అప్పటికే మేనేజరు రంకెలు ఇ కా నీ ప్రోగ్రాం చూసి యేడిచి చెప్పదు? అయినా ఏదో పందువాలిని నా వెనిని వేస్తేపోదూ?'

"అంత హైరాను పడతారెందుకు? నేను ఏవఁన్నా పనికి"

"మరి, ప్రోగ్రాం చూడలేదనే కోపం నామీద వేస్తావేం? ఏమీ ఎరగనట్టు?"

"నాకుమటుకు తీరికెక్కడిది? వంటా పెటూ అవగానే మా పనులతోనే సరిపోతుంది మీరైతే ఆదివారం కదా అని హాయిగా కూర్చుంటారు మాకు రోజూ సోమవారమేనాయె!"

"సరే-ఎలాగో అలా కోప్పావ్, సరిపోయింది మా కేమన్నా అక్కడ ఆడుగుపెట్టే అవకాశం వున్నదా? లేక అందరూ ఏకమై మగపురుగునను విదిలించి కొడతారా?"

మూకేమ త ఖర్మం? మగవాళ్ల కోసమే నాటకం ప్రాశాను"

"ఇవాళ్లతో మీ నాటకం చూసిన మగవాళ్లందరికీ వంటకెయ్యటం నేర్పుతారన్న మాట?"

"నేర్పుకోవాల్సిన అవసరం వున్నదని గ్రహించితే చాలు

"గట్టిదెబ్బే కొడుతున్నావ్! కొంపతీసి ఆడవాళ్లు అ దరూ ఒక్కటే మాకం చేసుకు కూర్చోరుకదా? సరే జరిగేదేదో జరుగుతుంది ఆకాఫీ ఇలా పడేసి వెళ్లి వంట చెయ్యి రాత్రికి నువు ఎలా మారిపోతావో?"

"ఏమిటి మీ హాస్యాగాడి వేషాలన్నీ?'

"హాస్యంలేదు జోస్యం లేదు అలవాటు లేనివాడు నళ్యం పీల్చినట్లౌతోంది!"

"తలపట్టుకుని, త దనాలు తొక్కకండి!

"మీ నాటకం చూస్తే నెత్తికి చేతులు రావనా? సరే నాయికా, నాయకుడు ఉంటారా?"

"ఉండకేమి? నాయకుడిచేతే స్టేజిమీద వంట చేయిస్తారు"

"అంట తెప్పాలాలు తోమించరూ?'

"అంతేనా?-పాయిలు కూడా అలికిస్తారు!"

"వాడు మర్నాటికి మన లోకంలో వుంటాడా?"

"మనలోకంలోనే, మనదగిరే వుంటాడు"

"వాడికి ఎంత యిచ్చినా ఋణం లేదు ఏమంటావ్?

"ఏవీ ఇవ్వరు, అందరూ వుచితంగానే వస్తారు"

"అయితే వాడికర్మం కాలిందన్నమాటే పాపం పండిందన్నమాటే!"

"ఏదీ కాలేదు మీ కొండుకు అంతగాళ్ళరా?'

"నాకేవు దిలే తోటివెధవకి తాటాకులు కడుతున్నారుకదా అని"

"తాటాకులూ లేవు డప్పులూలేవు ఊరికే రభస చేసుకుంటా రెదుకు? అ వేషంవేసేది నేనే—"

"అయిందీ? మనకొంపకే యెరు పెడుతున్నావన్నమాట? మరిఁ ఫీసుగతి?"

"భగవ తుడే చూస్తాడు

"నేజిమీద అన్న వ డించే అ నాయికా మణి ఎవరు?

"మన ప్రకాశ రావు పెళ్లాం సత్యవతి "

"ఏ వి ట మ్మాయ్ ప్రకాశరావంటున్నావ్?

'అడుగో! అరుకుంటుండగా నేవచ్చాడు

"వచ్చాడ, వచ్చా డన్నమాట అదిరా బ్రదర్ మన ఇద్దరి కొంపలకీ ఎసరుపెడుతున్నాడు

మహానుభావు డెవ డైనా వుం టే చూడు! హిమాలయాలకైనా సరే పడిపోదాం?"

"అక్కడికిపోయినా అయ్యరువోటల్లో కప్పులు మ్రోగుతూనే వుంటయ్"

"మరేవిటి గతి? ప్రస్తుతం మనకు పెద్ద చిక్కువచ్చి పడింది!

"సరే ఇవాళ ఆదివారమేకదా! కాలం కర్మం వక్రించకుండా వుంటే రేపటిమాట ఇదుగో ఈసుక్కడుకాఫీ స్లోల్లోపోసుకో! ఆఁ ఇక బజారు బయల్దేరుదాం, పద!"

* * *

"కకసంకాలేదు రా బ్రదర్!"

"ఏ మెంచ్చింది?"

"చాలా ఘోరమే జరగబోతోంది"

"చంపకు! దారిపొడుగునా"

"ఇ కా జా లు గు అరుగులు ముదుకు వేస్తే వచ్చేమాటే ఖాయం వాడు మనల్ని చంపేమాటే నిజం

"ఎవడు వాడు?"

"వసంటా వేవి టి? అడుగో కేవకరావు గాడు 'రాకెట్' లా వచ్చిపడుతున్నాడు వాడివంట నారాయఁ మూర్తి అకిల్లీ కొట్టుకు దు ఎవరితోనో బాతా ఖానీ కొడుతూ ఆగాడు చూడు! వాడి కంటబడితే ఇవాళవదిలించుకోవటం మన కళ్యంకాదు వచ్చామన్నమాటే- ఆదివారంహాయిగా ఎ జాయ్ చెయ్యకుండా ఆ విధవతో యెందుకొచ్చిందికీ 'ఎర్రీఫెలో' "

"రానీయరా! మనతోపాటు వాడూరావు"

"ఎన్నటికీ కాదు వాడితో తుణంమాటాడలేము"

"వాడితరహా అది మనం ఏంచేస్తాం?"

"అందుకనే ఇక్కణ్ణుంచి వెనక్కుతిగడం మంచిద టున్నాను

"వెప్పానుకాదు? వాడు ట్రంక్ జూజాన పెట్టాడని?

"అంతేకాదు, ఈ విషయం లో వాడు చాలా చేదుగా ప్రవర్తిస్తాడు కూడా మనలాగా వాడు ఎన్నడూ వివారించలేదు"

"మనం ఇం టి దగ్గర ఎంత మంగాడూ చెయ్యలేదుకే"

"మనవన్నీ వట్టి శాలుక చిలరమాటలు"

"అదుగో రథం కదిలింది ఇప్పుడు ఏం చెయ్యమంటారో చెప్పు!"

"మరోదారి పడదాం!"

"వాళ్ళఇట్లా మొదణ్ణించీ ఒక అభిప్రాయం జరిపించిపోయింది తెలుసా?"

"ఏమిటదీ?"

"ఆడది బయట అడుగు పెట్టకూడదు అని"

"అవున్లే-వాళ్ల నాన్న ఒకటి రెండుపాలు వాణ్ణి అన్నాడుకూడా"

"ఆయన పరే ఎరి మూరెడు పొడుగు తుట్ట పెలిగించి అరుగుమీద కూర్చుని వచ్చే పోయే 'గర్ల్స్' ను చూసి, ఇప్ప వచ్చినట్లు కూర్చుంటాడు కూడుంటాడ కావడానికి పెద్దవాడు అన కూడదు కానీ ఒక్కొక్కప్పుడు ఆయన నోటికి వాడూ పదూ ఉండదు'

"సరే ఇంకాయేం వీడికీ అవే పట్టుపడిన య్యన్నమాట ?"

"పట్టుపడడమేకాదు ఆయన అని' తూచు ప లే వీడు ఆచరణలోనే చూపెడుతున్నాడు"

"వాళ్ల వ్యక్తిగత విషయాలలో మనకు కోర్కెం ఎందుకు గానీ మొన్నటి రోజున వాడు అలా ప్రవర్తించినప్పట్నుంచీ వాడు మహాకాన అసహ్యం వేస్తున్నది"

"పానీ వాడిపెళ్ళాం వచ్చిందే అనుకో అందరితో కలిసి! అంతమాత్రానికి అక్కడే

(9-వ పేజీ చూడుడు)

# ఆర్థికాభ్యుదయ పథకం

శ్రీ వి వి గిరి


ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హెడ్డాఫీసు మచిలీపట్టణము

సీజనుడిపాజిట్లు

1 సీజను డిపాజిట్లు 1 12 1950 నుంచి మూడు మాసములు మొదలు నాలుగు మాసములవరకు తీసికొనబడును

2. నూగు రూపాయలకు తక్కువ గాకుండా వందలలో ఎంతమొత్తమైననూ అంగీకరించబడును

3 మూడుమాసములకు తక్కువగాకుండా నుంచబడెడి మొత్తములకు సంవత్సరమునకు నూటికి రు 2 12 0 చొప్పున వడ్డీ యివ్వబడును

4 ఐదు నేలకు తక్కువగాని మొత్తములు నాలుగు నెలలకు తక్కువగాకుండా యుంచిన యెడల నూటికి ఒక్కసంవత్సరము కు రు 3-0 0 వడ్డీ యివ్వబడును

5 1951 సం॥ ఆగస్టు 31 వ తేదీ తరువాత సీజను డిపాజిట్లు నిలువవుండరాదు

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి, ఎం ఏ, సి ఏ ఐ బి,

జనరల్ మేనేజరు



"జమ్‌కోకో" మనోహర సువాసన తల నూనె

"భృంగ్‌సార్" శ్రేష్ఠమైన ఆయుర్వేద సుహాభృంగరాజ తైలము

GEM CHEMICAL Co,
CALCUTTA 12



మీ కడుపులోని ఆమ్లాధిక్యతను నివారించును

బి సి డబ్ల్యు బ్రాండ్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

★

ఆమ్లమును సమపరచును కడుపుబ్బరం తగించును శీఘ్రమైన నేదిగా పనిచేయును జీర్ణశక్తికి తోడ్పడును

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్

ఏజంట్లు

ఎఁ దేశాయ్ గౌండర్ అండ్ కో

41 బ దరు వీధి మదరాసు

చర్మవ్యాధుల నివారణకు శీఘ్ర చికిత్స

నివ్వనివారకమైన క్యూటికూర అయింటుమెంటు (Cuticura Ointment) చర్మ ఆరోగ్యమును శీఘ్రముగా చేకూర్చి చిల్లర చర్మవ్యాధులను పోగొట్టును చర్మమును పరిశుభ్రముగా నుంచును

557

క్యూటికూర అయింట్‌మెంటు

CUTICURA OINTMENT



తాజ్‌మహాల్ బీడీలు




ఆంధ్రదేశమంతటను అనేకసంవత్సరము లుగ పేరొందినవి

క్రిక్కిరిసిన కళా భారతం

సంసారం

జనతా టాకీస్‌లో (పల్లవరం)

ప్రతిదినం 3 ఆటలు సా 6 గం రా 10 గం
శుక్ర శని ఆదివారములు మ 3 గం లకు మాటినీ

The only shop for fitting Waterproof Watch Glass by Machine

చాదరీ అండ్ కో

బార్కురోడ్డు : విజయవాడ

అన్నిరకముల గడియారములు
1 నెల గ్యారంటితో రిపేరు చేయబడును

అమ్మకము

డ్రైబ్యాటరీ- ఏసి/ డిసి- 7 వాల్వు RCA రైస్సెన్సు కలిగినది కి బ్యాండ్స్ ఆల్ వరల్డు అమెరికన్ పోర్టబుల్ రేడియోలు, స్టాకులు కొద్దిగావున్నవి తక్కువ ధరకు అనగా క్యాటలాగు ధర 595/-లు అమ్మకంధర నికరం రు 298/-అక్ష వస్తులు చేయబడును వెంటనే టెలిగ్రాం ఇవ్వండి

Manocha Ltd 61 The Mall Lucknow

ప్రకటన

సోడా వాటర్ సాహూనులకు అనగా

గాస్ సిలిండర్లు ఎసెన్సులు కారికి, కాకాకొక్కులు, సీసాలు, రసాయనములు లేబిల్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి నేడే ధరల జాబితాలకు వ్రాయండి

Messrs Mukherjee & Sons,
3 Ezra Street Calcutta 1
(Tel add Tardasu Calcutta)

"సుధీర సుబ్బన్న దీక్షిత కవి ప్రణీత"

కాశీ మజిలీ కథలు

మొదటినుండి 12 భాగములు కాదంబరి యున్నవి. గొప్పమహాత్మ్యము సందలి భద్రాద్రిరామచరిత్రం పురుర్మద్రితములైనవి

ఒక్కొక్క భాగము రు 4/-
కాదంబరి రు 2/-
భద్రాద్రి రామచరిత్రము రు 1/-

సుధీర శివరామకృష్ణ శాస్త్రి,
పుల్లితోట వీధి రాజమండ్రి

మశూచివటి

(మశూచివలన భయములేదు)

ఒక సీసా జాడినవారికి, మూడు సంవత్సరములవరకు మశూచికము అంటజాలదు
సీసా రు 4 00

ధాతువర్ధని

(శుక్లనష్టమునకు ప్రశస్తమైనది)

శుక్లము మూత్రమునో గాని విడిగా గాని నష్టపోకుండను నివారించును ధాతువర్ధము బలహీనతను కాళ్లు నొప్పులు, బలహీనత, నుంగెడడడ, అన్నిమేహములు, నిస్త్రాణ, అతిమూత్రము మొదలగువాటిని ఖండించి ఇంద్రియమును వృద్ధిపరచి మిక్కిలి సంభోగశక్తిని కలిగించు వరప్రసాదము
40 మాత్రలు సీసా రు 4 12 0

వైద్యదూబగుంటసుబ్రహ్మణ్యం
బకింగ్‌హామ్‌పేట విజయవాడ 2.
లక్ష్మీ టాకీస్ వద్ద

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
సిద్ధమకరధ్వజ శుద్ధం 1-కి రు 60 0 0
సూర్యతంత్రోదయం " " రు 30 0-0
పై ఔషధములకు బంగారు భాగము
విడిగా యివ్వబడును
క్యాటలాగు ఉచితము
ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము,
రాజమండ్రి :: సంటూరు

ఎకో బాలామంబ రేడియో
నేషనల్ ఎకో ట్రాన్సిస్టర్ రేడియో
ఉపయోగించి ఎక్కువ మైలేజ్ పొందండి
రేడియో సిస్టమ్స్ లిమిటెడ్ బొంబాయి

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డ్)
గోపాలపురం, (తణుకు)
తూర్పుగోదావరిజిల్లా.

# 28

సింగపూర్ 12 వ శతాబ్దంలో ఒక మహా దుర్గమనుభవించిన నగరం కారెయిట్ భాగుల రాజధానిగానే కాక, ప్రాచ్యపశ్చిమ ఖండాల విడారు వ్యాపారానికంతకూ ఒక పెద్ద కూడలిగా వుండేది అరబ్బీ, యూరపియన్ వ్యాపారస్తుల తండాలు ఈనగరానికి వచ్చి దూరప్రాచ్య దేశాలలో లభించే వస్తువులన్నిటినీ ఇక్కడకొనుగోలుచేసుకుని వెడుతూవుండేవారు చైనా, కొరియా, జపాన్, తార్తార్ దేశాలలో లభించేసరుకులన్నిటినీఆయా ప్రాంతాల వ్యాపారస్తులు ఈనగరానికి చేర్చి ఇక్కడ పాశ్చాత్య అరబ్బీ వ్యాపారస్తులకు విక్రయించుకు నేవారు ఈ వ్యాపార పరిణామల్లన ఈనగరానికి రొంతో ప్రాముఖ్యత వచ్చింది ప్రపంచంలో వున్న నానా జాతులప్రజలూ యిక్కడ కనుపించేవారు వెండి, బంగారాలయిచ్చి పుచ్చుకోవటాలతో బజారులన్నీ మోగుతూ లక్ష్మీదేవి తాండవ మాడుతున్న పట్నంగా వుండేది ఈ వ్యాపారాల మీద విధించే సుంకాలవల్ల కారెయిట్ భాగులకు అవధిమితమైన ఆదాయం వచ్చేది ఒక సుంకాల వల్లనే కాక, కారెయిట్ భాగులు సొంతంగా కొన్ని పరిశ్రమలను సాగించుతూ వ్యాపారంచేసేవారు ముఖ్యంగా పట్ట పరిశ్రమవల్లా, తేయాకు తోటల వల్లా ఎంతో ఆదాయం వచ్చేది పాడి బర్రెలు లాంటి ఈ వ్యాపారాలవల్ల వచ్చే ఆదాయాలను అభిలషించి, కారెయిట్ భాగులు విదేశ వ్యాపారస్తులను ఆకర్షించేనిమిత్తం, వాళ్లకు నగరంలో సమస్త సౌకర్యాలూ ఏర్పాటుచేస్తూ వుండేవారు ఆయా వ్యాపారస్తులు జరపవలసిన పనికి ప్రత్యేక ప్రత్యేకంగా యొక్కడికక్కడ సత్రాలుండేవి తరచుగా వచ్చే వ్యాపారస్తులలో ముస్లింలూ క్రిస్టియన్లూ కూడా వుండటం చేత తుఫుల్ ఖాన్ ఆరేండు మతాల వ్యాపారస్తులూకూడా, దైవప్రార్థనలకు చేసుకోవటానికి ఊరు నలుమూలాల ఆ నేకమసీదులూ, క్రైస్తవదేవాలయాలూ కూడా కట్టించాడు పదుపులు తెచ్చి అమ్ముకునే జనమంతా ఇటు చైనా, జపాన్, కొరియా, టిబెట్లనుంచి వచ్చే వాళ్లు కావటంచే వాదదేవాలయాలు సుకూడా విరివిగా పోషించేవాడు విచిత్రమేమిటంటే ఏమతస్తులతో కూట్టాడవలసి వచ్చినప్పుడు, తనది ఆమతమే నని వాడు ఏమతస్తులకాయతస్తులు తుఫుల్ ఖాన్ తమవాడేనను కుని ప్రతుపతేవారు కాస్టోరియ సుక్రైస్తవమతం జరంలో విస్తారం వ్యాపించివుండేది పాశ్చాత్య దేశాలనుంచి యిక్కడికివచ్చిన క్రైస్తవమత బోధకులంతా యీయన్ను ప్రెస్టర్ జాన్ అనిపిలుస్తూ, తుఫుల్ ఖాన్ తమవాడేనని సంతోషించేవారు ఈ ప్రెస్టర్ జాన్ను గురించీ యితని విశ్వాస్యాన్ని గురించీ ఈ క్రుయిస్తవమతసరుపులు పోయి యూరప్‌లో వ్యాపింపజేసిన కట్టుకథలతో అక్కడి వ్యాపారస్తులు తి డాలు తిండాలుగా బయలుదేరి వస్తూవుండేవారు యూరపియనులకంటె ముందే, అరబ్బులు ఏనాటినుంచో ఈ ప్రాంతాల వ్యాపారాన్నంతా తాము గుత్తవ్యాపారం క్రింద నిర్వహించుకుంటూ వున్నవారు కావటంచేత, కొత్తగా బయలుదేరిన యీ వ్యాపారసులంటే అమితమైన యీర్ష్యగా వుండి పోటాపోటిగా, తాముకూడా తిండాలు తిండాలుగావచ్చిదిగుతూవుండేవారు వాళ్ళందరి మతాములకూ సత్రాలువగైరా నిర్మించటమే గాకుండా సంపత్సరాల తరబడికుటుంబాలను వదిలిపెట్టివుండేవారి పౌరకర్యంకోసం నగరంనిండా ఎక్కడికక్కడ అనేకవ్యభిచార గృహాలనూ విలాసభవనాలనూ గూడా ప్రోత్సహించుతూ వుండేవాడు తుఫుల్ ఖాన్ టిబెట్ ఉత్తరప్రాంతంనుంచి ఒకజాతి కుటుంబాలను మహా మాన్యాలూయిచ్చి యీ నగరానికి ఎలివించి వాళ్ళందరికీ ఆవాసాలు కలుగజేశాడు ఈ జాతిలోఉండే తెమాపాయేవి టంటే, వీరిలో వ్యభిచారం దొమంకాదు వీరు పరాయిదేశాలనుంచి వచ్చిన, పాంథులనూ, వ్యాపారస్థులనూ అతిథులుగా తమయిళ్ళకు ఆహ్వానిస్తారు వాళ్ళదగ్గిరకొంతో డబ్బువసూలుచేసి వాళ్ళకు కావలసిన సమస్తసదుపాయాలూ చేస్తారు ఇలాంటి అతిథులు రాగానే మగవాడు, తన స్త్రీని ఆ అతిథులకు అప్పజెప్పి తాను బయటకి వెళ్ళిపోతాడు ఇదే ముఖ్యవృత్తిగా వాళ్లు జీవించుతూ వుంటారు ఇలా టికుటుంబాలు ఆ నగర లో చలసంఖ్యలో వు దేవి ఈ జాతిస్త్రీలు ఎక్కువమంది అతిథులను ఆకర్షించటం కోసం తమ శరీరసౌందర్యాలను అమితజాగ్రత్తగా పోషించుకుంటూ నృత్యగీతాది లలితకళల్లో మంచి ప్రావీణ్యతి సాధించి ప్రసిద్ధ గణికాంగనలుగా పేరు ప్రతిష్ఠలు సంపాదించుకునేవారు నగర లోని అందమైన మేడల పైఅంతస్తులన్నీ ఈ విలాసినీ కుటుంబాల ఆక్రమణలోనే వుండేవి

